

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL

బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా. అన్నమయ్య జిల్లా : సంపుటి : 11 సంచిక : 285 బుధవారం 14 అక్టోబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar

రాష్ట్రంలోని 28 జిల్లా పరిషత్ ఛైర్మన్లకు

రిజర్వేషన్లు ఖరారు

పంచాయతీరాజ్ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ ఉత్తర్వులు జారీ

ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలతో పాటు మహిళలకు గణనీయమైన ప్రాధాన్యత

త్వరలో జరగనున్న స్థానిక ఎన్నికలకు మార్గం సుగమం

రాజకీయ పార్టీలలో మొదలైన జడ్పీ పీఠాల సమీకరణాలు



అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల రాజకీయాలు కీలక దశకు చేరుకున్నాయి. రాష్ట్రంలోని మొత్తం 28 జిల్లా పరిషత్ (జడ్పీ) ఛైర్మన్ పదవులకు ప్రభుత్వం రిజర్వేషన్లను ఖరారు చేస్తూ కీలక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ మైలవరపు కృష్ణతేజ మంగళవారం అధికారికంగా ప్రకటన విడుదల చేశారు. ఈ నిర్ణయంతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు మార్గం సుగమమైంది. గ్రామీణ ప్రాంతాల్లో పరిపాలన, అభివృద్ధి కార్యక్రమాల్లో జిల్లా పరిషత్‌లది అత్యంత కీలకమైన పాత్ర. ఈ నేపథ్యంలో జడ్పీ ఛైర్మన్ పదవుల రిజర్వేషన్ల ఖరారుకు ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. జనాభా ప్రాతిపదికన, రొటేషన్ పద్ధతిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వర్గాలతో పాటు మహిళలకు రిజర్వేషన్లు కేటాయించడం ద్వారా సామాజిక న్యాయం పాటించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంది. మొత్తం 28 స్థానాల్లో సామాజిక వర్గాల వారీగా చూస్తే, షెడ్యూల్డ్ కులాలకు (ఎస్సీ) 5 స్థానాలు, షెడ్యూల్డ్ తెగలకు (ఎస్టీ) 3, వెనుకబడిన తరగతులకు (బీసీ) 6 స్థానాలు దక్కాయి. - మిగతా3లో



దేశ ప్రజలంతా మోదీ, ఎన్డీఏ వైపే

- వరుసగా నాలుగోసారీ కాంగ్రెస్ ఓడిపోవడం ఖాయం
- రాష్ట్రాలు, ఉపఎన్నికల్లో కాంగ్రెస్‌కు వరుస ఓటములు తప్పట్లేదని అమిత్ షా
- గుజరాత్, బంగాల్, తమిళనాడు, యూపీలో కాంగ్రెస్ దారుణ పరాజయం పొందింది
- ఈ ఓటములకు ఎన్నికల సంఘాన్ని నిందించవద్దు

చెన్నైకి తాగునీరు ఇవ్వండి

- ఉండవల్లిలో ఏపీ, తమిళనాడు ముఖ్యమంత్రుల సమావేశం
- చెన్నై తాగునీటి అవసరాల కోసం అదనపు జలాలు కోరిన సీఎం విజయ్
- గోదావరి-కావేరి నదుల అనుసంధానంపై చర్చించిన చంద్రబాబు
- నీటి లభ్యతను బట్టి సాయం చేస్తామని చంద్రబాబు హామీ
- ఇప్పటికే చెన్నైకి 4.08 టీఎంసీలు విడుదల చేశామని వెల్లడి
- ప్రధాని మోదీ నాయకత్వంలోనే ఐదు నదుల అనుసంధానం సాధ్యమని వెల్లడి



అమరావతి

లతమ రాష్ట్ర రాజధాని చెన్నై నగరం ఎదుర్కొంటున్న తీవ్ర తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు తెలుగు గంగ ద్వారా అదనపు జలాలను విడుదల చేయాలని తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబును కోరారు. విజయవాడ ఉత్సవ్‌లో పాల్గొనేందుకు విచ్చేసిన ఆయన, మంగళవారం అమరావతిలోని ముఖ్యమంత్రి క్యాంప్ కార్యాలయంలో చంద్రబాబుతో మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ప్రధానంగా ఇరు రాష్ట్రాల మధ్య నీటి పంపకాల అంశంపైనే చర్చలు జరిగాయి. ముఖ్యమంత్రి - మిగతా3లో


శబరిమలలో ఫొటోగ్రఫీ, డ్రోన్లపై బ్యాన్

- రోడ్ల పక్కన వంటపైనా నిషేధం
- శబరిమల మండల-మకరవిళక్కు సీజన్ నేపథ్యంలో కేరళ ప్రభుత్వం కీలక నిర్ణయం
- ఫోటోగ్రఫీ, వీడియోగ్రఫీ, డ్రోన్లపై నిషేధంతో పాటు మాంసాహారం, హోటళ్లపైనా ఆంక్షలు విధించింది.
- సన్నిధానంలోని నలంబలం లోపల భక్తులు విచ్చలవిడిగా కెమెరాలు, మొబైల్ ఫోన్లు ఉపయోగించడం వల్ల దర్శనానికి తీవ్ర ఆటంకం



2.2 కిలోమీటర్ల నాలుగు లేన్ల రహదారి

- 'వాయుపుత్ర మార్గ్'ను ప్రారంభించిన పవన్‌కల్యాణ్
- బైపాస్ రోడ్డును వర్చువల్‌గా ప్రారంభించిన పవన్‌కల్యాణ్
- "రోడ్డుకు సంబంధించిన విషయం మా దృష్టికి రాగానే, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రూ.8.91 కోట్ల వ్యయంతో రోడ్డు పనులను చేపట్టాం.



అమరావతి

ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ నెల్లూరు జిల్లాలో రూ. 8.91 కోట్ల వ్యయంతో 2.2 కిలోమీటర్ల మేర నిర్మించిన నాలుగు లైన్ల రహదారిని వర్చువల్ విధానంలో ప్రారంభించి, దానికి 'వాయుపుత్ర మార్గ్' అని నామకరణం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనే ధ్యేయంగా 'పల్లె పండుగ' కార్యక్రమం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా వేలాది కిలోమీటర్ల రోడ్ల నిర్మాణానికి కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని ఆయన తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని ఉప - మిగతా3లో



లద్దాఖ్ భారత్‌లో అంతర్భాగమే

- చైనా వాదనలకు భారత్ స్ట్రాంగ్ కౌంటర్
- లద్దాఖ్ భారత్‌లో అంతర్భాగమేనని భారత్ మరోసారి స్పష్టం చేసింది
- చైనా వైపు నుంచి ఎన్ని తిరస్కరణలు వచ్చినా ఆ వాస్తవాన్ని మార్చలేవని గట్టిగా సమాధానం ఇచ్చింది.
- "భారత్ తీసుకున్న ఈ చర్య చట్టవిరుద్ధం
- చైనా- భారత్ సరిహద్దులోని పశ్చిమ భాగం చైనాకు చెందినది అనే వాస్తవాన్ని ఇది మార్చదు.

నిరుద్యోగులకు గుడ్ న్యూస్



- డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన ఏపీ సర్కారు
- ఆంధ్రప్రదేశ్‌లో 2,721 టీచర్ పోస్టులకు షార్ట్ డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల
- సాధారణ పాఠశాలల్లో 2,111, ప్రత్యేక విద్యలో 350 పోస్టుల భర్తీకి ప్రకటన
- మూడు వారాల్లో పూర్తిస్థాయి నోటిఫికేషన్ జారీ చేయనున్న విద్యాశాఖ
- డిసెంబర్ 2026లో ఉపాధ్యాయ నియామక పరీక్ష నిర్వహించే అవకాశం

అమరావతి

ఆంధ్రప్రదేశ్‌లో ఉపాధ్యాయ ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న నిరుద్యోగ అభ్యర్థులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. మొత్తం 2,721 టీచర్ పోస్టుల భర్తీ కోసం జిల్లా ఎంపిక కమిటీ (డీఎస్సీ) షార్ట్ నోటిఫికేషన్‌ను మంగళవారం విడుదల చేసింది. దీంతో రాష్ట్రంలోని వేలాది మంది అభ్యర్థులలో కొత్త ఉత్సాహం నెలకొంది. 2026 అక్టోబర్ 13న విడుదలైన నోటిఫికేషన్ ద్వారా సాధారణ పాఠశాలల్లో సెకండరీ గ్రేడ్ టీచర్ (ూ+ు), స్కూల్ అసిస్టెంట్ (ూూ) కేటగిరీలలో 2,111 పోస్టులను భర్తీ చేయనున్నారు. వీటితో పాటు స్పెషల్ ఎడ్యుకేషన్ విభాగంలో - మిగతా3లో



దేశ ప్రజలంతా మాతో ఉన్నారు

- జ్ఞానేశ్ రాజీనామా చేసే వరకు నిరసనలు: రాహుల్
- రాహుల్ గాంధీ నివాసంలో 'ఇండీ' కూటమి నేతలు, విద్యార్థి, పౌర సంఘాల ప్రతినిధులకు తేనీటి విందు ఏర్పాటు
- "మేమంతా ఇక్కడ ఏకతాటిపై, ఒక్కటిగా నిలబడి ఉన్నాం
- నేను సోమవారం చెప్పినట్లు సమాంతరంగా నిరసనలు ఏమీ లేవు

చెన్నైకి తాగునీరు ఇవ్వండి

-మొదటిపేజీ తరువాయి

విజయ్‌కు, ఆయన వెంట వచ్చిన అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సమావేశంలో చెన్నై నగర తాగునీటి అవసరాలను తీర్చడంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మరింతగా సహకరించాలని సీఎం విజయ్ అభ్యర్థించారు. దీనిపై చంద్రబాబు సానుకూలంగా స్పందించారు. ఈ ఏడాది ఎల్‌నినో ప్రభావంతో కృష్ణా నదిలో జలాల లభ్యత గణనీయంగా తగ్గి, ఏపీలోనే తీవ్ర నీటి ఎద్దడి నెలకొన్న విషయాన్ని ఆయన ప్రస్తావించారు. అయినప్పటికీ, పొరుగు రాష్ట్ర దాహార్తిని తీర్చాల్సిన బాధ్యత తమపై ఉందని ఆయన స్పష్టం చేశారు.

ఇప్పటికే ఒప్పందం ప్రకారం చెన్నై నగరానికి 4.08 టీఎంసీల నీటిని విడుదల చేసినట్లు చంద్రబాబు వివరించారు. భవిష్యత్తులో ప్రాజెక్టులలో నీటి లభ్యత, అవసరాలను బేరీజు వేసుకుని, మరికొంత నీటిని విడుదల చేసే అంశాన్ని కచ్చితంగా పరిశీలిస్తామని ఆయన విజయ్‌కు హామీ ఇచ్చారు.

ఈ సందర్భంగా కరవు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే గోదావరి-కావేరి నదుల అనుసంధానం ప్రాజెక్టు ఆవశ్యకతను చంద్రబాబు నొక్కి చెప్పారు. ఈ బృహత్తర పథకం రెండు రాష్ట్రాలకే కాకుండా దేశానికే మేలు చేస్తుందని ఆయన వివరించారు. ఇరు రాష్ట్రాల ఉన్నతాధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో పలు ద్వైపాక్షిక అంశాలపై ఫలప్రదమైన చర్చలు జరిగాయి.

దళపతి విజయ్ రాకతో విజయవాడ దద్దరిల్లింది: సీఎం చంద్రబాబు

తమిళనాడు ముఖ్యమంత్రి దళపతి విజయ్ రాకతో విజయవాడ నగరం దద్దరిల్లిపోతోందని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. విజయవాడలో నిర్వహించిన 'విజయవాడ ఉత్సవ్ 2.0' సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన విజయ్‌తో కలిసి ఆయన వేదికను పంచుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో చంద్రబాబు ఉద్విగ్నంగా ప్రసంగించారు. దుర్గమ్మ, భారత్ మాత, తెలుగు తల్లికి జయజయధ్వానాలు పలుకుతూ తన ప్రసంగాన్ని ప్రారంభించిన ఆయన, సభకు హాజరైన యువత ఉత్సాహాన్ని చూసి పులకించిపోయారు. "విజయ్ రాకతో మీ ఉత్సాహం చూస్తుంటే విజయవాడ దద్దరిల్లిపోతోంది" అంటూ సభికులను ఉత్తేజపరిచారు. తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టాక దళపతి విజయ్ మొట్టమొదటిసారిగా మరో రాష్ట్రానికి వచ్చారని, ఆ గడ్డ పవిత్రమైన విజయవాడ కావడం, దుర్గమ్మ తల్లే ఆయన్ను ఇక్కడికి పిలిపించడం సంతోషంగా ఉందని చంద్రబాబు పేర్కొన్నారు. తమిళనాడును అభివృద్ధి చేయాలనే బలమైన పట్టుదలతో, కేవలం రెండేళ్లలోనే పార్టీ పెట్టి ముఖ్యమంత్రి అయిన వ్యక్తి విజయ్ అని కొనియాడారు. ఆయన పట్టుదల, అంకితభావం ఎందరికో స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్న ఆర్గనైజింగ్ కమిటీని ఆయన మనస్ఫూర్తిగా అభినందించారు. ఈ సందర్భంగా చంద్రబాబు జాతీయ రాజకీయాలు, నదుల అనుసంధానంపై కీలక వ్యాఖ్యలు చేశారు. "రాష్ట్రాలు వేరు కావచ్చు, కానీ మా అందరి అభిమతం ఒకటే. భారతదేశం, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు సహా అన్ని రాష్ట్రాలు బాగుండాలి" అని ఆయన స్పష్టం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో ఏదైనా సాధ్యమేనని చెబుతూ, గోదావరి-కావేరి నదుల అనుసంధానం త్వరలోనే జరుగుతుందని ప్రకటించారు. "దుర్గమ్మ తల్లి సాక్షిగా, మన విజయవాడ నుంచే గోదావరి, కృష్ణమ్మ తల్లులు కలుస్తాయి. ఈ మహత్కార్యాన్ని నెరవేర్చగల ఏకైక నాయకుడు నరేంద్ర మోదీ" అని ఆయన అన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే గోదావరి, కృష్ణ, పెన్నా, తుంగభద్ర, కావేరి నదులు అనుసంధానమై నాలుగు రాష్ట్రాలు సస్యశ్యామలం అవుతాయని వివరించారు. వేదిక కింద ఉన్న యువతను, వారి ఉత్సాహాన్ని చూస్తుంటే భారతదేశ భవిష్యత్తుపై తనకు సంపూర్ణ విశ్వాసం కలుగుతోందని చంద్రబాబు అన్నారు. "టెక్నాలజీ, నాలెడ్జ్‌తో భారత యువత ప్రపంచంలో ఏదైనా సాధించగలదు. మీ ఉత్సాహం చూశాక, 2047 నాటికి భారతదేశం ప్రపంచంలోనే నంబర్ వన్ అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు" అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. టెక్నాలజీ, నాలెడ్జ్‌కు ఆధ్యాత్మికతను జోడించి ముందుకు సాగితే అనుకున్న లక్ష్యాలను సులభంగా సాధించవచ్చని, విజయవాడ ఉత్సవాలు వంటి కార్యక్రమాలు ఆ ఆధ్యాత్మిక స్ఫూర్తిని నింపుతాయని తెలిపారు. అనంతరం, వెండితెరపై కోట్లాది మంది అభిమానాన్ని చూరగొని, ప్రజా జీవితంలోకి అడుగుపెట్టిన తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌ను ప్రసంగించవలసిందిగా చంద్రబాబు సాదరంగా ఆహ్వానించారు. నింపుతాయని తెలిపారు. అనంతరం, వెండితెరపై కోట్లాది మంది అభిమానాన్ని చూరగొని, ప్రజా జీవితంలోకి అడుగుపెట్టిన తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్‌ను ప్రసంగించవలసిందిగా చంద్రబాబు సాదరంగా ఆహ్వానించారు.

అభ్యర్థుల ఎంపికపై పూర్తి స్థాయిలో ఫోకస్

ఆంధ్రప్రదేశ్‌లో స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియ ఊపందుకోవడంతో ప్రతిపక్ష వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఎంపికపై పూర్తి స్థాయిలో ఫోకస్ పెట్టింది. కూటమి ప్రభుత్వానికి గట్టి పోటీ ఇచ్చేలా బలమైన నేతలను బరిలోకి దించేందుకు పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లిలోని కేంద్ర కార్యాలయంలో పార్టీ రీజనల్ కోఆర్డినేటర్లు, సీనియర్ నాయకులతో అత్యంత కీలకమైన సమావేశాన్ని నిర్వహించనున్నారు. మున్సిపల్ కార్పొరేషన్ల మేయర్ అభ్యర్థుల ఎంపికను వీలైనంత త్వరగా పూర్తి చేసి క్షేత్రస్థాయిలో ప్రచారాన్ని ముమ్మరం చేయాలని జగన్ భావిస్తున్నారు.స్థానిక సమరంలో అందరికంటే ముందే అభ్యర్థులను ప్రకటించి సైకలాజికల్ అడ్వాంటేజ్ దక్కించుకోవాలనే వ్యూహంతో వైఎస్సార్‌సీపీ ఉంది. ఇందులో భాగంగానే ఇప్పటికే నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ అభ్యర్థిగా సీనియర్ నేత ఆనం విజయ్‌కుమార్ రెడ్డి పేరును వైఎస్ జగన్ అధికారికంగా ఖరారు చేశారు. రిజర్వేషన్ల సమీకరణాలను బేస్ చేసుకుని రేపు జరగబోయే రీజనల్ కోఆర్డినేటర్ల సమావేశంలో మిగిలిన ప్రధాన నగరాల మేయర్ అభ్యర్థుల ఎంపికపై తుది నిర్ణయం తీసుకోనున్నట్లు పార్టీ వర్గాల ద్వారా తెలుస్తోంది.రాజకీయంగా అత్యంత ప్రతిష్టాత్మకమైన కీ-కార్పొరేషన్లపై ఈ భేటీలో ప్రధానంగా చర్చ జరగనుంది. విజయవాడ, గుంటూరు, వైజాగ్, కాకినాడ, ఒంగోలు, కడప, అనంతపురం నగరాల మేయర్ అభ్యర్థులను రేపటి సమావేశం ముగిసిన అనంతరం వైఎస్ జగన్ అధికారికంగా ప్రకటించే అవకాశం ఉందని పార్టీ వర్గాల్లో బలమైన ప్రచారం సాగుతోంది. ఇప్పటికే గుంటూరు మేయర్ స్థానానికి మాజీ మంత్రి అంబటి రాంబాబు కుమార్తె పేరు కూడా పరిశీలనలోకి వచ్చినట్లు లీకులు వస్తుండటంతో, రేపటి అధికారిక లిస్ట్‌పై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.కూటమి ప్రభుత్వ కక్షసాధింపు చర్యలు, అక్రమ కేసులను ధీటుగా ఎదుర్కొంటూ క్షేత్రస్థాయిలో పార్టీ క్యాడర్‌ను సమాయత్తం చేయాలని రీజనల్ కోఆర్డినేటర్లకు వైఎస్ జగన్ దిశా నిర్దేశం చేయనున్నారు. పోలింగ్ బూత్ ల వారీగా నిఘా ఉంచడం, అభ్యర్థుల ఆర్థిక, సామాజిక బలాలను అంచనా వేయడం వంటి అంశాలపై సజ్జల రామకృష్ణారెడ్డి, వైవీ సుబ్బారెడ్డి, మిథున్ రెడ్డి తదితర ప్రాంతీయ సమన్వయకర్తలతో జగన్ వన్-టు-వన్ సమీక్షించనున్నారు. రేపటి ప్రకటనతో ఏపీ మున్సిపల్ ఎన్నికల రాజకీయం మరింత ఊపందుకోనుంది. రాజకీయాల్లో సామాజిక వర్గాల సమీకరణాలు కీలక పాత్ర పోషిస్తాయి. అయితే కేవలం కుల సమీకరణాలను ఆధారంగా చేసుకుని ఎన్నికల్లో విజయం సాధించడం సాధ్యం కాదు. ప్రజల్లో పలుకుబడి, స్థానిక సమస్యలపై అవగాహన, నాయకుడి బలం, పార్టీ శ్రేణులతో సంబంధాలు కూడా ఫలితాలను ప్రభావితం చేస్తాయి. ఈ విషయాన్ని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇప్పటికైనా పరిగణనలోకి తీసుకోవాలనే చర్చ రాజకీయ వర్గాల్లో వినిపిస్తోంది. సామాజిక వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించాలనే ఉద్దేశంతో తీసుకున్న కొన్ని నిర్ణయాలు ఆశించిన ఫలితాలను ఇవ్వకపోవడంతో పార్టీ వ్యూహాలపై ప్రశ్నలు తలెత్తుతున్నాయి.మంగళగిరి నియోజకవర్గంలో జరిగిన పరిణామాలు ఈ చర్చకు ఉదాహరణగా నిలుస్తున్నాయి. గతంలో బలమైన స్థానిక నాయకుడిగా గుర్తింపు పొందిన ఆళ్ల రామకృష్ణారెడ్డిని పక్కనపెట్టి, మురుగుడు లావణ్యకు అవకాశం కల్పించడం ద్వారా బీసీ సామాజిక వర్గానికి ప్రాధాన్యం ఇవ్వాలని పార్టీ భావించింది. అయితే ఎన్నికల్లో ఆమె విజయం సాధించలేకపోయారు. ఓటమి తర్వాత నియోజకవర్గంలో పార్టీ కార్యకలాపాలను బలోపేతం చేయడంపై కూడా మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. సామాజిక సమీకరణాలతో పాటు అభ్యర్థి స్థానిక బలం, ప్రజలతో అనుబంధాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరాన్ని ఈ పరిణామం గుర్తుచేస్తోంది.విజయవాడ నగర రాజకీయాల్లోనూ ఇలాంటి చర్చ కనిపిస్తోంది. నగర మేయర్ పదవి విషయంలో బీసీ మహిళకు అవకాశం కల్పించాలనే నిర్ణయాన్ని వైసీపీ తీసుకుంది. ఈ క్రమంలో రాయన భాగ్యలక్ష్మి మేయర్‌గా బాధ్యతలు చేపట్టారు. అయితే ఆమె నాయకత్వం, నగర రాజకీయాల్లో పార్టీకి వచ్చిన ప్రయోజనాలపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కీలకమైన స్థానాల్లో సామాజిక ప్రాతినిధ్యాన్ని పెంచడం ఎంత ముఖ్యమో, ఆ పదవుల్లో ఉన్నవారు ప్రజల్లో గుర్తింపు సంపాదించడం, పార్టీకి రాజకీయంగా ఉపయోగపడటం కూడా అంతే ముఖ్యమనే వాదన వినిపిస్తోంది.గత ఎన్నికల్లో విజయవాడ వెస్ట్ నియోజకవర్గంలో కూడా వైసీపీ ప్రయోగం ఆశించిన ఫలితాన్ని ఇవ్వలేదు. అట్టడుగు వర్గాలకు రాజకీయ అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో తీసుకున్న నిర్ణయాలు ఎన్నికల్లో విజయంగా మారకపోవడంతో అభ్యర్థుల ఎంపిక విధానంపై సమీక్ష అవసరమనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. వెనుకబడిన వర్గాలకు ప్రాతినిధ్యం కల్పించడం తప్పు కాదు. అయితే అభ్యర్థి సామర్థ్యం, స్థానికంగా ఉన్న బలం, ఎన్నికల నిర్వహణలో అనుభవం వంటి అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలి.ప్రస్తుతం వైసీపీ ముందున్న మరో ప్రధాన సమస్య పార్టీలోని అంతర్గత విభేదాలు. కొన్ని నియోజకవర్గాల్లో సమన్వయకర్తలు, సీనియర్ నాయకుల మధ్య విభేదాలు పెరుగుతున్నాయనే చర్చ ఉంది. వీటిని పరిష్కరించకుండా పదిలేస్తే పార్టీ కేడర్‌పై ప్రభావం పడే అవకాశం ఉంది. స్థానిక ఎన్నికలకు ముందే నాయకుల మధ్య సమన్వయం పెంచడం, నియోజకవర్గాల వారీగా పార్టీ బలాబలాలను అంచనా వేయడం అవసరం.సామాజిక సమీకరణాలు రాజకీయాల్లో ముఖ్యమైనవే అయినప్పటికీ అవే విజయానికి హామీ ఇవ్వవు. బలమైన నాయకత్వం, ప్రజలతో నిరంతర సంబంధాలు, సమర్థమైన అభ్యర్థుల ఎంపిక, అంతర్గత సమస్యల పరిష్కారం కూడా కీలకం. ఈ అంశాలపై వైసీపీ నాయకత్వం దృష్టి పెట్టకపోతే భవిష్యత్తు ఎన్నికల్లో సవాళ్లు ఎదురయ్యే అవకాశం ఉంది. పార్టీ పునరుద్ధరణకు వ్యూహాత్మక మార్పులు ఎంతవరకు ఉపయోగపడతాయన్నది జగన్ తీసుకునే నిర్ణయాలపై ఆధారపడి ఉంటుంది



గీత దాటే వారికి ఫైనల్ డెడ్ లైన్

అనంతపురం : ఆంధ్రప్రదేశ్‌లో అత్యధిక మెజారిటీతో అధికారంలోకి వచ్చిన తెలుగుదేశం-జనసేన-బీజేపీ కూటమి ప్రభుత్వానికి కొందరు ఎమ్మెల్యేల వ్యవహారశైలి పెద్ద తలనొప్పిగా మారింది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పార్టీ శ్రేణులకు , ప్రజాప్రతినిధులకు అవినీతి రహిత, పారదర్శక పాలన అందించాలని పదే పదే దిశానిర్దేశం చేస్తున్నారు. పద్ధతి మార్చుకోవాలని పలుమార్లు వ్యక్తిగతంగా పిలిపించి క్లాస్ పీకినా, హెచ్చరికలు జారీ చేసినా కొందరు నాయకులు మాత్రం తమ పాత అలవాట్లను మానుకోకపోవడం క్షేత్రస్థాయిలో ప్రభుత్వ ఇమేజ్‌ను దెబ్బతీస్తోంది.అనంతపురం అర్బన్ టీడీపీ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ , పోలవరం జనసేన ఎమ్మెల్యే చిర్రి బాలరాజుల వ్యవహారాలు రాష్ట్ర రాజకీయాల్లో, సోషల్ మీడియాలో తీవ్ర దుమారం రేపాయి. అనంతపురంలో అధికారులు, వ్యాపారుల నుంచి అక్రమ వసూళ్లు, సెటిల్‌మెంట్ల ఆరోపణలు రావడంతో పాటు ఆడియో క్లిప్పులు వైరల్ కావడం స్థానికంగా కలకలం రేపింది. మరోవైపు పోలవరం నియోజకవర్గంలో ఇసుక మైనింగ్ దందాలు, దేవుడి భూముల వివాదాలు, రూ.21 లక్షల డీలింగ్స్ ఆడియో లీక్‌లతో జనసేన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు వార్తల్లో నిలిచారు. గతంలోనే పవన్ కళ్యాణ్ ఈయన్ను పిలిపించి హెచ్చరించినప్పటికీ ప్రవర్తనలో మార్పు రాకపోవడంతో, ఏకంగా ఓ హైలెవెల్ ఎంక్వైరీ కమిటీని నియమించి సీరియస్ యాక్షన్‌కు శ్రీకారం చుట్టారు.వీరిద్దరే కాకుండా రాయలసీమ, ఉత్తరాంధ్ర , కోస్తా జిల్లాలకు చెందిన మరికొందరు కూటమి ఎమ్మెల్యేలు కూడా అధికారులపై బెదిరింపులకు దిగడం, ఇసుక-మద్యం మాఫియాలతో చెయ్యి కలపడం, స్థానిక కాంట్రాక్టర్ల వద్ద కమీషన్లు డిమాండ్ చేయడం వంటి వివాదాల్లో చిక్కుకుంటున్నారు. మేము కష్టపడి అధికారాన్ని తెస్తే.. వీరు ఐదేళ్ల మైండ్‌సెట్‌తో దోచుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నారు అని స్థానిక క్యాడర్, కూటమి శ్రేణులు సోషల్ మీడియా వేదికగా బహిరంగంగానే అసంతృప్తి వెళ్లగక్కుతున్నారు. ఎమ్మెల్యేల అతివల్ల ప్రభుత్వం కష్టపడి తెచ్చుకుంటున్న మంచి పేరు కాస్తా తుడిచిపెట్టుకుపోతోందనే ఆగ్రహం సర్వత్రా వ్యక్తమవుతోంది.ఈ క్రమంలో కూటమి అధిష్టానాలు అంతర్గత సర్వేల ద్వారా ఎమ్మెల్యేల పనితీరు, వారిపై వస్తున్న అవినీతి ఆరోపణలపై పక్కా నివేదికలు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం. నియోజకవర్గాల్లో ప్రజల నుంచి వస్తున్న స్పందన, సోషల్ మీడియా ట్రాకింగ్ ద్వారా నివేదికలు తెప్పించుకుంటున్న చంద్రబాబు, పవన్ కళ్యాణ్.. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా సరే ఉపేక్షించేది లేదనే స్పష్టమైన సంకేతాలిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో ఎమ్మెల్యేల స్వేచ్ఛా దోపిడీ వల్లే ప్రజలు వారిని తిరస్కరించారనే విషయాన్ని గుర్తుచేస్తూ, పార్టీ పరువు తీసే నాయకులను దూరం పెట్టడమే మేలనే అభిప్రాయానికి వచ్చారు. ప్రస్తుతానికి మొదటి దశగా పోలవరం ఎమ్మెల్యేపై పవన్ కళ్యాణ్ కమిటీ నియామకంతో విచారణ ప్రారంభించగా, విచారణ నివేదికల ఆధారంగా అక్రమాలు రుజువైతే పార్టీ బాధ్యతల

నుంచి తొలగించే అవకాశాలు కనిపిస్తున్నాయి. టీడీపీలోనూ వివాదాస్పద ఎమ్మెల్యేలకు చంద్రబాబు లాస్ట్ అండ్ ఫైనల్ డెడ్‌లైన్ విధించినట్లు తెలుస్తోంది. మార్పు రాకపోతే రాబోయే రోజుల్లో వారిని శాసనసభాపక్షం నుంచి పక్కనబెట్టడం వంటి కఠిన చర్యలు ఉంటాయని భావిస్తున్నారు. అధికారంలోకి వచ్చిన కూటమికి ఈ వివాదాస్పద ఎమ్మెల్యేల ప్రవర్తన పెద్ద పరీక్షగా మారింది. అధినేతలు కేవలం హెచ్చరికలకే పరిమితం కాకుండా, ఒకరిద్దరిపై బహిరంగంగా కఠిన చర్యలు తీసుకుంటేనే మిగిలిన నాయకుల్లో భయం, క్రమశిక్షణ నెలకొంటాయని సామాన్య ప్రజలతో పాటు రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.

2.2 కిలోమీటర్ల నాలుగు లేన్ల రహదారి

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అన్నారు. నెల్లూరు జిల్లావో ఎన్‌హెచ్-67 నుంచి ఆత్మకూరు బైపాస్ వరకు రూ. 8.91 కోట్ల వ్యయంతో నిర్మించిన నాలుగు లైన్ల రహదారిని ఆయన వర్చువల్‌గా ప్రారంభించారు. 2.2 కిలోమీటర్ల మేర ఆధునిక హంగులతో రూపుదిద్దుకున్న ఈ రహదారికి వాయుపుత్ర మార్గ్‌గా నామకరణం చేసినట్లు వెల్లడించారు. ఆత్మకూరు ప్రజల చిరకాల స్వప్నమైన ఈ రహదారి విస్తరణ పనులు సాకారం కావడం సంతోషకరమన్నారు.

ప్రజలకు మెరుగైన ప్రయాణ సౌకర్యాలు కల్పించడంతో పాటు, ట్రాఫిక్ సమస్యలను తగ్గించి, ఈ ప్రాంత అభివృద్ధికి మరింత ఊతమిచ్చేందుకు రహదారి ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ రహదారి సమీపంలోని ఆలయంలో 50 అడుగుల ఎత్తైన ఆంజనేయస్వామి విగ్రహం కొలువై ఉందని, ఈ విగ్రహం ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకుని, రహదారికి వాయుపుత్ర మార్గ్ అని నామకరణం చేస్తున్నట్లు పవన్ ప్రకటించారు. "రోడ్డుకు సంబంధించిన విషయం మా దృష్టికి రాగానే, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రూ.8.91 కోట్ల వ్యయంతో రోడ్డు పనులను చేపట్టాం. అలాగే, పంచాయతీ రాజ్ శాఖ ద్వారా రూ.6.31 లక్షల వ్యయంతో మొత్తం 2.2 కిలోమీటర్ల పొడవునా నాలుగు రోడ్ల విస్తరణ పనులను కూడా చేపట్టాం" - పవన్ కల్యాణ్,ఉప ముఖ్యమంత్రి

గ్రామీణ రహదారులను బలోపేతం చేసేందుకు పల్లె పండుగ కార్యక్రమం కింద 9 వేల కిలోమీటర్లకు పైగా సీసీ రోడ్లు నిర్మించగా, మరో 10 వేల కిలోమీటర్ల బీటీ రోడ్ల మంజూరు చేశామని పవన్ తెలిపారు. పల్లె పండుగ 3.0 కార్యక్రమం ద్వారా మరో 6 వేల కిలోమీటర్ల సీసీ రోడ్లు, 9,500 కిలోమీటర్ల బీటీ రోడ్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేసినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో నెల్లూరు నుంచి పాల్గొన్న దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి గారి ప్రత్యేక విజ్ఞప్తి మేరకు మరికొన్ని పనులకు పవన్ కల్యాణ్ నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు.

నిరుద్యోగులకు గుడ్ న్యూస్..

-మొదటిపేజీ తరువాయి

కేటగిరీలలో మరో 350 పోస్టులను, సొసైటీస్ కేటగిరీలో 260 పోస్టులను కూడా భర్తీ చేయనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది. పోస్టుల వారీగా ఖాళీలు, రిజర్వేషన్ల వివరాలు, ఇతర ముఖ్య సమాచారంతో కూడిన పూర్తిస్థాయి నోటిఫికేషన్‌ను మరో మూడు వారాల్లో విడుదల చేసే అవకాశం ఉంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన జాబ్ క్యాలెండర్‌కు అనుగుణంగా, స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ అమలులోకి రాకముందే ఈ ప్రకటన వెలువడింది. పూర్తి నోటిఫికేషన్ తర్వాత ఆన్‌లైన్ దరఖాస్తుల ప్రక్రియ ప్రారంభం కానుంది.

రాష్ట్రంలోని 28 జిల్లా పరిషత్ ఛైర్మన్లకు రిజర్వేషన్లు ఖరారు

-మొదటిపేజీ తరువాయి

మిగిలిన 14 స్థానాలను అన్‌రిజర్వ్‌డ్ కేటగిరీలో ఉంచారు. మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తూ, అన్ని కేటగిరీలలో కలిపి మొత్తం 14 స్థానాలను మహిళలకే కేటాయించడం విశేషం.

ఓఈ రిజర్వేషన్ల ప్రకటనతో రాష్ట్రంలోని అన్ని ప్రధాన రాజకీయ పార్టీలలో సందడి మొదలైంది. ఆయా జిల్లాల్లో రిజర్వేషన్లకు అనుగుణంగా ఆశావహులు తమ ప్రయత్నాలను ముమ్మరం చేయనున్నారు.

జిల్లాల వారీగా రిజర్వేషన్ల పూర్తి వివరాలు:

ఎస్సీ, ఎస్టీ కేటగిరీలు:

తిరుపతి -- ఎస్సీ మహిళ

గుంటూరు -- ఎస్సీ మహిళ

కోనసీమ -- ఎస్సీ మహిళ

ఎన్టీఆర్ -- ఎస్సీ

ప్రకాశం -- ఎస్సీ

పోలవరం -- ఎస్టీ మహిళ

అల్లూరి సీతారామరాజు -- ఎస్టీ

పార్వతీపురం మన్యం -- ఎస్టీ

బీసీ కేటగిరీలు:

అనకాపల్లి -- బీసీ మహిళ

శ్రీకాకుళం -- బీసీ మహిళ

విజయనగరం -- బీసీ మహిళ

విశాఖపట్నం -- బీసీ

అనంతపురం -- బీసీ

కర్నూలు -- బీసీ

అన్‌రిజర్వ్‌డ్ కేటగిరీలు:

మహిళలు: కృష్ణా, పల్నాడు, తూర్పుగోదావరి, బాపట్ల, కాకినాడ, చిత్తూరు, ఏలూరు.

జనరల్: నెల్లూరు, అన్నమయ్య, మార్కాపురం, నంద్యాల, శ్రీసత్యసాయి, పశ్చిమగోదావరి, వైఎస్ఆర్ కడప.

కూటమికి బీసీ నినాదం

కాకినాడ: ఆంధ్రప్రదేశ్‌లో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ కార్డు కూటమి ప్రభుత్వానికి రాజకీయంగా అత్యంత కీలకం కానుంది. జనాభాలో సగానికి పైగా ఉన్న వెనుకబడిన తరగతులను తమ వైపు తిప్పుకునేందుకు కూటమి ప్రభుత్వం వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. తొలి నుంచి టీడీపీకి బీసీలు అండగా నిలుస్తున్నారు. గత శాసనసభ ఎన్నికల్లోనూ బీసీలు కూటమి అభ్యర్థుల విజయానికి అండగా నిలిచారు. అయితే బీసీ పురుషులు యాభై ఏళ్లు నిండిన వారికి పింఛన్లు, మహిళలకు నెలకు 1500 రూపాయలు ఇస్తామన్న కూటమి నేతల హామీలు నెరవేరలేదు. దీంతో కొంత వెనకబడిన వర్గాల్లో అసంతృప్తి ఉంది. అయితే ఈ స్థానిక సంస్థల ఎన్నికల్లో అది పెద్దగా పనిచేయదని, స్థానిక సంస్థలలో డబుల్ ఇంజిన్ సర్కార్ ను మాత్రమే చూస్తారని కూటమి నేతలు అంచనా వేస్తున్నారు. బీసీ రిజర్వేషన్ల ను రాజకీయంగా కల్పించేందుకు సిద్ధమయింది.. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే తమ మేనిఫెస్టో హామీకి కట్టుబడి ఉన్నామని కూటమి ప్రభుత్వం ప్రకటించింది. న్యాయపరమైన చిక్కులు ఎదురైనప్పటికీ, బీసీలకు రాజకీయంగా సముచిత స్థానం, ప్రాతినిధ్యం కల్పించడమే తమ ధ్యేయమని ప్రభుత్వం స్పష్టం చేసింది. కొత్త కోటా లెక్కల ద్వారా స్థానిక సంస్థల్లో సుమారు 4,000 పైగా అదనపు స్థానాల్లో బీసీలకు అవకాశం లభించనుందని నివేదికలు చెబుతున్నాయి. అయితే అన్నీ బీసీ వర్గాలకు ఇస్తే మిగిలిన సామాజికవర్గాల్లో వ్యతిరేకత వస్తుందేమోనన్న అభిప్రాయం కూడా ఉంది. ఇన్నాళ్లు తాము పార్టీ కోసం పనిచేసింది పదవులు వస్తాయని, అలాంటిది రిజర్వేషన్ల పేరుతో తమను దూరం పెడితే ఎలా? అన్న ప్రశ్న కూడా వారి నుంచి వినపడుతుంది. గతంలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ నా బీసీ, నా ఎస్సీ, నా ఎస్టీ అంటూ గత ఎన్నికల్లో తక్కువ స్థానాలకే పరిమితమయిన విషయాన్ని కొందరు గుర్తు చేస్తున్నారు. మరోవైపు, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరియు బీసీ సంఘాలు కూటమి ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతున్నాయి. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం నామినేటెడ్ పోస్టులు, స్థానిక సంస్థల ఎన్నికల్లో జనాభా నిష్పత్తికి తగ్గట్లుగా న్యాయమైన వాటా కేటాయించాలని డిమాండ్ చేస్తున్నాయి. కోర్టుల పరిధిలో రిజర్వేషన్ల అంశంపై జరిగిన పరిణామాలు ఓటర్లలో ఎలాంటి ప్రభావం చూపుతాయనేది ఆసక్తికరంగా మారింది.బీసీలను తమ సాంప్రదాయ ఓటు బ్యాంక్‌గా భావించే తెలుగుదేశం, జనసేన, బీజేపీ కూటమి.. డెడికేటెడ్ కమిషన్ నివేదిక ఆమోదంతో బీసీల నమ్మకాన్ని గెలుచుకోవాలని చూస్తోంది. ఈ 'బీసీ కార్డు' మరియు రిజర్వేషన్ల అమలు తీరు స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయావకాశాలను గణనీయంగా ప్రభావితం చేసే అవకాశం ఉంది. అయితే బీసీ కార్డును ఉపయోగించి ఇప్పటికే జనంలోకి వెళ్లేందుకు కూటమి నేతలు ప్రయత్నిస్తున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో అది ఏ మేరకు పనిచేస్తుందన్నది చూడాలి. ఆంధ్రప్రదేశ్ లో అత్యధిక శాతం ఓటర్లు బీసీలు ఉండటంతోవారిని ఆకట్టుకునేందుకు రాజకీయ పార్టీలు తమ దైన శైలిలో ప్రయత్నిస్తున్నాయి. మరి చివరకు ఎవరిని బీసీలు కరుణిస్తారన్నది చూడాలి.

కమల్ అమృత్ వాణి-285



స్వకర్మణి సమర్పణం ఫలాసక్తివివర్జితమ్।
కర్తవ్యస్య పరిపూర్ణత్వం జీవనస్య విభూషణమ్॥
తాత్పర్యం. ఏ పనిని చేపట్టినా దానిపై సంపూర్ణ శ్రద్ధ చూపాలి.ఫలితం గురించిన ఆందోళనలో కర్తవ్యాన్ని నిర్లక్ష్యం చేయకూడదు.మన చేతిలో ఉన్నది ప్రయత్నం,నిబద్ధత, పనితనం.ఫలితాన్ని ప్రభావితం చేసే అంశాలు ఎన్నో ఉంటాయి.అందుకే ప్రతిఫలం ఆలస్యమైనా మన కృషి కూడదు.ప్రశంస లభించినా, గుర్తింపు రాకపోయినా మన బాధ్యతను నాణ్యతతో నిర్వర్తించాలి. పనిని అంకితభావంతో పూర్తి చేయడంలోనే ఆత్మసంతృప్తి, వ్యక్తిత్వ గౌరవం దాగి ఉంటాయి. కర్తవ్యాన్ని నిజాయితీగా నిర్వర్తించే జీవితం తనదైన ప్రత్యేకతతో ప్రకాశిస్తుంది.

✍కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

సీజనల్ వ్యాధులపై ప్రజల్లో అవగాహన కల్పించాలి

-దోమల నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి
-మలేరియా సబ్‌యూనిట్ అధికారి సిద్ధయ్య

వేంపల్లె అక్టోబరు 13 (కదిలించే వార్త):

సీజనల్ వ్యాధుల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించాలని మలేరియా సబ్‌యూనిట్ అధికారి సిద్ధయ్య సూచించారు. మంగళవారం వేంపల్లె మండల పరిధిలోని తాళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన 'ఆశా డే' సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని, ఆశా కార్యకర్తలు, ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా సిద్ధయ్య మాట్లాడుతూ పరిసరాల్లో నీరు నిల్వ ఉండటం, పారిశుధ్య లోపాల వల్ల దోమలు వృద్ధి చెంది డెంగ్యూ, మలేరియా, చికెన్‌గున్యా వంటి వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందన్నారు. ఇళ్ల పరిసరాల్లోని ఖాళీ కొబ్బరి బొండాలు, పాత టైర్లు, కూలర్లు, పూలకుండీలు, నీటి తొట్లలో నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ప్రతి ఒక్కరూ దోమతెరలు ఉపయోగించాలని, కిటికీలకు మెష్‌లు ఏర్పాటు చేసుకోవాలని, శరీరాన్ని పూర్తిగా కప్పే దుస్తులు





ధరించాలని తెలిపారు. ప్రతి శుక్రవారం 'డ్రైడే--డ్రైడే' కార్యక్రమాన్ని తప్పనిసరిగా పాటిస్తూ నీటి నిల్వ పాత్రలను శుభ్రం చేసి, పూర్తిగా ఆరబెట్టిన తర్వాతే తిరిగి నీటిని నింపుకోవాలన్నారు. మురుగు కాలువలను శుభ్రంగా ఉంచడంతోపాటు అవసరమైన చోట్ల బ్లీచింగ్, యాంటీ లార్వా చర్యలు చేపట్టాలని సూచించారు.ఆశా కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రతి ఇంటినీ సందర్శించి జ్వరాల సర్వే, దోమల లార్వా సర్వే నిర్వహించాలని ఆదేశించారు. ఎవరికైనా జ్వరం వచ్చినట్లయితే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్య సిబ్బందిని సంప్రదించి, అవసరమైన పరీక్షలు చేయించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి పీహెచ్‌సీ ఆరోగ్య విస్తరణాధికారి బాబా ఫక్రుద్దీన్, హెల్త్ సూపర్‌వైజర్లు అంకయ్య, అరుణాదేవి, తులసమ్మ, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్లు, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

శిల్పారామంలో 3 రోజుల పాటు సాంస్కృతిక సంబరాలు



పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 13

విజయదశమి పర్వదినాన్ని పురస్కరించుకుని పులివెందుల శిల్పారామంలో మూడు రోజుల పాటు అంగరంగ వైభవంగా దసరా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు.స్థానిక కళాకారులు,ప్రముఖ నాట్య బృందాలచే నిర్వహించే ఈ వేడుకలకు సంబంధించిన వివరాలను శిల్పారామం నిర్వాహకులు వెల్లడించారు. మొదటి రోజు (18-10-2026,ఆదివారం – దుర్గాష్టమి) రోజున పులివెందులకు చెందిన 'శ్రీ రాజా కళా నిలయం' బృందం వారిచే శాస్త్రీయ,జానపద నృత్య ప్రదర్శనలు, రెండవ రోజు (19-10-2026, సోమవారం – మహర్నవమి)రోజున యువరాజా డాన్స్ అకాడమీ ఆధ్వర్యంలో 'గురిజాల అప్పస్వామి కోలాట బృందం' వారిచే ప్రత్యేక కోలాట ప్రదర్శన, మూడవ రోజు (20-10-2026, మంగళవారం – విజయదశమి)రోజున పులివెందుల 'ఎస్.కే. ఫిల్మ్ అండ్ డాన్స్ అకాడమీ', 'శ్రీ సత్యసాయి కోలాట బృందం', అలాగే ధర్మవరం 'ఎం.కే.ఆర్. డాన్స్ అకాడమీ' కళాకారులచే అలరించే సాంస్కృతిక ప్రదర్శనలు నిర్వహిస్తారు.?ఈ వేడుకలకు సహకారం అందిస్తున్న ఉమా ఎంటర్‌ప్రైజెస్ (భావన ణఱు ఫ్రీ షుగర్ రైస్,లయోలా కళాశాల రోడ్, పులివెందుల) వారికి నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు. పులివెందుల పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలు కుటుంబ సమేతంగా తరలివచ్చి ఈ ప్రదర్శనలను తిలకించి విజయవంతం చేయాలని కోరారు. ఈ సన్నాహక కార్యక్రమంలో శిల్పారామం ఫీల్డ్ సూపర్‌వైజర్లు ఎం.ఇస్మాయిల్ సాహెబ్,బి.నుబ్బారావు, ఎలక్ట్రీషియన్ మునికిశోర్, అటెండర్ సాంబశివుడు తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణాదేవి అలంకారంలో శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి

-అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్న భక్తులు

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 13



దశరా శరన్నవరాత్రుల మహోత్సవములు సందర్భముగా పులివెందులలో వెలసిన శ్రీ శ్రీ శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవి అమ్మవారు అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. దసరా మహోత్సవాలను పురస్కరించుకొని పులివెందులలో ప్రసిద్ధమైన చౌడేశ్వరి దేవి అమ్మవారికి ఆలయ ప్రధాన అర్చకులు మఠం ప్రవీణ్ స్వామి ఉదయం ప్రత్యేక అభిషేకములు, కుంకుమార్చనలు తదితర విశేష పూజలను నిర్వహించి, సాయంత్రము అన్నపూర్ణ దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు.ఆలయ నిర్వాహకులు రాజేంద్ర ప్రసాద్,ఆలయ అర్చకులు మఠం ప్రవీణ్ స్వామి మాట్లాడుతూ దశరా ఉత్సవాలు ప్రతి సంవత్సరము అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీర్వాదాలు అందుకోవాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా హాజరైన భక్త జనానికి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో తీర్థ ప్రసాదాలను వినియోగించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆదరించండి, అందరి సహకారంతో అభివృద్ధికి అడుగులు వేద్దాం

-32 సంవత్సరాల అనుభవంతో ప్రజా సమస్యలను పరిష్కరిస్తాం
-మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 13



రానున్న మున్సిపల్ ఎన్నికలలో వైకాపా పార్టీ విజయానికి అన్ని విధాలా సహకరిస్తే అభివృద్ధి పడాలని అందిస్తామని 32 సంవత్సరాల సుదీర్ఘ అనుభవంతో ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని వైకాపా మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తన స్వగృహంలో ఏర్పాటు చేసినటువంటి సమావేశంలో వైకాపా నేత మధుసూదన్ రెడ్డి, పులివెందుల మున్సిపల్ చైర్మన్ అభ్యర్థి ప్రమీలమ్మ మరియు ఇతర వైకాపా నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ రానున్న మున్సిపల్ ఎన్నికలలో పులివెందుల మున్సివల్ చైర్ పర్సన్ స్థానాన్ని ఓసి మహిళకు కేటాయించడాన్ని ఆయన స్వాగతిస్తూ అధినేత జగన్మోహన్ రెడ్డి వారి జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి పులివెందులకు సంబంధించి వైఎస్ ప్రమీలమ్మ ను చైర్మన్ అభ్యర్థిగా నిర్ణయించడం జరిగిందని 2014 19 కాలంలో మున్సిపల్ చైర్ పర్సన్ గా అన్ని విధాలుగా అభివృద్ధికి సహకరించడం జరిగిందని అదేవిధంగా 32 సంవత్సరాలుగా సర్పంచ్ కౌన్సిలర్ మరియు మున్సివల్ చైర్మన్ గా అన్ని హోదాలలో పనిచేసి పులివెందులలోని ప్రధాన సమస్యలపై అవగాహన కలదని, అందరి సహకారంతో పులివెందుల మున్సిపాలిటీ మరింత అభివృద్ధి పథంలో వయనించే ప్రయత్నాన్ని కొనసాగిస్తామని రానున్న ఎన్నికలలో ప్రమీలమ్మ అభ్యర్థిత్వాన్ని కౌన్సిలర్ సభ్యుల విజయానికి సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పులివెందుల వట్టణ వైకాపా కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి పట్టణ ఉపాధ్యక్షుడు పార్నపల్లి కిషోర్, మాజీ కౌన్సిలర్ కోడి రమణ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, మాజీ అంకాలమ్మ దేవస్థానం చైర్మన్ బ్యాటరీ ప్రసాద్, వైకాపా నాయకులు వీరారెడ్డి, ఓ రసూల్ చంద్రమౌళి, కో ఆప్షన్ చంద్రమౌళి, ఇతర వైసీపీ నాయకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఎస్ ఎస్ సి 1973--74 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం

-నాటి మిత్రుల కలయిక.. గురువులకు ఘన సన్మానం..
-పాఠశాల అభివృద్ధికి తోడ్పడిన దాతకు సత్కారం

సింహాద్రిపురం కదిలించే వార్త అక్టోబర్ 13

సింహాద్రిపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎస్ ఎస్ సి 1973--74 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం అత్యంత వైభవంగా, ఆత్మీయ వాతావరణంలో జరిగింది. ఎన్నో సంవత్సరాల తర్వాత ఒకచోట చేరిన పూర్వ విద్యార్థులు తమ పాఠశాల రోజుల మధుర జ్ఞాపకాలను నెమరువేసుకుంటూ, పాత మిత్రులతో ఆనందంగా గడిపారు. విద్యార్థి దశలో ఏర్పడిన స్నేహబంధాలు కాలంతో పాటు మరింత బలపడతాయని ఈ సమ్మేళనం మరోసారి నిరూపించింది.

-ఆత్మీయంగా కలుసుకున్న పూర్వ విద్యార్థులు

ఈ సమ్మేళనంలో సూర్యనారాయణ రెడ్డి, ఐజయ్య,వెన్నపూస ఆదినారాయణ రెడ్డి, హరినాథ్ రెడ్డి (రిటైర్డ్ దీూచీూ), విశ్వనాథ్ రెడ్డి (ఖూూ), జగన్‌మోహన్ రెడ్డి (రిటైర్డ్ ఆర్మీ), విశ్వనాథ్ రెడ్డి (కొత్తపల్లి), రాములు,అరుణ తదితర పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు. వివిధ ప్రాంతాల్లో, వివిధ రంగాల్లో స్థిరపడినప్పటికీ తమ పాఠశాలపై మమకారాన్ని, పాత మిత్రులపై ఆప్యాయత మరచిపోకుండా అందరూ ఒకచోట చేరడం విశేషం. వరస్పరం ఆత్మీయంగా పలకరించుకుంటూ, గత జ్ఞాపకాలను పంచుకుంటూ ఈ కార్యక్రమాన్ని ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

-గురువులకు ఘన సన్మానం

తమ జీవితాలకు విద్యాబుద్ధులు నేర్పి, ఉన్నత విలువలను అందించిన గురువులను గౌరవించడం ఈ సమ్మేళనంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.గణిత ఉపాధ్యాయులుగా సేవలందించిన వీరనారాయణ రెడ్డి నిలి, ఆంగ్ల ఉపాధ్యాయులుగా సేవలందించిన ముర రెడ్డి ని పూర్వ విద్యార్థులు ఘనంగా సన్మానించారు. తమకు విద్యను అందించి, జీవితంలో ముందుకు సాగేందుకు మార్గదర్శకులుగా నిలిచిన గురువులను సత్కరించడం ద్వారా తమ కృతజ్ఞతాభావాన్ని చాటుకున్నారు. గురువు--శిష్యుల అనుబంధం ఎన్నటికీ చెరిగిపోదని, గురువుల సేవలు విద్యార్థుల జీవితాల్లో శాశ్వతంగా నిలిచిపోతాయని ఈ సన్మాన కార్యక్రమం చాటిచెప్పింది. పాఠశాల అభివృద్ధికి గతంలోనే రూ.30,000





విరాళం.. ఇప్పుడు ఘన సన్మానం ఈ సమ్మేళనంలో గణిత ఉపాధ్యాయులు వీరనారాయణ రెడ్డి ని ప్రత్యేకంగా సత్కరించడంలిలి విశేషంగా నిలిచింది. వీరనారాయణ రెడ్డి గతంలోనే పాఠశాల అభివృద్ధి కోసం రూ.30,000 విరాళంగా అందించి తన విద్యాసంస్థపై ఉన్న మమకారాన్ని, విద్యార్థుల భవిష్యత్తుపై తనకున్న బాధ్యతను చాటుకున్నారు. అయితే, పాఠశాల నూతన భవన ప్రారంభోత్సవ సమయంలో ఆయన ఆరోగ్యం సరిగా లేకపోవడంతో ఆ కార్యక్రమానికి హాజరు కాలేకపోయారు. అందువల్ల ఆ సమయంలో ఆయనను సత్కరించే అవకాశం లభించలేదు. ప్రస్తుతం జరిగిన 1973--74 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని పురస్కరించుకొని, పాఠశాల అభివృద్ధికి ఆయన అందించిన సహకారాన్ని గుర్తిస్తూ పాఠశాల తరపున ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయులు వై. జయప్రకాష్ రెడ్డి, వీడీ రామాంజనేయులు వీరనారాయణ రెడ్డి కి జ్ఞాపికను అందజేసి కృతజ్ఞతలు తెలియజేశారు. తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తోడ్పడటమే కాకుండా, తన సేవలను గుర్తించిన పాఠశాల పట్ల ఆయనకున్న అనుబంధం ఈ సందర్భంలో మరోసారి ప్రతిఫలించింది. పూర్వ విద్యార్థులు తమ విద్యాసంస్థల అభివృద్ధిలో భాగస్వాములు కావడానికి వీరనారాయణ రెడ్డి సహకారం ఒక చక్కని ఉదాహరణగా నిలుస్తుంది. దాతృత్వాన్ని గుర్తించడం.. సేవలను గౌరవించడం.. పాఠశాల అనుబంధాలను పదిలవరచడంలిలి అనే మూడు విలువలకు ఈ సన్మానం ప్రతీకగా నిలిచింది.

-గంగయ్య ఆత్మీయ విందు

ఈ సమ్మేళనాన్ని మరింత ప్రత్యేకంగా నిలిపిన మరో అంశం గంగయ్య (చందా మామ డాబా) తన మిత్రుల కోసం విందు ఏర్పాటు చేయడం. పూర్వ విద్యార్థులందరూ కలిసి విందులో పాల్గొని, పాత జ్ఞాపకాలను పంచుకుంటూ ఆనందంగా గడిపారు. స్నేహానికి వయస్సుతో సంబంధం లేదని, నిజమైన స్నేహబంధాలు జీవితాంతం నిలిచిపోతాయని ఈ కలయిక నిరూపించింది. పూర్వ విద్యార్థుల సహకారమే పాఠశాల అభివృద్ధికి బలం పాఠశాల అనేది కేవలం విద్యను అందించే ప్రదేశం మాత్రమే కాదు; జీవితానికి పునాదులు వేసే పవిత్రమైన విద్యాలయం. అక్కడ నేర్చుకున్న పాఠాలు, గురువులు అందించిన విలువలు, మిత్రులతో ఏర్పడిన అనుబంధాలు జీవితాంతం మనతోనే ఉంటాయి. పూర్వ విద్యార్థులు తమ పాఠశాల అభివృద్ధికి ఆర్థికంగా, సామాజికంగా సహకరించడం ద్వారా ప్రస్తుత విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణాన్ని కల్పించవచ్చు. వీరనారాయణ రెడ్డి గతంలో అందించిన రూ.30,000 విరాళం ఈ దిశగా అభినందనీయమైన సహకారం. ssc 1973--74 బ్యాచ్ పూర్వ విద్యార్థుల సమ్మేళనం స్నేహం, గురుభక్తి, కృతజ్ఞత, దాతృత్వం, సామాజిక బాధ్యతలకు ప్రతీకగా నిలిచింది. పాఠశాల అభివృద్ధికి సహకరించిన వీరనారాయణ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులందరికీ పాఠశాల తరపున హృదయపూర్వక అభినందనలు. మనకు విద్యనిచ్చిన పాఠశాలను గుర్తుంచుకోవడం కృతజ్ఞత.. దాని అభివృద్ధికి తోడ్పడటం నిజమైన గురుదక్షిణ.. మన సేవలను గుర్తించిన విద్యాలయం నుంచి గౌరవం పొందడం జీవితంలో మధురమైన అనుభూతి!" జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సింహాద్రిపురం విద్యార్థుల భవిష్యత్తు కోసం.. పాఠశాల ప్రగతి కోసం.. పూర్వ విద్యార్థుల సహకారంతో ముందడుగు!

స్థానిక సంస్థల ఎన్నికలకు పటిష్టమైన ప్రణాళికతో ముందుకు సాగాలి

-సమస్యాత్మక వ్యక్తుల కదలికలను నిరంతరం పర్యవేక్షించాలి.
-పోలీస్ అధికారి డి.ఎన్.పి మురళి నాయక్ దిశా నిర్దేశం

పులివెందుల కదలించే వార్త అక్టోబర్ 13

స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా, ఎలాంటి ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు పులివెందుల నియోజకవర్గం పోలీసు అధికారులు పటిష్టమైన ప్రణాళికతో పనిచేయాలని డి.ఎన్.పి మురళి నాయక్ ఆదేశించారు. ఈ సందర్భంగా డిఎస్పి మురళి నాయక్ మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక ప్రాంతాలు, సున్నితమైన పోలింగ్ కేంద్రాలను ముందుగానే గుర్తించి ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. గతంలో ఎన్నికల సమయంలో ఘర్షణలకు పాల్పడిన వ్యక్తులు, రౌడీషీటర్లు, అనుమానిత వ్యక్తులపై నిరంతర నిఘా ఉంచి నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రామాలలో విస్తృతంగా పర్యటిస్తూ గ్రామసభలు, కార్డన్ అండ్ సర్చ్, పల్లె నిద్ర కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. పదే పదే నేరాలకు పాల్పడే వారిని నియోజకవర్గ బహిష్కరణ, పి.డి యాక్ట్ అమలు చేయాలని, బైండోవర్ చర్యలు, ముందస్తు అరెస్టులు/చట్టవరమైన చర్యలు అవసరమైన సందర్భాల్లో చేపట్టాలి. అక్రమ మద్యం, నగదు, ఇతర ప్రలోభాల పంపిణీపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి. సమస్యాత్మక వ్యక్తుల కదలికలను నిరంతరం పర్యవేక్షించాలి. గ్రామాలు, పట్టణాల్లో రూట్ మార్చ్‌లు, ఫ్లాగ్ మార్చ్‌లు, విస్తృత పెట్రోలింగ్ నిర్వహించాలి.డ్రోన్ కెమెరాలతో నిఘా కొనసాగించాలని డీఎస్పీ మురళి నాయక్ ఆదేశించారు.



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా వర్చువల్‌గా ప్రారంభమైన తుడా రోడ్డు పనులు

-క్షేత్రస్థాయిలో ఐతేపల్లి రంగంపేట రోడ్డు పనులకు ప్రత్యేక పూజలు, శిలాఫలకం ఆవిష్కరణ

చంద్రగిరి కదిలించే వార్త 13 అక్టోబర్

గ్రామీణ ప్రాంతాల సమగ్ర రూపురేఖలు మార్చడమే లక్ష్యం రవాణా సౌకర్యాల మెరుగుదలే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం: తుడా చైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి వైస్ చైర్మన్ ఆర్ గోవింద రావు చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిన్న పలు అభివృద్ధి కార్యక్రమాలను వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించిన నేపథ్యంలో, తుడా పరిధిలోని చంద్రగిరి నియోజకవర్గంలో రోడ్డు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి ప్రారంభోత్సవం అనంతరం, క్షేత్రస్థాయిలో ఐతేపల్లి నుండి రంగంపేట వరకు చేపట్టనున్న నూతన రహదారి విస్తరణ, అభివృద్ధి పనులకు తుడా చైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి వైస్ ఛైర్మన్ ఆర్ గోవింద రావు చంద్రగిరి శాసనసభ్యులు పులివర్తి నాని సంయుక్తంగా భూమిపూజ నిర్వహించి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తుడా ఛైర్మన్ డా డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గ్రామీణ రహదారుల అనుసంధానానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. నిన్న ముఖ్యమంత్రి గారి చేతుల మీదుగా వర్చువల్ గా ప్రారంభమైన పనులను నేడు క్షేత్రస్థాయిలో పూజా కార్యక్రమాలతో ప్రారంభిస్తున్నామన్నారు. ఐతేపల్లి -- రంగంపేట మార్గంలో రాకపోకలు సాగించే ప్రయాణికులు, రైతులు, విద్యార్థులు





ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ఈ రహదారి నిర్మాణాన్ని తక్షణమే చేపట్టామన్నారు. నాణ్యతతో కూడిన పనులను సకాలంలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తెస్తాం అని ఆయన తెలిపారు. చంద్రగిరి శాసన సభ్యులు పులివర్తి నాని మాట్లాడుతూతుడా పరిధిలోని ప్రతి ప్రాంతాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తున్నామని, ఐతేపల్లి – రంగంపేట రోడ్డు పనులకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా ఈ పనులకు శ్రీకారం చుట్టడం సంతోషకరమని అన్నారు. గ్రామీణ ప్రాంతానికి అత్యంత కీలకమైన రహదారిని మంజూరు చేసి పనులు ప్రారంభించినందుకు గ్రామస్తులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి, ఎమ్మెల్యే పులివర్తి నానికి, తుడా చైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తుడా వైస్ చైర్మన్ ఆర్. గోవిందరావు మాట్లాడుతూతుడా ఆధ్వర్యంలో మంజూరైన రహదారి పనులను అత్యున్నత ప్రమాణాలతో, నిర్దేశిత గడువులోగా పూర్తి చేయడమే లక్ష్యంగా అధికారులు పని చేస్తున్నారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు అందిస్తున్న సహకారం అభినంద నీయమని, క్షేత్రస్థాయిలో పనులను నిరంతరం పర్యవేక్షిస్తూ ప్రయాణికులకు త్వరలోనే మెరుగైన రహదారి సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో తుడా అధికారులు, చంద్రగిరి మండల కూటమి ప్రజాప్రతినిధులు, మండల నాయకులు,స్థానిక ప్రజలు, రైతులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

శెట్టిపల్లిలో మారనున్న రూపురేఖలు: 100 అడుగుల రోడ్డు పనుల వేగం పురూ

-సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆన్‌లైన్ శ్రీకారం... మరుసటి రోజే రంగంలోకి తుడా

తిరుపతి రూరల్ కదిలించే వార్త 13 అక్టోబర్

క్షేత్రస్థాయిలో కొబ్బరికాయ కొట్టి పనులు మొదలుపెట్టిన తుడా చైర్మన్ డా. డాలర్స్ దివాకర్ రెడ్డి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గారు, పార్లమెంట్ అధ్యక్షులు పనబాక లక్ష్మి గ్రేటర్ తిరుపతి దిశగా శెట్టిపల్లి పరిసరాలు సరికొత్త రూపు సంతరించుకోబోతున్నాయి. పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీని అధిగమించడంతో పాటు, నగర విస్తరణకు వెన్నుదన్నుగా నిలిచేలా శెట్టిపల్లి పరిధిలో 100 అడుగులు రహదారి నిర్మాణ పనులు పట్టాలెక్కాయి. నిన్ననే గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు వర్చువల్ విధానం ద్వారా ఈ పనులకు పచ్చజెండా ఊపగా, ఆలస్యం చేయకుండా మరుసటి రోజే క్షేత్రస్థాయిలో భూమి పూజ పనులు చేశారు. శెట్టిపల్లి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తుడా చైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి స్థానిక శాసనసభ్యులు ఆరణి శ్రీనివాసులు





తుడా వైస్ చైర్మన్ ఆర్. గోవిందరావు తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి సంయుక్తంగా భూమిపూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. తిరుపతిని ప్రపంచ స్థాయి మౌలిక వసతులతో తీర్చిదిద్దడమే సీఎం చంద్రబాబు గారి సంకల్పం అని తెలిపారు. భక్తులకు, స్థానికులకు ట్రాఫిక్ చిక్కులు తప్పడమే కాకుండా రియల్ ఎస్టేట్, వాణిజ్య రంగాల్లో ఊహించని అభివృద్ధి కనిపిస్తుంది. శంకుస్థాపనలతో కాలయాపన చేయకుండా, చెప్పిన సమయానికి రోడ్లను ప్రజలకు అంకితం చేసేలా నిరంతరం పర్యవేక్షిస్తాం" అని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ కార్పొరేషన్ అధ్యక్షుడు నరసింహ యాదవ్ తిరుపతి ఇంచార్జి జేబీ శ్రీనివాస్ గారు, వివిధ కార్పొరేషన్ చైర్మన్లు,కూటమి ముఖ్య నేతలు, స్థానిక ప్రజాప్రతినిధులు, తుడా అధికారులు,శెట్టిపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు.

గొప్ప మహిమగల క్షేత్రం పులివెందుల శ్రీ రంగనాథ ఆలయం

-కేరళ ప్రముఖ సిద్ధాశీతి, దైవజ్ఞులు డిఎస్ మహేంద్ర కుమార్

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 13

పులివెందులలోనీ శ్రీ రంగనాథ క్షేత్రము పురాణం ప్రసిద్ధి చెందినదని, ఎంతో మహిమాన్వితమైనదని, తమిళనాడులోని శ్రీరంగం, కర్ణాటకలోని శ్రీరంగపట్నం వంటి క్షేత్రాల సరసన ఈ ఆలయం చేరుతుందని కేరళకు చెందిన ప్రముఖ సిద్ధాంతి, దైవజ్ఞులు డిఎస్ మహేంద్ర కుమార్ పేర్కొన్నారు. పులివెందులలో మంగళవారం ఆయన మీడియా ప్రతినిధులతో ప్రత్యేకంగా మాట్లాడారు. ఈ సందర్భంగా మహేంద్ర కుమార్ మాట్లాడుతూ పులివెందులలో వెలసిన శ్రీ రంగనాథ స్వామి క్షేత్రంలో అష్ట మంగళ కార్యక్రమం, దైవ ప్రశ్న పూజా కార్యక్రమాల నిర్వహణకు కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురం నుంచి రావడం జరిగిందన్నారు. పులివెందులకు చెందిన ఎమ్మెల్సీ భూమీరెడ్డి రాంగోపాల్ రెడ్డి ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమాలకు తన బృందంతో కలిసి వచ్చామన్నారు. పులివెందులలో ఉన్నటువంటి శ్రీ రంగనాథ స్వామి క్షేత్రం వేల సంవత్సరాల నుంచి కొలువుతీరిందని తమ పూజా కార్యక్రమాల్లో కనుగొన్నామన్నారు. ఇక్కడ ఈ క్షేత్రంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం కూడా ఒకప్పుడు ఉండేదని ఆయన వెల్లడించారు . శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం శ్రీరంగ నాథ ఆలయంతో సమానంగా పూజలు అందుకునేదన్నారు. ఇక్కడ జరిగిన తవ్వకాలలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి విగ్రహం బయటపడిందని వెల్లడించారు. అంతేకాక ఈ ఆలయం చరిత్ర ఎంతో గొప్పదని విజయనగర సామ్రాజ్య కాలం నుండి ఇది ఎంతో వైభవంగా నడిచింది అన్నారు. అంతకు మునుపు కూడా ఎంతో మహిమాన్విత ఆలయంగా ప్రసిద్ధి చెందినదని అన్నారు. ముఖ్యంగా విజయనగర సామ్రాజ్యానికి చెందిన శ్రీకృష్ణదేవరాయల చక్రవర్తి హయాంలో ఈ ఆలయానికి ఎంతో అనుబంధం ఉండేది అన్నారు. ఈ ఆలయం ఇక్కడ కొలువు తీరడం వల్ల ఈ ప్రాంతం ఎంతో శక్తివంతమైనది అన్నారు. ఈ ఆలయం చాలా శక్తివంతమైనదని ఇక్కడ పూజలు నిర్వహిస్తున్న వారికి , కోరిన సంకల్పం మేరకు అనేక శుభాలు దొరుకుతాయని పేర్కొన్నారు .సైనిక పటాలశీ కూడా సమీపంలో ఉండేది అన్నారు. గతంలో ఈ ఆలయం ఎంతో ఉన్నతంగా భారతదేశంలోని తిరుచిలో గల శ్రీరంగం, కర్ణాటక రాష్ట్రంలోని శ్రీరంగ పట్టణం ఆలయాల వలె ఇది ఎంతో శక్తివంతమైనది, ఉజ్వలవంతంగా ప్రకాశించిందన్నారు. ఈ ఆలయం ఒక ఆధ్యాత్మిక క్షేత్రంగా వెలిగిందన్నారు. ప్రస్తుతం పులివెందుల ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామగోపాల్ రెడ్డి ఆహ్వానం మేరకు ఇక్కడికి వచ్చి అష్ట మంగళ కార్యక్రమం, దైవ ప్రశ్న పూజా కార్యక్రమాలను నిర్వహించి అనేక విషయాలను తెలుసు పోవడం జరిగింది అన్నారు. ఈ ఆలయంలో భూత భవిష్యత్తు వర్తమానం కాలాలలో జరిగిన వివిధ ప్రముఖ సంఘటనలను రాసి చక్రం ద్వారా తెలుసుకున్నామన్నారు. ఈ ఆలయంలో ఉన్నటువంటి అడ్డంకులు, సమస్యలు తొలగించేందుకు తాము అధ్యయనం చేశామని వాటికి సరైన పరిహారం తెలియజేస్తామని ఆయన వెల్లడించారు.ఈ కార్యక్రమానికి తమకు సహకరించిన ఎమ్మెల్సీ భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి తో పాటు ఆలయ ప్రముఖులు ,ప్రజలకు ధన్యవాదాలు తెలియజేశారు.

-సిద్ధాంతి మహేంద్ర కుమార్కు సన్మానం.

పులివెందుల శ్రీ రంగనాథ స్వామి క్షేత్రంలో అష్టమంగళ, దైవ



ప్రశ్న కార్యక్రమాలు నిర్వహించిన సిద్ధాంతి డిఎస్ మహేంద్ర కుమార్ కు పులివెందుల కు చెందిన ఆర్యవైశ్య నాయకులు, దినేష్ మెడికల్స్ అధినేత మేదం దినేష్ కుమార్, ఈవో రమణ, శ్రీ రంగనాథ ట్రస్ట్ సీఈవో, సీనియర్ జర్నలిస్టు అల్లం రంగనాయకులు రాయల్, చల్లా వంశీయులకు, శ్రీ చైతన్య విద్యా సంస్థల అధినేత ఆరవేటి నారాయణరెడ్డి తదితరులు ఘనంగా సన్మానించారు. సన్మానించారు. ఈ సందర్భంగా వారికి శ్రీ వెంకటేశ్వర స్వామి ప్రసాదాన్ని అందజేశారు.

రాజ్యాంగ సంస్థలను దూషించడం ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం

-కాంగ్రెస్‌కు దిశానిర్దేశం లేదు.. ప్రజా సమస్యలపై దృష్టి సారించాలి

-భాజపా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్

వేంపల్లె, అక్టోబరు 13 (కదిలించే వార్త):

రాజ్యాంగ సంస్థలపై నిరాధార ఆరోపణలు చేయడం, వాటి ప్రతిష్ఠను దెబ్బతీసేలా వ్యాఖ్యానించడం ప్రజాస్వామ్య వ్యవస్థపై ప్రజలకు ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రమాదం ఉందని భాజపా జిల్లా అధికార ప్రతినిధి గాలి హరిప్రసాద్ అన్నారు. మంగళవారం వేంపల్లెలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీకి స్పష్టమైన రాజకీయ దిశానిర్దేశం లేదని విమర్శించారు.భారత రాజ్యాంగం దేశ ప్రజాస్వామ్యానికి పునాది అని, ఎన్నికల సంఘం, న్యాయవ్యవస్థతో పాటు ఇతర రాజ్యాంగబద్ధ సంస్థలు తమ పరిధిలో స్వతంత్రంగా పనిచేస్తూ ప్రజాస్వామ్య వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నాయని పేర్కొన్నారు. ఆయా సంస్థల నిర్ణయాలపై అభ్యంతరాలు ఉంటే చట్టబద్ధమైన మార్గాల్లో ప్రశ్నించాలని, ఆధారాలతో విమర్శించాలని సూచించారు. రాజకీయ ప్రయోజనాల కోసం స్వతంత్ర సంస్థల విశ్వసనీయతను ప్రశ్నించడం సరైన పద్ధతి



కాదన్నారు.కాంగ్రెస్ పార్టీ తన రాజకీయ వైఖరిని స్పష్టం చేసుకోవాల్సిన అవసరం ఉందని హరిప్రసాద్ అన్నారు. నిరుద్యోగం, రైతుల సంక్షేమం, అభివృద్ధి, విద్య, వైద్యం వంటి ప్రజా సమస్యలపై నిర్మాణాత్మక చర్చ జరగాలని అభిప్రాయపడ్డారు. రాజకీయ చర్చ రాజ్యాంగ సంస్థలపై ఆరోపణలకే పరిమితమైతే ప్రజలకు ఒరిగే ప్రయోజనం ఏమిటని ప్రశ్నించారు.ప్రభుత్వ విధానాలను ప్రశ్నించడం ప్రతిపక్షాల బాధ్యతేనని, అయితే చేసే ప్రతి ఆరోపణకు వాస్తవాలు, తగిన ఆధారాలు ఉండాలని స్పష్టం చేశారు. రాజకీయ విభేదాలను వ్యక్తం చేసే సమయంలో రాజ్యాంగ వ్యవస్థల గౌరవానికి భంగం కలగకుండా వ్యవహరించాలని సూచించారు.ప్రజాస్వామ్యంలో విమర్శలకు స్థానం ఉన్నప్పటికీ బాధ్యతాయుతమైన విమర్శలకే విలువ ఉంటుందని అన్నారు. రాజ్యాంగ సంస్థల గౌరవాన్ని కాపాడటం ఏ ఒక్క పార్టీ బాధ్యత మాత్రమే కాదని, ప్రతి రాజకీయ పార్టీ, ప్రజాప్రతినిధి, పౌరుడి బాధ్యత అని గాలి హరిప్రసాద్ పేర్కొన్నారు.

వేంపల్లి రైతు బజార్‌లో ఉల్లి, సన్నబియ్యం ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలి

-సామాన్యులకు అందుబాటు ధరల్లో నిత్యావసర సరుకులు

oఅందించాలి: డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి

వేంపల్లె అక్టోబరు 13 (కదిలించే వార్త):

వేంపల్లి రైతు బజార్‌లో ఉల్లి, సన్నబియ్యం విక్రయాలకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి సామాన్య ప్రజలకు అందుబాటు ధరల్లో సరుకులు అందించాలని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.మంగళవారం వేంపల్లెలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బహిరంగ మార్కెట్‌లో సన్నబియ్యం, ఉల్లిపాయల ధరలు గత కొంతకాలంగా గణనీయంగా పెరిగాయని, దీంతో సామాన్య కుటుంబాల వంటింటి బడ్జెట్‌పై తీవ్ర భారం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. సన్నబియ్యం ధర సుమారు 25 శాతం పెరిగి, కిలో ధర రూ.85కు చేరిందన్నారు.పెరుగుతున్న ధరల నుంచి ప్రజలకు ఉపశమనం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రైతు బజార్ల ద్వారా సబ్సిడీ ధరలకు బీపీటీ సన్నబియ్యాన్ని కిలో రూ.49కు విక్రయించడం హర్షణీయమన్నారు. అదేవిధంగా బహిరంగ మార్కెట్‌లో కిలో ఉల్లి ధర రూ.55 నుంచి రూ.70 వరకు ఉండగా, రైతు బజార్ల ద్వారా కిలో రూ.35కే ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు.అయితే వేంపల్లి రైతు బజార్‌లో ఇప్పటివరకు సన్నబియ్యం, ఉల్లిపాయల



విక్రయాలకు ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయకపోవడం వల్ల స్థానిక ప్రజలకు ప్రభుత్వ రాయితీ ధరల ప్రయోజనం అందడం లేదన్నారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేయాలని, పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలతో ఇబ్బందులు పడుతున్న సామాన్య ప్రజలకు ఉపశమనం కల్పించాలని తులసిరెడ్డి విజ్ఞప్తి చేశారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సింగం రామకృష్ణారెడ్డి, కడప జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం, పులివెందుల నియోజకవర్గ సమన్వయకర్త ధ్రువ కుమార్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి అమర్‌నాథ్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉత్తన్న తదితరులు పాల్గొన్నారు.

రాజ ముద్రతో రైతులకు పాసుపుస్తకాలు

-50 సంవత్సరాల నిరీక్షణకు నేడు తెర

-మీ భూమి -- మీ హక్కు

-పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన ఎచ్చర్ల ఎంఎల్ఏ ఎన్ ఈ ఆర్

అక్టోబరు 13 (కదిలించే వార్త):

రణస్థలం మండలం, లంకపేట గ్రామంలో నారాయణవట్టం రెవెన్యూ గ్రామ పరిధిలో రీసర్వే ప్రక్రియను పూర్తి చేసి, అర్హులైన రైతులకు నూతన పట్టాదారు పాస్‌పుస్తకాలను గౌరవ ఎచ్చెర్ల శాసనసభ్యులు శ్రీ నడుకుదిటి ఈశ్వరరావు గారు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 50 సంవత్సరాలుగా సరైన రెవెన్యూ రికార్డులు లేక, పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందలేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు రీసర్వే నిర్వహించి, రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలు మంజూరు



చేయిస్తానని ఇచ్చిన హామీ కూటమి ప్రభుత్వం నేరవేర్చటం ఎంతో ఆనందంగా ఉందని ఎచ్చర్ల శాసన సభ్యులు గౌరవ శ్రీ నడుకుదిటి ఈశ్వరరావు అన్నారు. సర్వే ప్రక్రియను పూర్తి చేయించి రైతులకు స్వయంగా పాస్‌పుస్తకాలను ఆయన పంపిణీ చేశారు. ఈ



కార్యక్రమంలో ఎచ్చెర్ల నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి శ్రీ లంక శ్యామలరావు, స్థానిక యువ నాయకులు లంక ప్రభాకరరావు, ఇతర ప్రజాప్రతినిధులు, మండల తహసీల్దార్, కిరణ్ కుమార్ ఉప తహసీల్దార్ ఇతర రెవెన్యూ సిబ్బంది మరియు రైతులు పాల్గొన్నారు.

రాజరాజేశ్వరి దేవీ అలంకారం లో అమ్మవారు

కమలాపురం కదిలించే వార్త అక్టోబర్ 13

నగర పంచాయతీ పరిధిలోని అమ్మవారిశాలలో వెలసిన శ్రీ మత్మన్యకాపరమేశ్వరీదేవీ శరన్నవరాత్రి మహోత్సావాలను ఈ నెల 11వ తేదీ నుంచి 21వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కామిశెట్టి వెంకట రమణయ్య, కోశాధికారి మాలేపాటి మల్లికార్జున తెలిపారు. మంగళవారం మూడవరోజు రాజరాజేశ్వరి దేవీ అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమం ఆలయ పూజారులు భక్తులకు తీర్థప్రసాదాలు వంపిణీ చేశారు అదేవిధంగా 14న మధుర మీనాక్షిదేవి, 15న అన్నపూర్ణదేవి అలంకారం(తోటోత్సవం), 16న సరస్వతిదేవి(బిందె సేవ) అలంకారం, 17న వెంకట లక్ష్మీదేవి, 18న దుర్గా దేవి (మహిశాసురమర్ధిని) అలంకారం, 19న కనక మహాలక్ష్మీ అలంకారం (హోమాలు), 20న విజయలక్ష్మీ దేవి (గ్రామోత్సవం) అలంకారంలో దర్శనమిస్తారని వివరించారు. 21 వ తేదీన పాన్పు సేవ (వసంతోత్సవం) అలంకారంలో కన్యకా పరమేశ్వరీ దేవి దర్శనమిస్తారని తెలిపారు. అలాగే మహిళా మండలి ఆధ్వర్యంలో పట్టణంలో వెలసిన అమ్మవారి శాలలో దేవీ శరన్నవవ రాత్రుల ఉత్సవాల్లో భాగంగా ప్రతిరోజు ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు నిర్వహిస్తారని అదేవిధంగా ప్రతిరోజు అమ్మవారి శాలలో రా తీసి మహిళలకు బహుమతులు పంపించేస్తారని వారు తెలిపారు



ఘనంగా టీడీపీ మైనార్టీ నాయకుడు అమీర్ బాబు జన్మదిన వేడుకలు

-కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, కార్యకర్తలు

కడప అక్టోబర్ 13 కదిలించే వార్త

టీడీపీ మైనార్టీ నాయకుడు అమీర్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని పంచుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆకాంక్షించారు. మైనార్టీల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు అలంకాన్ పల్లి లక్ష్మీరెడ్డి, ఆమూరి బాలదాసు, కొండ సుబ్బయ్య, నాసర్ అలీ, రెహమాన్, జయ శేఖర్, దస్తగిరి, కొమ్మలపాటి సుబ్బరాయుడు, మైనార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.



శ్రీకాళహస్తి నియోజకవర్గంలో తుడా ఆధ్వర్యంలో రహదారుల నిర్మాణ పనులకు ఘనంగా భూమిపూజ



శ్రీకాళహస్తి కదిలించే వార్త 13 అక్టోబర్

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా వర్చువల్ ప్రారంభం.. నేడు ప్రత్యక్షంగా పనులకు శ్రీకారం హాజరైన తుడా చైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తుడా వైస్ చైర్మన్ ఆర్. గోవిందరావు శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలో మౌలిక వసతుల కల్పన, రహదారుల అభివృద్ధి లక్ష్యంగా తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మంజూరైన నూతన రహదారుల నిర్మాణ పనులకు భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నిన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ అభివృద్ధి పనులకు వర్చువల్ విధానం ద్వారా శ్రీకారం చుట్టగా,నేడు క్షేత్రస్థాయిలో తుడా చైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి తుడా వైస్ చైర్మన్ ఆర్. గోవిందరావు గారు,శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి సంయుక్తంగా పాల్గొని శిలాఫలకాన్ని ఆవిష్కరించి, ప్రత్యేక పూజలు నిర్వహించి పనులను ప్రారంభించారు. తుడా చైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూతుడా పరిధిలోని అన్ని నియోజకవర్గాల సమాన అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి దూరదృష్టికి అనుగుణంగాప్రజా అవసరాలను గుర్తించి శ్రీకాళహస్తి ప్రాంతానికి రోడ్ల నిర్మాణ పనులను వేగవంతం చేశామని తెలిపారు. ప్రజాధనం సద్వినియోగం అయ్యేలా, ప్రజలకు దీర్ఘకాలిక ప్రయోజనం చేకూరేలా పనుల నాణ్యతలో ఎక్కడా రాజీ పడే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గ సర్వతోముఖాభివృద్ధే కూటమి ప్రభుత్వ ప్రధాన ధ్యేయమని పేర్కొన్నారు. ప్రజా రవాణా సౌలభ్యం కోసం, గ్రామీణ–పట్టణ ప్రాంతాల అనుసంధానం మెరుగుపరిచేందుకు నాణ్యమైన రోడ్ల నిర్మాణం అత్యంత ఆవశ్యకమని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి సహకారంతో తుడా నిధులతో నియోజకవర్గంలో రోడ్ల రూపురేఖలు మార్చనున్నామని, పనులను నిర్దిష్ట గడువులోగా నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. తుడా వైస్ చైర్మన్ ఆర్. గోవిందరావు మాట్లాడుతూరోడ్ల నిర్మాణ పనులను ఇంజనీరింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని, ఎక్కడా జాప్యం లేకుండా వేగంగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత కాంట్రాక్టర్లకు, అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, కూటమి నాయకులు, తుడా ఇంజనీరింగ్ విభాగం అధికారులు, సిబ్బంది మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో అందరూ కలిసి తెలుగుదేశం పార్టీకి సమన్వయంగా పనిచేయాలి ఎమ్మెల్యే డాక్టర్ వి.ఎం థామస్



చిత్తూరు రూరల్ కదిలించే వార్త 13 అక్టోబర్

గంగాధర్ నెల్లూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సమన్వయ సమావేశంలో అధ్యక్షత వహించి అందరూ కలిసికట్టుగా తెలుగుదేశం పార్టీకి పనిచేయాలని కష్టపడిన ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని లోకల్ బాడీ ఎలక్షన్లో అందరూ కలిసి పనిచేసి గ్రూపులు వద్దు తెలుగుదేశం పార్టీ ముద్దుఅనే నినాదంతో ఈరోజు గంగాధర్ నెల్లూరు నియోజకవర్గంలో ఉన్నటువంటి నాయకులను కార్యకర్తలు కూటమి నాయకులుకలసి ఏకధాటిగా ముందుకు సాగాలని నాయకులతో సమావేశమైన అందరూ కలిసిమెలిసి ముందుకు సాగాలనిగంగాధర్ నెల్లూరు శాసనసభ్యులుఎమ్మెల్యేమరియు ప్రభుత్వ విప్ డాక్టర్ వి ఎం థామస్

బి.సీ సోదరులారా మేలుకోండి

-బీసీలను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం

-వైసీపీ రాష్ట్ర నూరు భాషా సంఘం అధ్యక్షులు ఓ రసూల్

పులివెందుల రూరల్ కదిలించే వార్త అక్టోబర్ 13



రొటేషన్ పద్ధతిన బీసీలకు రావాల్సిన పదవులను ఓసీలకు కట్టబెట్టడం పట్ల బీసీ సోదరులు మేలుకోవాలని రాష్ట్ర వైకాపా నూర్ భాషా సంఘం అధ్యక్షులు ఓ రసూల్ పేర్కొన్నారు. 2021లో మైదుకూరు మరియు బద్వేలు మున్సిపాల్టీ చైర్మన్ గా ఓసి జనరల్ కు కేటాయించగా ఇప్పుడు కూటమి ప్రభుత్వం రొటేషన్ పద్ధతి పాటిస్తున్నాం అని చెప్పి ఇప్పుడు మరల బద్వేలు మరియు మైదుకూరు మున్సిపాలిటీకి చైర్మన్ ఓసి జనరల్ కు కేటాయించడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఈ రెండు మున్సిపాలిటీలకు రొటేషన్ పద్ధతిలో బీసీలకు రావలసివదవులు బీసీలకు అన్యాయం చేస్తున్న కూటమి ప్రభుత్వ తీరు పట్ల ఇప్పుడైనా బిసిలు మేలుకొని కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఓటు వేసి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్సార్ రాష్ట్ర నూర్ బాషా సంఘం అధ్యక్షులు ఓతూర్ రసూల్ వైస్సార్ జిల్లా ఆర్గనైజ్ సెక్రటరీ నూరుల్లా మరియు ఇతర బీసీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

పోలీసు సేవలు సమర్థవంతంగా అందించేందుకు పోలీసు శాఖ కృషి

-కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ హెల్ప్‌లైన్ నంబర్ 9490864264 ప్రారంభించిన జిల్లా ఎస్పీ





పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 13

ప్రజలకు పోలీసు సేవలను మరింత చేరువ చేయడంతో పాటు, శాంతిభద్రతల పరిరక్షణ, నేరాల నియంత్రణ మరియు ప్రజా సమస్యలపై తక్షణ స్పందన లక్ష్యంగా పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ హెల్ప్‌లైన్ నంబర్ 9490864264 ను జిల్లా ఎస్పీ షెల్కే నచికేత్ విశ్వనాథ్, ఐ.పి.ఎస్. క్యాంపు కార్యాలయంలో మంగళవారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజలు తమ సమస్యలను, అత్యవసర సమాచారాన్ని పోలీసులకు తెలియజేసేందుకు ఈ హెల్ప్‌లైన్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రజల నుంచి అందే ఫిర్యాదులు, సమాచారంపై తక్షణమే స్పందించి, అవసరమైన పోలీసు సహాయం అందించాలని సంబంధిత పోలీసు అధికారులకు మార్గ నిర్దేశనం చేసారు. ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యంగా సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ పోలీసు సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు జిల్లా పోలీసు శాఖ కృషి చేస్తోందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో పులివెందుల డి.ఎస్పీ బి. మురళి , పులివెందుల అర్బన్ సి.ఐ పురుషోత్తం రాజు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

డి.ఎస్.పి మురళి నాయక్ బిఎల్ఓలతో సమావేశం



పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 13

రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో వైఎస్ఆర్ కడప జిల్లా పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణ మరియు పారదర్శక ఓటింగ్ ప్రక్రియ కోసం పోలీస్ అధికారులు పోలీస్ యంత్రాంగం నిరంతరం చర్యలు చేపడుతోందని డి.ఎస్.పి మురళి నాయక్ పేర్కొన్నారు. మంగళవారం పులివెందుల అర్బన్ పోలీస్ స్టేషన్ నందు డిఎస్పి మురళి నాయక్ అధ్యక్షతన సీఐ పురుషోత్తం రాజు ఎస్సై ల ఆధ్వర్యంలో బిఎల్ఓలు లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక వివాదాల ఆధారంగా ఏయే పోలింగ్ కేంద్రాలు సమస్యాత్మక ప్రాంతాలుగా మారే అవకాశం ఉందో బిఎల్ఓలు ముందే గుర్తించాలని, స్థానికంగా అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులు శాంతిభద్రతలకు విఘాతం కలిగించే సమాచారాన్ని వెంటనే అర్బన్ పోలీసులకు నివేదించాలని, ఓటర్లను మద్యం, నగదు లేదా ఇతర బహుమతులతో ప్రలోభపెట్టేందుకు ఏవైనా ప్రయత్నాలు జరిగితే బిఎల్ఓలు నిఘా ఉంచి అధికారుల దృష్టికి తీసుకెళ్లాలి., ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పోలింగ్ కేంద్రాల సమీపంలో ప్రచారాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పలు సూచనలు సలహాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది బి ఎల్ వో లు తదితరులు పాల్గొన్నారు

వేంపల్లెలో అన్నపూర్ణాదేవిగా

భక్తులను కటాక్షించిన వాసవి మాత

-మూడో రోజు శరన్నవరాత్రి ఉత్సవాల్లో విశేష పూజలు.. ఆకట్టుకున్న జానపద నృత్యాలు



వేంపల్లె, అక్టోబరు 13 (కదిలించే వార్త):

వేంపల్లె పట్టణంలోని 122 ఏళ్ల చరిత్ర కలిగిన శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు మూడో రోజు మంగళవారం ఘనంగా కొనసాగాయి. ఈ సందర్భంగా వాసవి మాత అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చి కటాక్షించారు.ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో మంగళవాయిద్యాలు, వేద మంత్రోచ్చారణల నడుమ అమ్మవారికి పంచామృతాభిషేకం, నివేదన, మంత్రపుష్పం, మహామంగళ హారతి తదితర విశేష పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తి వాసవి మాత సాయంత్రం అంబాభవాని దేవిగా, రాత్రి అన్నపూర్ణాదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.శ్రీ వాసవి కల్యాణ మండపం ఆవరణలో ఏర్పాటు చేసిన 'రేలా రే రేలా' కార్యక్రమంలో ప్రదర్శించిన జానపద నృత్యాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఉత్సవాల్లో భక్తులు, పట్టణ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, పాలకవర్గ సభ్యులు, ఉత్సవ కమిటీ సభ్యులతో పాటు ఆర్యవైశ్య యువజన సంఘం, శ్రీ వాసవి కల్యాణ మండపం, అవోపా, మండల ఆర్యవైశ్య సంఘం, ఆర్యవైశ్య మహిళా మండలి, అవోపా మహిళా విభాగం ప్రతినిధులు పాల్గొన్నారు.

నందీశ్వరాలయంలో శ్రీ గౌరీ దేవి అలంకారంలో అమ్మవారి దర్శనం



వేంపల్లె అక్టోబరు 13 (కదిలించే వార్త):

వేంపల్లె మండలం నందివల్లి గ్రామంలోని శ్రీ నందీశ్వరాలయంలో శ్రీ దేవీ నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీ గౌరీ దేవి అలంకారంలో అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.సకల సౌభాగ్యాలను ప్రసాదించే శ్రీ గౌరీ దేవి అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు ఆసక్తి చూపుతున్నారు. అమ్మవారిని భక్తితో కొలిస్తే సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలుగుతాయని భక్తుల విశ్వాసం.అమ్మవారి అనుగ్రహంతో ప్రతి కుటుంబం సుఖసంతోషాలతో వర్ధిల్లాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సిరిసంపదలు కలగాలని భక్తులు ప్రార్థించారు. ఆలయంలో నవరాత్రి వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగుతున్నాయి.

గ్రామాల్లో మొక్కజొన్న పంట పై ప్రయోగాలు





కదిలించే వార్త:- రణస్థలం అక్టోబర్ - 13,

వేల్పురాయి, తెప్పలవలస గ్రామాల్లో వ్యవసాయ శాఖ అధికారులు మొక్కజొన్న పంట కోత ప్రయోగాలు చేపట్టారు. రణస్థలం మండలంలోని వేల్పురాయి, తెప్పలవలస గ్రామాల్లో ఈ రోజు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో మొక్కజొన్న పంట కోత ప్రయోగాలు నిర్వహించారు. పంటల దిగుబడిని శాస్త్రీయంగా అంచనా వేయడం, ఎకరాకు సగటు దిగుబడిని నిర్ధారించడం, పంటల బీమా పథకం అమలుకు అవసరమైన దిగుబడి గణాంకాలను సేకరించడం వంటి ప్రయోగాలు చేశారు. ఎంపిక చేసిన పంట పొలాల్లో నిర్దేశిత విస్తీర్ణంలో మొక్కజొన్న పంటను కోసి, కండెలు వేరు చేసి, తూకం వేసి దిగుబడి వివరాలను నమోదు చేశారు. ఈ ప్రయోగాల ద్వారా సేకరించిన గణాంకాలు పంటల బీమా పథకం కింద దిగుబడి అంచనాలకు, సంబంధిత నిబంధనల ప్రకారం బీమా పరిహారం నిర్ణయించే ప్రక్రియకు ఉపయోగపడతాయన్నారు పంట కోత ప్రయోగాలను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం శాస్త్రీయంగా నిర్వహించడం ద్వారా పారదర్శకమైన దిగుబడి గణాంకాలను సేకరించవచ్చని అధికారులు తెలిపారు. వంటల బీమా పథకం అమలులో ఈ ప్రయోగాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైకుంఠరావు, సీనియర్ స్టాటిస్టికల్ ఆఫీసర్ వైకుంఠరావు విశాఖపట్నం, ఫీల్డ్ ఆపరేషన్స్ డివిజన్, విజయ్ భాస్కరరావు, మండల అగ్రికల్చర్ అధికారి నాగరాజు, అసిస్టెంట్ స్టాటిస్టికల్ ఆఫీసర్, రణస్థలం (ఇన్‌చార్జి);ఎ. రాజశేఖర్, వ్యవసాయ విస్తరణ అధికారి ప్రశాంత్, గ్రామ వ్యవసాయ సహాయకుడు స్థానిక రైతులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు



మైనర్ల డ్రైవింగ్, ప్రమాదకర వాహన చోదకంపై ఎస్ఐ చంద్రశేఖర్ హెచ్చరిక

వేంపల్లె అక్టోబరు 13 (కదిలించే వార్త):

వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని వేంపల్లె ఎస్ఐ చంద్రశేఖర్ హెచ్చరించారు. మంగళవారం పట్టణంలోని నాలుగు రోడ్ల కూడలి వద్ద పోలీసులు ప్రత్యేక వాహన తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులకు ఈ-చలాన్లు విధించడంతో పాటు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, వాహనాలకు చెల్లుబాటు అయ్యే ఇన్సూరెన్స్ ధ్రువపత్రాలు కలిగి ఉండాలని ఎస్ఐ సూచించారు.మైనర్లు వాహనాలు నడపడం ప్రమాదకరమని, తల్లిదండ్రులు వారికి వాహనాలు ఇవ్వకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. అతివేగం, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. డ్రైవింగ్ లైసెన్స్, వాహనానికి సంబంధించిన ధ్రువపత్రాలను తప్పనిసరిగా వెంట ఉంచుకోవాలని సూచించారు.ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ బాధ్యతాయుతంగా వాహనాలు నడపాలని, రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులకు సహకరించాలని ఎస్ఐ చంద్రశేఖర్ కోరారు.

వైభవంగా దసరా మహోత్సవాలు

-భక్తి భావంతో భక్తజన పరవశం

-అర్ధనారీశ్వర అలంకారంలో వాసవి అమ్మవారు

పులివెందుల కదిలించే వార్త అక్టోబర్ 13

పులివెందుల పట్టణ పరిధిలో దసరా మహోత్సవాలు వైభవంగా నిర్వహిస్తుండగా భక్తి భావంతో పరవశం పొందుతున్నారు. దసరా ఉత్సవాలలో భాగంగా ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం అమ్మవారి శాలలో మూడవరోజు రోజు ఆలయ ప్రధాన అర్చకులు నవీన్ శర్మ మరియు ఓలమయ్య ఆధ్వర్యంలో, ఆర్యవైశ్య సంఘ అధ్యక్షుడు శ్రీనివాసులు మరియు ఉభయదారుల పర్యవేక్షణలో ఉదయం అభిషేకం మహా మంగళహారతి అనంతరం ఉభేదారులచే ధన్వంతరి హోమం, రుద్ర హోమం, మహా నివేదన తదితర విశేష పూజలు కొనసాగాయి. అనంతరం సాయంకాల సమయాన వాసవి అమ్మవారు ప్రత్యేక వేదికలో అర్ధనారీశ్వర అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వగా భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకుని తమ ముక్కులను చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ వది రోజులు పాటు నిర్వహించే ఈ కార్యక్రమాలలో వాసవి అమ్మవారు వివిధ అలంకారంలో దర్శనమిచ్చునని కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని ఆశించారు. ఈ సందర్భంగా హాజరైనటువంటి భక్తజనానికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాటుచేసి అనంతరం తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘ సభ్యులు అనుబంధ సంఘాల సభ్యులు మరియు భక్తాదులు తదితరులు పాల్గొన్నారు.



చిన్నశేష వాహనంపై ద్వారకా శ్రీకృష్ణుడి అలంకారంలో శ్రీ మలయప్పస్వామి దివ్యదర్శనం



-గోవింద నామస్మరణలు. మంగళవాయిద్యాలు.. కోలాటాల

నడుమ వైభవంగా వాహనసేవ

తిరుపతి కదిలించే వార్త అక్టోబర్ 13

తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో రెండో రోజైన మంగళవారం ఉదయం శ్రీ మలయప్పస్వామివారు ఐదు తలల చిన్నశేష వాహనంపై ద్వారకా శ్రీకృష్ణుడి అలంకారంలో భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. సర్వాలంకార భూషితుడైన స్వామివారిని దర్శించుకుని భక్తులు భక్తిపారవశ్యంలో మునిగిపోయారు. ముందుగా గజాలు, అశ్వాలు నడుస్తుండగా, భక్తుల కోలాటాలు, మంగళవాయిద్యాలు, వివిధ కళాబృందాల ప్రదర్శనల నడుమ వాహనసేవ కన్నులపండువగా సాగింది. గోవింద నామస్మరణలతో తిరుమల మాడ వీధులు మార్మోగాయి. చిన్నశేష వాహనం -- కుటుంబ శ్రేయస్సుకు ప్రతీక వైష్ణవ సంప్రదాయంలో భగవంతుడిని 'శేషి'గా, ప్రపంచాన్ని 'శేషభూతం'గా భావిస్తారు. నాగరాజైన వాసుకిని ప్రతిబింబించే చిన్నశేష వాహనం ఈ శేషి భావాన్ని చాటిచెబుతుంది. చిన్నశేష వాహనంపై స్వామివారిని దర్శించుకోవడం వల్ల కుటుంబ శ్రేయస్సు కలుగుతుందని, కుండలినీ యోగసిద్ధి ఫలాలు లభిస్తాయని భక్తుల విశ్వాసం. రాత్రి హంస వాహనంపై స్వామివారు మంగళవారం రాత్రి 7 నుంచి 9 గంటల వరకు శ్రీ మలయప్పస్వామివారు హంస వాహనంపై భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఈ వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్ స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్ స్వామి, టీటీడీ ఈవో శ్రీ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో శ్రీ సీహెచ్ వెంకయ్య చౌదరి, పాలకమండలి సభ్యులు, సీవీఎస్వో శ్రీ కేవీ మురళీకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.



చిత్తూరు జిల్లా గంగాధర్ నెల్లూరు నియోజవర్గం ప్రభుత్వ విప్ మరియు శాసనసభ్యులు డా. వి.ఎం. థామస్ రేపటి కార్యక్రమాలు

చిత్తూరు రూరల్ కదిలించే వార్త 13 అక్టోబర్

గంగాధర్ నెల్లూరు నియోజవర్గం వెదురుకుప్పం మండలంలో రేపు ఉదయం 9:30 నిమిషాలకునూతనంగా నిర్మించబడిన తెలుగు దేశం పార్టీ కార్యాలయాన్ని ప్రారంభోత్సవం చేస్తారు ముఖ్య మంత్రి సహాయ నిధిలి (CMRF) ద్వారా గౌరవ ఎమ్మెల్యే మరియు ప్రభుత్వ వి ప్ డాక్టర్ వి.ఎం థామస్ గారి చేతుల మీదుగా 100 మందికి చెక్కుల పంపిణీ కార్యక్రమం ఉదయం 11.30 గంటలకు ఆరు మాకులపల్లి ఎస్ఆర్ పురం మండలం శ్రీ ఆరుమాను గంగమ్మగుడి దేవస్థానమునకు పట్టు వస్త్రాలు సమర్పణ (4) మధ్యాహ్నం 12 గంటలకు ఆరుమాకులపల్లి ఎస్.ఆర్ పురం మండలం కార్యక్రమం: ఆరుమాకులపల్లి గ్రా.ఎ.జ నందు ఆదానంగా 50 లక్షల వ్యయంతో నిర్మించిన డ్రీ.ఖభవనం ప్రారంభోత్సవం ఎధ్యాహ్నం2.30 గంటలకు రెడ్డె పల్లి బుక్కవట్నం పంచాయతీ గంగాధర్ నెల్లూరు మండలం నూత నంగా నిర్మించిన ఎ.ఎ.జ భవనం ప్రారంభోత్సవం కార్యక్రమం సాయంత్రం 3 గంటలకు రెడ్డె పల్లి బుక్కా వట్నం పంచాయతీ గంగాధర్ నెల్లూరు మండలం కార్యక్రమం: ప్రజా సమస్యల పరిష్కార వేదిక PGRS సాయంత్రం 6 గంటలకు ఆర్కే కళ్యాణ మండపం తిరుచానూరు ఫ్లా కార్పేటినగరం SI తేజస్విని వివాహ రిసెప్షన్ లో పాల్గొంటారు పై తెలిపిన కార్యక్రమాలకు నియోజక గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ కార్యకర్తలు మరియుకూటమి నాయకులు, కార్యకర్తలు సంబంధిత అధికారులు పాల్గొనవలసిందిగా మనవి



భక్తులకు చేసే వైద్య సేవే భగవంతునికి చేసే సేవ ఉపకులపతి డాక్టర్ జగదీష్

తిరుపతి కదిలించే వార్త అక్టోబర్ 13

శ్రీవారిమెట్టు ఫస్ట్ ఎయిడ్ కేంద్రాన్ని సందర్శించి వైద్య సేవలను పరిశీలించిన స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. గుడారు జగదీష్ తిరుమల తిరుపతి దేవస్థానముల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా తిరుమలకు కాలినడకన వచ్చే భక్తులకు తక్షణ వైద్య సహాయం అందించేందుకు స్విమ్స్ ఆధ్వర్యంలో శ్రీవారిమెట్టు వద్ద ఏర్పాటు చేసిన ఫస్ట్ ఎయిడ్ వైద్య కేంద్రాన్ని స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. గుడారు జగదీష్ మంగళవారం సందర్శించి, వైద్య సేవలను పరిశీలించారు. ఈ సందర్భంగా వైద్యులు, నర్సింగ్, పారామెడికల్ సిబ్బందితో మాట్లాడి, అందుబాటులో ఉన్న మందులు, అత్యవసర వైద్య పరికరాలు, వైద్య సేవల నిర్వహణపై సమీక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అప్రమత్తంగా ఉండాలని, అత్యవసర పరిస్థితుల్లో తక్షణమే స్పందించి సకాలంలో వైద్య సహాయం అందించాలని సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా స్విమ్స్ సంచాలకులు, ఉపకులపతి డా. గుడారు జగదీష్ మాట్లాడుతూ, "శ్రీవారి బ్రహ్మోత్సవాలకు లక్షలాది మంది భక్తులు ఎంతో భక్తిశ్రద్ధలతో, మొక్కుబడులతో కాలినడకన తిరుమలకు చేరుకుంటారు. సుదీర్ఘ ప్రయాణం, అలసట, రద్దీ కారణంగా భక్తులు ఎదుర్కొనే ఆరోగ్య సమస్యలను దృష్టిలో ఉంచుకుని, వారికి మార్గమధ్యంలోనే సత్వర వైద్య సహాయం అందించడం అత్యంత అవసరం. భక్తుల ప్రాణాలను కాపాడటం, వారి ఆరోగ్య భద్రతకు భరోసా కల్పించడం మా ప్రథమ కర్తవ్యం. భక్తులకు అందించే వైద్య సేవలను కేవలం విధి నిర్వహణగా కాకుండా, భగవంతునికి చేసే సేవగా స్విమ్స్ భావిస్తుంది. శ్రీవారి దర్శనం కోసం వచ్చే ప్రతి భక్తుడు ఆరోగ్యంగా, సురక్షితంగా తన గమ్యాన్ని చేరుకోవాలన్నదే మా సంకల్పం. ఈ పవిత్ర బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తులకు ప్రథమ చికిత్స కేంద్రాలను ద్వారా వైద్య సహాయం అందుబాటులో ఉండేలా అలిపిరి, శ్రీవారిమెట్టు మార్గాల్లో ఫస్ట్ ఎయిడ్ కేంద్రాలను ఏర్పాటు చేసి, అవసరమైన వైద్య సిబ్బంది, మందులు, అత్యవసర వైద్య పరికరాలను అందుబాటులో ఉంచాం. వైద్య సేవల్లో వేగం, అప్రమత్తత, మానవీయత ఎంతో కీలకం. ప్రతి భక్తుడి ఆరోగ్య సమస్యను సానుభూతితో గుర్తించి, అత్యవసర పరిస్థితుల్లో ఏమాత్రం ఆలస్యం చేయకుండా తగిన చికిత్స అందించాలి. అత్యవసరమైన వారికీ మెరుగైన వైద్యం అందేలా స్విమ్స్ కు తరలించే ఏర్పాట్లు కూడా సమర్థవంతంగా చేపట్టాం. భక్తుల ఆరోగ్య సంరక్షణలో ప్రతి వైద్య సిబ్బంది అంకితభావంతో, బాధ్యతాయుతంగా పనిచేయాలి. భక్తుల ఆరోగ్యమే మా ప్రాధాన్యత.. వారి భద్రతే మా బాధ్యత.. నిస్వార్థ వైద్య సేవే మా ధ్యేయం. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు ఆపన్నహస్తంగా నిలుస్తూ, వారు ఎలాంటి ఆరోగ్యపరమైన ఇబ్బందులు లేకుండా సురక్షితంగా స్వామివారిని దర్శించుకునేలా స్విమ్స్ నిరంతరం కృషి చేస్తుంది" అని డా. గుడారు జగదీష్ పేర్కొన్నారు. అక్టోబర్ 12 నుంచి 20వ తేదీ వరకు తొమ్మిది రోజుల పాటు అలిపిరి, శ్రీవారిమెట్టు ఫస్ట్ ఎయిడ్ కేంద్రాల్లో రెండు షిఫ్టుల్లో ఉదయం 6 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు వైద్య సేవలు అందిస్తున్నట్లు తెలిపారు. తృవసర పరిస్థితుల్లో తక్షణ వైద్యం ప్రథమ చికిత్స కేంద్రాల్లో ఆక్సిజన్ సదుపాయం, పడకలు, ఈసీజీ యంత్రాలు తదితర వైద్య పరికరాలను అందుబాటులో ఉంచారు. గుండెపోటు లక్షణాలు లేదా ఇతర అత్యవసర ఆరోగ్య సమస్యలు ఎదురైన భక్తులకు తక్షణ ప్రాథమిక చికిత్స అందించి, అవసరాన్ని బట్టి మెరుగైన వైద్యం కోసం స్విమ్స్ ఆసుపత్రికి తరలించేలా ఏర్పాట్లు చేశారు. రెండు అంబులెన్సులతో నిరంతర వైద్య సేవలు భక్తులకు వేగంగా వైద్యసహాయం అందించేందుకు రెండు అంబులెన్సులను సిద్ధంగా ఉంచారు. శ్రీవారిమెట్టు మార్గంలో ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు వైద్యసేవలు అందిస్తుండగా, అలివిరి మార్గంలో భక్తుల రద్దీకి అనుగుణంగా అదనపు సమయాల్లోనూ సేవలు అందించేలా ఏర్పాట్లు చేశారు. "భక్తులకు చేసే వైద్య సేవే భగవంతునికి చేసే సేవ. భక్తులు ఆరోగ్యపరమైన ఇబ్బందులు లేకుండా సురక్షితంగా శ్రీవారిని దర్శించుకోవాలన్నదే మా లక్ష్యం. వైద్య సేవలు కేవలం విధి నిర్వహణ మాత్రమే కాదు.. శ్రీవారి భక్తుల పట్ల మనకున్న బాధ్యత. అత్యవసర పరిస్థితుల్లో వైద్య సిబ్బంది వేగంగా స్పందించి, ప్రతి భక్తుడికి సకాలంలో అవసరమైన చికిత్స అందించాలి. భక్తుల ప్రాణ, ఆరోగ్య సంరక్షణలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా సేవలందించాలి" అని డా. గుడారు జగదీష్ స్పష్టం చేశారు. తొలిరోజు అనగా అక్టోబర్ 12వ తేదీన అలివిరి, శ్రీవారిమెట్టు కేంద్రాల్లో 344 మంది భక్తులకు వైద్య సేవలు అందించామని తెలిపారు. ం కార్యక్రమంలో సంబంధిత వైద్యులు, నర్సింగ్, పారామెడికల్ సిబ్బంది పాల్గొన్నారు.





రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులుగా కానగల సుబ్బరామయ్య నియామకం

కడప అక్టోబర్13 కదిలించే వార్త

రిపబ్లిక్ అండ్ పార్టీ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు విప్పర్ల మత్తయ్య ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులుగా కానగల సుబ్బరామయ్యను నియమించారు. మంగళవారం ప్రెస్ క్లబ్లో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బరామయ్య మాట్లాడుతూ పార్టీ పునర్నిర్మాణ కార్యక్రమంలో భాగంగా జాతీయ అధ్యక్షులు రామదాస్ అత్వాలే, రాష్ట్ర అధ్యక్షులు కొమ్మారెడ్డి బ్రహ్మానంద రెడ్డి ఆదేశాలు మేరకు జిల్లా అధ్యక్షులుగా తనను నియమించారని తెలిపారు. జిల్లాలో ఉన్న బడుగు, బలహీన, పీడిత వర్గాలకు అందవలసిన రాజ్యాంగ హక్కుల కోసం పాటుపడతానని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కడప మేయర్ స్థానానికి పోటీ చేస్తున్నానని తెలిపారు. అన్ని స్థానాల్లో తమ అభ్యర్థులను నిలబెడుతున్నానని ప్రకటించారు. స్థానిక ప్రజలు, అనేక సంఘ నాయకులు తమ పార్టీకి మద్దతు తెలపాలని కోరారు. సమావేశంలో వంకదారు శ్రీనివాసరావు, జావాజ్ వనింద్ర కుమార్, సంగటి మనోహర్, జీవీ రమణ, ఓబులేసు పాల్గొన్నారు.



స్థానిక ఎన్నికలకు వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాలు సిద్ధం కావాలి:

- వైఎస్ఆర్సిపి పబ్లిసిటీ విభాగం స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ సీహెచ్ వినోద్ కుమార్

కడప అక్టోబర్ 13 కదిలించే వార్త



త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఆ పార్టీ పబ్లిసిటీ విభాగం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సీహెచ్ వినోద్ కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం కడపలోని వైఎస్సార్‌సీపీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో ఇటీవల అనుబంధ విభాగాల రాష్ట్ర అధ్యక్షులు, వర్కింగ్ ప్రెసిడెంట్లతో సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. వైఎస్సార్‌సీపీ అధికారంలో ఉన్న సమయంలో ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాల్సిన బాధ్యత అనుబంధ విభాగాలపై ఉందన్నారు.ఎన్నికల సమయంలో కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని వినోద్ కుమార్ విమర్శించారు. మహిళలకు నెలకు రూ.1,500 ఆర్థిక సాయం, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు, 50 ఏళ్లు నిండిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు పింఛన్లు, నిరుద్యోగులకు నెలకు రూ.3,000 భృతి వంటి హామీలను నెరవేర్చలేదని ఆరోపించారు. ఈ అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మేయర్లు, కార్పొరేటర్లు, మున్సిపల్ చైర్మన్లు, కౌన్సిలర్లు, ఎంపీటీసీలు, జడ్పీటీసీలు, జడ్పీ చైర్మన్లు, గ్రామ పంచాయతీ సర్పంచుల స్థానాల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని అనుబంధ విభాగాల నాయకులకు సూచించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, షేక్ షఫీలా, నరసింహ కుమార్, రజక సంఘం జిల్లా అధ్యక్షుడు వెంకట్రావు, ముదిరాజ్ సంఘం నగర అధ్యక్షుడు మురళి తదితరులు పాల్గొన్నారు.

అన్నపూర్ణాదేవి అలంకారం లో అమ్మవారు

-భక్తిశ్రద్ధలతో విశేష పూజలు

సింహాద్రిపురం కదిలించే వార్త అక్టోబర్ 13



సింహాద్రిపురం లో 3 వరోజు మంగళ వారం దసరావేడు కలు అంబరాన్ని అంటాయి శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి ఆలయం లో శ్రీ వారు ఆదివార హథారం చిన్నా శేష వాహన వల్లకి సేవ లో మాడ వీధుల్లో తిరిగారు. బైపాస్ రోడ్డు చౌడేశ్వరి దేవీ పాతూరు చౌడేశ్వరి దేవీసినిమా థియేటర్ కనక దుర్గమ్మ దేవి మహిళా మండలి పెద్దమ్మ.తల్లి అమ్మవార్లు శ్రీ మాత అన్నపూర్ణేశ్వరి అలంకారం లో భక్తులను కనువిందు చేశారు.ఆలాగే గ్రామ దేవత పెద్దమ్మ తల్లి దేవత గాయిత్రి అలంకారంలో దర్శనం ఇచ్చారు. ఆయాఆలయాల వద్ద కుంకుమార్చన స్వామి అమ్మవార్లకు పంచామృత అభిషేకం పూజలు నిర్వ హించారు. ఆలయాల వద్ద భజనలు నిర్వ హించారు. మంగళవారం అమ్మవార్లు అన్నపూర్ణ దేవి అలంకారం కావడం తో వర్షాలు దండిగా కురిసి పాడి పంటలతో సస్య శ్యామలం అయ్యే లచుడమ్మ అంటూ భక్తులు వేడుకున్నారు.ఆలయాల వద్ద అమ్మవారికి ప్రీతిపాత్రమైన పెరుగన్నం పాయసం చిత్రనం తదితర ప్రసాదాలను ఆలయ కమిటీ ంవారు దాతలు వంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు ఆయా ఆలయ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించే వరకు పోరాటం ఆగదు

-సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి బండెల ఓబయ్య

కడప అక్టోబర్ 13: కదిలించే వార్త



కేంద్ర ఎన్నికల ప్రధాన అధికారి జ్ఞానేశ్ కుమార్‌ను పదవి నుంచి తొలగించే వరకు తమ పోరాటం ఆగదని సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి బండెల ఓబయ్య, స్టాండింగ్ కమిటీ సభ్యుడు చంద్రశేఖర్ స్పష్టం చేశారు. ఓట్ల తొలగింపు వ్యవహారంలో జ్ఞానేశ్ కుమార్‌ను కాపాడేందుకు బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థలను ఉపయోగించుకుంటోందని వారు విమర్శించారు. మంగళవారం బద్వేల్ పట్టణంలోని భగత్‌సింగ్ నగర్‌లో పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కార్యదర్శి ఈ. చంద్రమోహన్ రాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. ఎస్ఐఆర్ (సర్) ప్రక్రియ పేరుతో బీజేపీ, ఎన్డీఏకు వ్యతిరేకంగా ఉన్న ఓట్లను తొలగిస్తున్నారని ఆరోపించారు. నిరసనకారులపై నిర్బంధ చర్యలు చేపట్టడం ప్రజాస్వామ్య హక్కులను హరించడమేనని విమర్శించారు. నిరసనలకు వేదికగా ఉన్న జంతర్‌మంతర్‌పై ఆంక్షలు విధించడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. రాష్ట్రంలో ఎల్‌నినో ప్రభావంతో కరువు పరిస్థితులు నెలకొంటున్నాయని, నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతున్నా కూటమి ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడుతున్న సీపీఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు కే. జకరయ్య, అనిల్, నియోజకవర్గ కమిటీ సభ్యులు కే. బాబు, తలారి చంద్రపాల్, జయరామరాజు, గంటా మహబూబ్ బాషా, ఈశ్వర్, చెన్నయ్య, రాజేష్, పోతురాజు ఓబులేసు, పిన్నం వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో రాజశేఖర్ నాయుడుకు స్వర్ణ పతకాలు

-అభినందించిన ఎక్సైజ్ శాఖ డీఎస్పీ వి. చంద్రశేఖర్ రెడ్డి



కడప, అక్టోబర్ 13: కదిలించే వార్త

రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ పోటీల్లో 100 మీటర్లు, 200 మీటర్ల పరుగు పందాల్లో స్వర్ణ పతకాలు సాధించిన కడప నగరానికి చెందిన సీనియర్ బాడీబిల్డర్ రాజశేఖర్ నాయుడును ఎక్సైజ్ శాఖ కడప, అన్నమయ్య జిల్లాల డీఎస్పీ వి. చంద్రశేఖర్ రెడ్డి అభినందించారు. గుంటూరు జిల్లాలోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ గ్రౌండ్‌లో ఈ నెల 11, 12 తేదీల్లో జరిగిన 45వ రాష్ట్రస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ మీట్‌లో రాజశేఖర్ నాయుడు రెండు విభాగాల్లోనూ బంగారు పతకాలు సాధించారు. ఈ సందర్భంగా కడప ద్వారకానగర్‌లోని మిస్టర్ ఫిట్ జిమ్‌లో జిమ్ చైర్మన్ యూనస్ భాష, ట్రైనర్లు ఆధ్వర్యంలో రాజశేఖర్ నాయుడుకు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీఎస్పీ వి. చంద్రశేఖర్ రెడ్డి రాజశేఖర్ నాయుడును శాలువా, పూలమాలలతో సత్కరించి అభినందించారు. 100, 200 మీటర్ల పరుగు పందాల్లో స్వర్ణ పతకాలు సాధించడం కడప జిల్లాకే కాకుండా రాష్ట్రానికే గర్వకారణమని ఆయన పేర్కొన్నారు. వచ్చే జనవరిలో జలంధర్‌లో జరగనున్న జాతీయస్థాయి వరుగు పందాల పోటీలకు రాజశేఖర్ ఎంపిక కావడం సంతోషకరమన్నారు. జాతీయ, ఆసియా స్థాయి పోటీల్లోనూ మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మిస్టర్ ఫిట్ జిమ్‌కు చెందిన సీనియర్ బాడీబిల్డర్లు, ట్రైనర్లు, పలువురు క్రీడాకారులు పాల్గొని రాజశేఖర్ నాయుడుకు అభినందనలు తెలిపారు.

కడపలో 50 మంది లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

-రూ.28.58 లక్షల ఆర్థిక సాయం అందజేత

- కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి

కడప అక్టోబర్ 13 కదిలించే వార్త



అనారోగ్యంతో బాధపడుతూ వైద్య ఖర్చులు భరించలేని పేద కుటుంబాలకు అండగా నిలిచేందుకు కూటమి ప్రభుత్వం సీఎం సహాయనిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా ఆర్థిక సాయం అందిస్తోంది. ఇందులో భాగంగా కడప నగరంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రూ.28,58,365 విలువైన 50 చెక్కులను ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి రెడ్డి, టీడీపీ జోనల్ కో-ఆర్డినేటర్ రెడ్డెప్పగారి శ్రీనివాసరెడ్డి లబ్ధిదారులకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆవదలో ఉన్న పేద కుటుంబాలను ఆదుకోవడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పేదల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. నియోజకవర్గంలో వైద్య సహాయం కోసం దరఖాస్తు చేసుకున్న అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎలాంటి జాప్యం లేకుండా సీఎం సహాయనిధి చెక్కులు అందేలా ప్రత్యేక చొరవ తీసుకుంటున్నామని తెలిపారు. పేద ప్రజల కష్టసుఖాల్లో అండగా ఉంటూ, కడప నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కూటమి ముఖ్య కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికైన విద్యార్థి దుర్గా మహేశ్వరి

కడప అక్టోబర్ 13 కదిలించే వార్త



జిల్లాస్థాయిలో నిర్వహించిన అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచిన శ్రీ నారాయణ స్కూల్ విద్యార్థులు దుర్గా మహేశ్వరి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందని.అలాగే అండర్-14 విభాగంలో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు 60 మీటర్ల పరుగు, లాంగ్‌జంప్ తదితర క్రీడాంశాల్లో తమ ప్రతిభను చాటుకున్నారని శ్రీ నారాయణ స్కూల్ కరస్పాండెంట్ అనంతరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రీడల్లో సాధించిన విజయాల పట్ల పాఠశాల యాజమాన్యం హర్షం వ్యక్తం చేసింది. క్రీడల ద్వారా విద్యార్థుల్లో శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం పెంపొందుతాయని పేర్కొంది. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ విద్యార్థులు ప్రతిభ కనబరిచి మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించింది. విద్యార్థులను ప్రోత్సహించిన ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు అభినందనలు తెలిపారు.

హంస వాహనంపై సరస్వతీ అలంకారంలో శ్రీ మలయప్పస్వామి







-వీణాధారిగా జ్ఞానప్రదాతగా దివ్యదర్శనం

-మాడ వీధుల్లో అలరించిన కళాబృందాల ప్రదర్శనలు

తిరుమల కదిలించే వార్త 13 అక్టోబర్

తిరుమల శ్రీవారి నవరాత్రి బ్రహ్మోత్సవాల్లో రెండో రోజైన మంగళవారం రాత్రి శ్రీ మలయప్పస్వామివారు హంస వాహనంపై వీణ ధరించి, సరస్వతీ దేవి అలంకారంలో భక్తులకు దివ్యదర్శనమిచ్చారు. విద్య, జ్ఞానం, వివేకానికి ప్రతీకగా వీణాధారిగా అలంకృతులైన స్వామివారి దివ్యమంగళ రూపం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. మాడ వీధుల్లో అంగరంగ వైభవంగా సాగిన వాహనసేవలో వివిధ రాష్ట్రాలకు చెందిన కళాబృందాల ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. హంస జ్ఞానానికి, వివేకానికి ప్రతీకగా నిలుస్తుంది. పాలను, నీటిని వేరు చేయగలదనే సంప్రదాయ భావన వివేకశక్తిని సూచిస్తుంది. ఇది ఆత్మానాత్మ వివేచనకు సంకేతం. పరమాత్మ సాక్షాత్కారం పొందిన మహనీయులను ఉపనిషత్తులు 'పరమహంసలు'గా అభివర్ణిస్తాయి. భక్తుల్లో అహంభావాన్ని తొలగించి, జ్ఞానాన్ని, వివేకాన్ని ప్రసాదిస్తూ బ్రహ్మపద ప్రాప్తికి అనుగ్రహించే దివ్యవాహనంగా హంస వాహనాన్ని ఆధ్యాత్మిక సంప్రదాయం కీర్తిస్తుంది. ఈ వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ పెద్దజీయర్‌స్వామి, శ్రీశ్రీశ్రీ చిన్నజీయర్‌స్వామి, టీటీడీ ఈవో శ్రీ ముద్దాడ రవిచంద్ర, అదనపు ఈవో శ్రీ సీహెచ్ వెంకయ్య చౌదరి, బోర్డు సభ్యులు శ్రీ భానుప్రకాష్ రెడ్డి, శ్రీమతి పనబాక లక్ష్మి, సీవీఎస్వో శ్రీ మురళీకృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.

మానవత్వం చాటిన కిర్లంపూడి కోర్టు కానిస్టేబుల్ రాజాబాబు

-అనారోగ్యంతో నడవలేని వీఆర్వోకు అండగా నిలిచిన వైనం

-అభినందించిన కిర్లంపూడి ఎస్సై జి సతీష్ కుమార్





కిర్లంపూడి,అక్టోబర్ 13 (కదిలించే వార్త):

విధి నిర్వహణలోనే కాకుండా మానవత్వాన్ని చాటడంలోనూ ముందుంటానని కిర్లంపూడి పోలీస్ స్టేషన్ కోర్టు కానిస్టేబుల్ రాజాబాబు నిరూపించారు. ప్రత్తిపాడు కోర్టులో సాక్ష్యం చెప్పేందుకు వచ్చిన ఓ వీఆర్వో అనారోగ్యంతో నడవలేని స్థితిలో ఉండటాన్ని గమనించిన రాజాబాబు వెంటనే స్పందించారు. వీఆర్వోను చేతులపై ఎత్తుకుని వీల్‌చైర్‌లో కూర్చోబెట్టి కోర్టులోకి తీసుకెళ్లారు. తోటి మనిషి ఇబ్బందిని గుర్తించి, విధి నిర్వహణకు మించి సాయం అందించిన రాజాబాబు తనలోని సేవాభావాన్ని చాటుకున్నారు. ఖాకీ దుస్తుల వెనుక దాగి ఉన్న మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిన ఆయన చర్య పలువురి ప్రశంసలు అందుకుంది. ఈ సందర్భంగా కిర్లంపూడి ఎస్సై జి. సతీష్ కుమార్ రాజాబాబును అభినందించారు.

రామవరంలో వైసీపీ కార్యకర్తలకు ఐడీ కార్డుల పంపిణీ







-స్థానిక సంస్థల ఎన్నికలకు శ్రేణులు సిద్ధంగా ఉండాలని పిలుపు

-రాష్ట్ర విద్యార్థి విభాగం జోన్ 2 వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శ్రీ రాంజీ

జగ్గంపేట అక్టోబర్ 13 (కదిలించే వార్త):

జగ్గంపేట మండలం రామవరశీ గ్రామంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు దొడ్డ సూరిబాబు ఆధ్వర్యంలో, జగ్గంపేట మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రావుల గణేష్ రాజా అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం జోన్ 2 వర్కింగ్ ప్రెసిడెంట్ తోట శ్రీ రాంజీ చేతుల మీదుగా వివిధ కమిటీలలో నియమించబడిన నాయకులకు కార్యకర్తలకు, ఐడీ కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా తోట శ్రీ రాంజీ మాట్లాడుతూ, పార్టీ కార్యకర్తలకు గుర్తింపు, గౌరవం కల్పించడంలో ఐడీ కార్డులు ఒక ముఖ్యమైన ప్రతీక అని, వివిధ కమిటీలలో ఐడి కార్డులు కలిగిన ప్రతీ కార్యకర్తకు ప్రమాద బీమా గా 5,00,000 లక్షల రూపాయలను ఇన్సూరెన్స్ పాలసీ చేయడం జరిగిందని ఇది కార్యకర్తలవల్ల ఎంతో ప్రేమఅనురాగాలతో , వెన్నుదన్నుగా ఉండాలని ఉద్దేశంతో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కార్యకర్తలకు ఇచ్చే భరోసాగా పేర్కొన్నారు.గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రతి కార్యకర్త ప్రజల్లో నిరంతరం అందుబాటులో ఉండాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఇప్పటి నుంచే సమన్వయంతో పనిచేయాలని, గ్రామ స్థాయిలో కార్యకర్తలే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ప్రధాన బలం అని, ప్రతి గ్రామంలో పార్టీ శ్రేణులు ఐక్యంగా ముందుకు నడిచి సంస్థాగతంగా పార్టీని మరింత బలోపేతం చేయాలని కోరారు జగ్గంపేట మండల పార్టీ అధ్యక్షులు రావుల గణేష్ రాజా మాట్లాడుతూ రామవరం గ్రామంలో కార్యకర్తలు అందరూ కూడా సమిష్టి కృషితో కష్టపడి పనిచేసి రానున్న స్థానిక సంస్థలు ఎన్నికలలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఎగరవేయాలని అదేవిధంగా మన ప్రియతమ నాయకుడు మాజీ మంత్రి మాజీ పార్లమెంటు సభ్యుడు జగ్గంపేట నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోట నరసింహంను 2029 అసెంబ్లీ ఎన్నికల్లో జగ్గంపేట నియోజకవర్గంలో భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు.జిల్లా సగర సంగం అధ్యక్షుడు గుర్రం మహాలక్ష్మి (ఆబ్బు)మాట్లాడుతూ రామవరం గ్రామంలో అందరూ కలిసికట్టుగా పనిచేసి వార్డు మెంబర్ల, సర్పంచ్ ,ఎంపీటీసీ లను భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జగ్గంపేట మండలం సీనియర్ నాయకులు తుల్లా రాము, రాష్ట్ర కార్యదర్శి,కాకినాడ జిల్లా బూత్ కమిటీల అధ్యక్షుడు ఒమ్మి రఘురాం,రాష్ట్ర పబ్లిసిటీ విభాగం కార్యదర్శి, రామకుర్తి, జగాలు, కాకినాడ జిల్లా స్పోక్స్ పర్సన్ కరటూరి శ్రీను, కాకినాడ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు రావుల స్వామి,కాకినాడ జిల్లా సగర సంగం అధ్యక్షులు గుర్రం మహాలక్ష్మి, కాకినాడ జిల్లా ఐటి విభాగం ప్రధాన కార్యదర్శి మొగిలి శ్రీనివాస్, కాకినాడ జిల్లా బూత్ కమిటీల మెంబర్ రావుల సురేష్ కుమార్ ,కాకినాడ జిల్లా కార్యదర్శి వరుపుల సూరిబాబు,నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షుడు కరటూరి వీర్రాజు, జగ్గంపేట మండలం ఉపాధ్యక్షుడు భూమాడి గణపతిరావు, జగ్గంపేట గ్రామ అధ్యక్షుడు కాపవరపు ప్రసాద్,గ్రామ జనరల్ సెక్రటరీ బండి నాగేశ్వరరావు యువజన విభాగం అధ్యక్షుల లింగంశెట్టి వీరబాబు, స్టూడెంట్ విభాగం అధ్యక్షుడు మండపాక రవికుమార్, చనిబోయిన కృష్ణ , గాది సత్తిబాబు మర్రి నూకరాజు, వీరభత్తుల శ్రీను, వీరబత్తుల జగన్, సింగిర్ల దుర్గాప్రసాద్, చింతపల్లి రాజేష్ , జుత్తుక లోవరాజు, చనిబోయిన నాగు, నాయకులు,కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాద బాధితులకు అండగా ఏపీఆర్‌డీసీ డైరెక్టర్ వెన్నా శివ



శంఖవరం,అక్టోబర్ 13 (కదిలించే వార్త) :

ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా సూచనల మేరకు కత్తిపూడి కొండవారిపేట వీధిలో ఇటీవల జరిగిన అగ్ని ప్రమాదంలో ఇల్లు దగ్ధమై నిరాశ్రయులైన బాధిత కుటుంబానికి రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే నిత్యావసర సరుకులు, బియ్యం, దుప్పట్లు పంపిణీ చేసి బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో కత్తిపూడి సొసైటీ చైర్మన్ గాబు కృష్ణమూర్తి, కత్తిపూడి టీడీపీ అధ్యక్షుడు కేలంగి జన, మాజీ ఎంపీటీసీ కంచిబోయిన శ్రీను, నీటి సంఘం అధ్యక్షుడు దేశీలంక వెంకటరమణ, హైస్కూల్ చైర్మన్ వైభోయిన నాని, నక్కా శ్రీను, చోడపునీడి బాబ్జి, వీఆర్వో పాండవులు పాల్గొన్నారు.

ప్రత్తిపాడులో వైభవంగా
కనకదుర్గమ్మ కుంకుమ పూజలు

-భవానీ భక్తులకు భిక్ష, మహిళలచే భజన కార్యక్రమం





ప్రత్తిపాడు,అక్టోబర్ 13 (కదిలించే వార్త) :

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు తోట వీధిలో వెలసిన శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం వద్ద దేవీ శరన్నవరాత్రి మహోత్సవాల్లో భాగంగా కుంకుమ పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. కొమ్మోజు లోవరాజు, రవణమ్మ దంపతుల ఆధ్వర్యంలో మహిళలు భక్తిశ్రద్ధలతో అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం భవానీ భక్తులకు భిక్ష ఏర్పాటు చేయగా, మహిళలు నిర్వహించిన భజన కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. అమ్మవారి నామస్మరణతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో సుర్ల అప్పలనాయుడు దంపతులు, సూర్నీడి వీర గంగాధర్ ఆదిలక్ష్మి దంపతులు, చిట్టిమోజు శంకర్రావు దంపతులతో పాటు గ్రామ ప్రజలు పాల్గొని కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.

పేదింటి యువతికి ఎన్ని కష్టాలో..

-20 ఏళ్లకే పడగ విప్పిన క్యాన్సర్!

-ఇద్దరు బిడ్డలతో పూట గడవక విలవిల


-దాతల సాయం కోసం ఎదురుచూపు



అక్టోబర్ 13 (కదిలించే వార్త)

రెక్కాడితే కానీ డొక్కాడని కడు పేదరికం.. ఉండటానికి ఇల్లూ లేదు!.. ఇంతటి దయనీయ స్థితిలో ఉన్న ఆ కుటుంబంలో 20 ఏళ్ల యువతిపై క్యాన్సర్ పడగ విప్పింది. ఆస్పత్రిలో చూపించుకోవడానికి, మందులు కొనుగోలు చేయడానికి డబ్బులు లేక బాధితురాలు అల్లాడుతోంది. మరోవైపు తన ఇద్దరు బిడ్డల పోషణభారం కష్టమవడంతో కుమిలిపోతోంది. వివరాలివి.. గుంటూరు నగరంలోని పాత గుంటూరు శుద్ధపల్లి డొంకలో గల ప్రగతినగర్‌లో నివాసం ఉంటోంది గొట్టిపాటి కృష్ణ సాయిలక్ష్మి. ఆమెకు చిన్న వయసులోనే పెద్దలు వివాహం జరిపించారు. భర్తతోపాటు కూలి పనులు చేసుకొని జీవిస్తున్నారు. ఈ దంపతులకు ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారు ఉంటున్నది పేరుకే ఇల్లు. రెండు రేకులు, చుట్టూ గుడ్డలు కట్టుకొని జీవితాన్ని సాగదీస్తున్నారు. ఇటీవల సాయిలక్ష్మి తీవ్ర అనారోగ్యానికి గురయింది. ప్రకాశం జిల్లాలో ఉన్న ఆమె తల్లి సాయిలక్ష్మిని గుంటూరులోని ఒమేగా క్యాన్సర్ ఆస్పత్రికి తీసుకెళ్లారు. అక్కడ వైద్యులు పరీక్షలు నిర్వహించి సాయిలక్ష్మికి 'కార్సినోమా అక్యూట్ లుకేమియా' అనే సోకిందని నిర్ధారించారు. వైద్యానికి లక్షల్లో ఖర్చవుతుందని తెలిపారు. ప్రస్తుత అనారోగ్య పరిస్థితుల దృష్ట్యా కూలి పనులు చేయకూడదని చెప్పారు. కానీ.. సాయిలక్ష్మి కూలికి వెళ్లకపోతే ఇల్లు గడవదు. బిడ్డల పోషణ భారంతోపాటు.. మందులు కొనుక్కోవడానికీ కష్టంగా ఉంది. తన పేదరికం, తనకు సోకిన క్యాన్సర్ వ్యాధిని దృష్టిలో పెట్టుకొని.. దాతలు ఆదుకోవాలని ఆమె కన్నీటితో వేడుకుంటోంది. సాయం చేసే దాతలు.. జి. కృష్ణ సాయిలక్ష్మి, ఫోన్ పే నంబర్ 79819 30029, లేదా ఎస్‌బీఐ అకౌంట్ నంబరు 45653969148, లక్ష్మీపురం బ్రాంచ్, గుంటూరు. ఐఎఫ్ఎస్‌సీ కోడ్: ఎస్‌బిఐఇన్ 0011094కు నగదు వేయాలని వేడుకొంటున్నారు.

అన్నపూర్ణాదేవిగా కనకదుర్గమ్మ దర్శనం



అక్టోబర్ 13 (కదిలించే వార్త)

ఇంద్రకీలాద్రిపై కొలువైన కనకదుర్గమ్మ శరన్నవరాత్రుల్లో మూడోరోజైన మంగళవారం శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. తెల్లవారుజామున మూడు గంటల నుంచి భక్తులు దర్శనానికి భారీగా వచ్చారు. సాయంత్రం ఆరు గంటలకు 1,12,133 మంది భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. 1,22,331 లడ్డూలను దేవస్థానం విక్రయించింది.

కిర్లంపూడి మండల జనసైనికులతో తుమ్మలపల్లి రమేష్ ఆత్మీయ సమావేశం









కిర్లంపూడి,అక్టోబర్ 13 (కదిలించే వార్త) :

జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండల కేంద్రంలోని తోట గోపాలకృష్ణ కల్యాణమండపంలో మండల జనసైనికుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జగ్గంపేట నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ, జగ్గంపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ బలంగా ఉందని, పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని జనసైనికులకు పిలుపునిచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పవన్ కళ్యాణ్ సూచించిన విధంగా పోటీ చేసేందుకు ఇప్పటి నుంచే సన్నద్ధం కావాలని పేర్కొన్నారు.జనసేన తరఫున పోటీ చేసే అభ్యర్థుల విజయానికి పార్టీ నాయకులు, జనసైనికులు సమష్టిగా కృషి చేయాలని కోరారు.అదేవిధంగా కూటమి పార్టీల అభ్యర్థులు పోటీ చేసే స్థానాల్లో జనసేన శ్రేణులు పూర్తి సహకారం అందిస్తూ, కూటమి సమన్వయంతో ముందుకు సాగాలని తెలిపారు.ఈ సందర్భంగా కిర్లంపూడి మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన జనసైనికులతో ప్రత్యేకంగా సమావేశమైన తుమ్మలపల్లి రమేష్, ఆయా గ్రామాల్లో పార్టీ బలం, కూటమి పార్టీల మధ్య సమన్వయం, స్థానిక రాజకీయ పరిస్థితులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని గ్రామాల వారీగా సమన్వయంతో ముందుకు సాగాలని, పార్టీ బలోపేతానికి ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని సూచించారు.ఈ సమావేశంలో కాకినాడ పార్లమెంట్ నిర్వహణ సభ్యులు, జగ్గంపేట నియోజకవర్గ సమన్వయకర్తలు, నిర్వహణదళ సభ్యులు, సపోర్టింగ్ సభ్యులు పాల్గొని సమావేశానికి తమ సూచనలు, సలహాలు అందించారు. కిర్లంపూడి మండల జనసైనికులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కాకినాడ పార్లమెంట్ నిర్వహణ దళ్ సభ్యులు మేబోబోయిన శ్రీను, జిల్లా సంయుక్త కార్యదర్శి సూరంపాలెం బాలు,సపోర్టింగ్ టీం సభ్యులు మండపాక శివ, స్థానిక సంస్థల కోఆర్డినేషన్ కమిటీ అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తలు గవర సుధాకర్, చల్లా రాజ్యలక్ష్మి,ఐటీ కో ఆర్డినేటర్ అరినే రాజేష్,కిర్లంపూడి జనసేన నాయకులు చదలవాడ బాబి, కిర్లంపూడి మండలం అధ్యక్షుడు గంధం ప్రభాకర్, దాడిచిన బుజ్జి, రాజుపాలెం జనసేన నాయకులు జోకా శ్రీను, తామరాడ ఎంపీటీసీ గోకేడ రాజా, అసెంబ్లీ నియోజకవర్గ నిర్వహణదళ్ సభ్యులు మాదారపు వీరబాబు, కురుమల్ల నాగేశ్వరరావు, వేణుమ్ రాంబాబు, వానిరెడ్డి శ్రీను,అరినే అంబికా,మహిపాలా గణేష్,మేడిబోయిన గంగాధర్,నాగబోయిన శివ, ఎల్ వి వి సత్యనారాయణ, బూరుగుపూడి నాయకులు పాతంశెట్టి రమేష్,వేలంక జనసేన నాయకుడు ఎలుబండి శివ,పాలెం బాబీ,కుంచె రాజు, తుంగపల్లి గోవింద్, కాయల మణికంఠ,మడుగుల బాబ్జి, గోకేడ ప్రసాద్,బోండా నంది బాబు, చిక్కాల భగవాన్, అంకం ఓం, ఆకుల నవీన్,అంకం వీరబాబు,వప్పల సతీష్,జువ్వల సీను,తదితరులు పాల్గొన్నారు

టీం మణికర్ణిక ఆధ్వర్యంలో పి.ఏం.ఎస్ ట్రావెల్స్ సహకారంతో
వృద్ధుడి కుటుంబానికి నిత్యావసర సరుకుల పంపిణీ



జగ్గంపేట అక్టోబర్ 13 (కదిలించే వార్త) :

మానవతా దృక్పథంతో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న టీం మణికర్ణిక,పి ఏం ఎస్ ట్రావెల్స్ సహకారంతో అనారోగ్యంతో బాధపడుతున్న దాసం వెంకటేశ్వరరావు కుటుంబానికి నిత్యావసర సరుకులను పంపిణీ చేసింది.జగ్గంపేట గ్రామానికి చెందిన దాసం వెంకటేశ్వరరావు పక్షవాతానికి గురై అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న విషయం తెలుసుకున్న టీం మణికర్ణిక సభ్యులు వెంటనే స్పందించారు. అనారోగ్య కారణంగా జీవనోపాధికి ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆయన కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో సహాయ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా జగ్గంపేటకు చెందిన పి ఏం ఎస్ ట్రావెల్స్ నిర్వాహకులు ముందుకు వచ్చి,వెంకటేశ్వరరావు కుటుంబానికి నెల రోజులకు సరిపడా నిత్యావసర కిరాణా సరుకులతో పాటు 26 కిలోల బియ్యాన్ని అందజేశారు.ఈ సందర్భంగా టీం మణికర్ణిక అధ్యక్షురాలు గున్నాబత్తుల పూజ అనూష మాట్లాడుతూ, దాతల సహకారంతో వెంకటేశ్వరరావుకు గత నెల రోజులుగా ఫిజియోథెరపీ చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. మొదట మంచానికే పరిమితమైన ఆయన ప్రస్తుతం కొంతవరకు లేచి కూర్చుంటున్నారని, రోజురోజుకూ ఆరోగ్యం మెరుగుపడుతోందని పేర్కొన్నారు.వైద్య చికిత్సతో పాటు పౌష్టికాహారం, నిత్యావసర సరుకులు కూడా అవసరమని భావించి దాతలను సంప్రదించగా,పి ఏం ఎస్ ట్రావెల్స్ నిర్వాహకులు గొప్ప మనసుతో స్పందించి సహాయం అందించారని ఆమె తెలిపారు.ఈ సహాయం బాధిత కుటుంబానికి కొంత ఊరటనిస్తుందని పేర్కొంటూ,పి ఏం ఎస్ ట్రావెల్స్ యాజమాన్యానికి టీం మణికర్ణిక తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టీం మణికర్ణిక సభ్యులు గున్నాబత్తుల వీరబాబు, వత్తిగుళ్ల దుర్గాప్రసాద్, కర్రీ నాగ మణింద్ర, ముకుంద సమ్మి, సుంకర రవికృష్ణ, దనేడి పెద్దకాపు పాల్గొన్నారు.సమాజంలో ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, భవిష్యత్తులోనూ ఇలాంటి సేవా కార్యక్రమాలను నిరంతరం కొనసాగిస్తామని టీం మణికర్ణిక సభ్యులు తెలిపారు.ం

జగ్గంపేటలో అంగరంగ వైభవంగా
ధన సత్తెమ్మ తల్లికి బోనాల జాతర



-అమ్మవారి పూనకంతో పులకించిన భక్తులు

-4000 మందికి అన్న సమారాధన





జగ్గంపేట అక్టోబర్ 13 (కదిలించే వార్త) :

జగ్గంపేటలో దసరా శరన్నవరాత్రుల సందర్భంగా ధన సత్తెమ్మ అమ్మవారికి బోనాల సమర్పణ వేడుక అత్యంత భక్తి శ్రద్ధలతో, కన్నుల పండుగగా జరిగింది.ఈ కార్యక్రమానికి కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు.జగ్గంపేట శెట్టిబలిజ పేటలోని రామాలయం వద్ద ఏర్పాటు చేసిన దుర్గాదేవి మండపం నుండి మంగళవారం వందలాది మంది మహిళలు వనుపు, కుంకుమలతో, పూలతో అలంకరించిన బోనాలను నెత్తిన పెట్టుకుని, కోలాహలంగా, భక్తి పారవశ్యంతో పచ్చని పొలాల నడుమ కొలువైన ధన సత్తెమ్మ తల్లి ఆలయానికి చేరుకున్నారు.మహిళలు డప్పు వాయిద్యాల మధ్య అమ్మవారి నామస్మరణ చేస్తూ, కొందరు మహిళలకు అమ్మవారు పూనడంతో వీరంగ నృత్యాలు చేస్తూ అమ్మవారి సన్నిధికి చేరుకున్న దృశ్యం భక్తులను పులకింపజేసింది.అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి, బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సుమారు 4,000 మంది భక్తులకు భారీ అన్న సమారాధన నిర్వహించి అన్నప్రసాద వితరణ చేశారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ పెద్దలు వైభోగుల కొండబాబు యాదవ్, రిన్ రమణ మాట్లాడుతూ ధన సత్తెమ్మ అమ్మవారు ఇక్కడ స్వయంభూగా వెలిసిన మహిమాన్విత దేవత. కాలక్రమేణా ఆలయం శిథిలావస్థకు చేరడంతో 2019లో గ్రామ పెద్దలు, దాతల సహకారంతో ఆలయాన్ని పునర్నిర్మించాము. ఇక్కడ అర్ధనారీశ్వరుని విగ్రహాన్ని కూడా ప్రతిష్టించాము.గత నాలుగేళ్లుగా దసరా నవరాత్రుల సందర్భంగా మహిళలు బోనాలు సమర్పించడం ఆనవాయితీగా వస్తోంది. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా, మహిమగల తల్లిగా భక్తులు అమ్మవారిని కొలుస్తున్నారు" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు వైభోగుల కొండబాబు యాదవ్, జీను మణిబాబు, ఎస్వీఎస్ అప్పలరాజు, మారిశెట్టి భద్రం, పాండ్రంగి రాంబాబు, అడబాల వెంకటేశ్వరరావు, వేములకొండ జోగారావు, ఎస్ఏ గఫూర్,కాకర నాగేశ్వరరావు, వాన శెట్టి సూరిబాబు, వానశెట్టి గుర్రయా పాలికి వీరబాబు, సిమ్మ ముత్యాలు కొప్పు అర్చన, సం గిరెడ్డి శ్రీను,గ్రామ పెద్దలు, వందలాది మంది భక్తులు పాల్గొన్నారు.

జాతీయ తపాలా వారోత్సవాల్లో భాగంగా అనంతపురం జిల్లాలో పలు కార్యక్రమాలు





అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 13:

భారత తపాలా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న జాతీయ తపాలా వారోత్సవాల్లో భాగంగా అనంతపురం తపాలా డివిజన్ పరిధిలో ప్రజలకు వివిధ తపాలా సేవలపై అవగాహన కల్పించేందుకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు అనంతపురం డివిజన్ తపాలా శాఖ సూపరింటెండెంట్ శ్రీ కె. అమర్‌నాథ్ తెలిపారు. ఈ సందర్భంగా అనంతపురం జిల్లాలోని వివిధ సబ్ డివిజన్ల పరిధిలో ఆధార్ సేవలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు ఆధార్ శిబిరాలు నిర్వహిస్తున్నారు. ఈ శిబిరాల ద్వారా ప్రజలకు అవసరమైన ఆధార్ సేవలను అందుబాటులోకి తీసుకువస్తూ, తపాలా శాఖ సేవలపై అవగాహన కల్పిస్తున్నారు. ప్రపంచ తపాలా దినోత్సవం -- అక్టోబర్ 9 అక్టోబర్ 9న ప్రపంచ తపాలా దినోత్సవాన్ని పురస్కరించుకొని తపాలా శాఖ ప్రాధాన్యత, ప్రజలకు అందిస్తున్న సేవలు, దేశవ్యాప్తంగా సమాచార మరియు ఆర్థిక సేవల రంగంలో తపాలా శాఖ పోషిస్తున్న పాత్రపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఫిలాటెలీ దినోత్సవం -- అక్టోబర్ 12 అక్టోబర్ 12న ఫిలాటెలీ దినోత్సవం సందర్భంగా విద్యార్థుల్లో తపాలా బిళ్లల సేకరణ, చారిత్రక అంశాలపై ఆసక్తి పెంపొందించేందుకు క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో ప్రతిభ కనబరిచిన విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల్లో విజ్ఞానాన్ని, సృజనాత్మకతను పెంపొందించడంతో పాటు తపాలా శాఖ చరిత్ర, సేవలపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమాల ముఖ్య ఉద్దేశమని తెలిపారు.

-పంచరత్న పోటీలు -- బీమా, పొదుపు పథకాలపై అవగాహన

జాతీయ తపాలా వారోత్సవాల్లో భాగంగా నిర్వహించిన పంచరత్న పోటీలు ద్వారా ప్రజలకు తపాలా జీవిత బీమా (PLI), గ్రామీణ తపాలా జీవిత బీమా (RPLI), భీమా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అదేవిధంగా, కొత్త బీమా పాలసీలను తీసుకునేలా ప్రజలను ప్రోత్సహించడంతో పాటు సుకన్య సమృద్ధి యోజన (SSA) ఖాతాలు మరియు వివిధ తపాలా కార్యాలయ పొదుపు ఖాతాల ప్రారంభంపై విస్తృత ప్రచారం చేపట్టారు. ఈ కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోందని, బీమా మరియు పొదుపు పథకాల ప్రయోజనాలను ప్రజలకు వివరించేందుకు తపాలా సిబ్బంది చురుకుగా కృషి చేస్తున్నారని శ్రీ అమర్‌నాథ్ తెలిపారు.

-పట్టణ ప్రజలకు కూడా RPLI సేవలు

ఈ సందర్భంగా శ్రీ కె. అమర్‌నాథ్ మాట్లాడుతూ, ప్రజల నమ్మకాన్ని చూరగొన్న భారత తపాలా శాఖ అందిస్తున్న సేవలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తపాలా శాఖ ద్వారా అందించే పొదుపు పథకాలు, బీమా సేవలు ప్రజల ఆర్థిక భద్రతకు దోహదపడతాయని పేర్కొన్నారు.ముఖ్యంగా, గ్రామీణ తపాలా జీవిత బీమా (RPLI) సేవలు ఇప్పుడు పట్టణ ప్రజలకు కూడా విస్తరించబడినందున, పట్టణాలు మరియు నగరాల్లో నివసించే ప్రజలు సైతం ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. తమ కుటుంబాల భవిష్యత్తుకు ఆర్థిక భద్రత కల్పించేందుకు తగిన బీమా పాలసీలను ఎంచుకోవడంతో పాటు, తపాలా శాఖ అందించే వివిధ పొదుపు పథకాలపై అవగాహన పెంపొందించుకోవాలని సూచించారు. ప్రజలకు విశ్వసనీయమైన సేవలను అందించడం, ఆర్థిక అవగాహన పెంపొందించడం, తపాలా శాఖ సేవలను మరింత విస్తృతంగా ప్రజలకు చేరువ చేయడం లక్ష్యంగా అనంతపురం తపాలా డివిజన్ ఆధ్వర్యంలో జాతీయ తపాలా వారోత్సవ కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.

ఈనెల 14, 15వ తేదీల్లో పెన్షన్ అండ్ జీపీఎఫ్ అదాలత్..

-14న RBPS మరియు పెన్షన్ కేసులను GPF కేస్‌లలో ఆన్‌లైన్‌లో పెట్టడంపై ఉద్యోగులందరికీ వర్క్‌షాప్ ఏర్పాటు..

-15న పెన్షనర్లకు సంబంధించిన అంశాలపై సమావేశం..

-ఆంధ్రప్రదేశ్ ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఏఅండ్ఈ) ఎస్.శాంతిప్రియ

అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 13 :

ఆంధ్రప్రదేశ్, ప్రధాన అకౌంటెంట్ జనరల్ (అకౌంట్స్ ఌ ఎంటైటిల్మెంట్స్) కార్యాలయం వారు అక్టోబర్ 14, 15 తేదీలలో అనంతపురంలోని కలెక్టరేట్ కార్యాలయంలోని రెవెన్యూ భవన్‌లో పెన్షన్ ఌ జీపీఎఫ్ అదాలత్‌ను నిర్వహిస్తున్నారని, పెన్షన్ అండ్ జీపీఎఫ్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని ఆంధ్రప్రదేశ్ ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ (ఏఅండ్ఈ) ఎస్.శాంతిప్రియ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 14న =దీూా (Retirement Benefits Processing System) మరియు పెన్షన్ కేసులను GPF కేస్‌లలో ఆన్‌లైన్‌లో పెట్టడంపై ఉద్యోగులందరికీ వర్క్‌షాప్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈనెల 15న పెన్షనర్లకు సంబంధించిన అంశాలపై సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పెన్షన్, జీపీఎఫ్, పదవీ విరమణ సేవలకు సంబంధించిన ఇతర అంశాలలో తక్షణ మార్గదర్శకత్వం, ఫిర్యాదుల పరిష్కారం, మద్దతును అందించడం ద్వారా పెన్షన్, జీపీఎఫ్ సేవల అందజేతను సరళతరం చేయడమే ఈ పౌర-కేంద్రీకృత కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అని వివరించారు. ప్రభుత్వ శాఖలతో మెరుగైన సమన్వయం, డిజిటల్ గవర్నెన్స్ కార్యక్రమాల ద్వారా పదవీ విరమణ ప్రయోజనాలను సకాలంలో ప్రాసెసింగ్ ను కూడా ఈ అదాలత్ ప్రోత్సహిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రిన్సిపల్ అకౌంటెంట్ జనరల్ తో పాటు సీనియర్ అధికారులు పెన్షనర్లు, ప్రభుత్వ ఉద్యోగులు, డ్రాయింగ్ అండ్ డిస్బర్సింగ్ ఆఫీసర్లు (డీడీవోలు), పెన్షన్ శాంక్షనింగ్ అథారిటీలు (పీఎస్ఏలు) తో నేరుగా మాట్లాడి పెన్షన్, జీపీఎఫ్ కు సంబంధించిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేస్తామని తెలిపారు. అనంతపురం, శ్రీ సత్యసాయి పుట్టపర్తి జిల్లాలకు సంబంధించి ఈ అదాలత్ ను నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సంబంధిత జిల్లాలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు, డీడీవోలు, పీఎస్ఏలు ఈ కార్యక్రమంలో పాల్గొని వేగవంతమైన, పారదర్శకమైన, ఇబ్బందులు లేని పదవీ విరమణ సేవలను పొందాలని విజ్ఞప్తి చేశారు.



CII PARTNERSHIP SUMMIT - 2026 కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలి..

-జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్

-అనంతపురం జేఎన్టీయూలోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ అసిస్టెంట్ కలెక్టర్ సుయశ్ కుమార్, తదితరులు ..

అనంతపురం, కలెక్టరేట్ కదిలించే వార్త, అక్టోబర్ 13 :

జిల్లా కేంద్రంలోని జేఎన్టీయూలో ఈనెల 23వ తేదీన ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్మెంట్ బోర్డ్ (AP EDB) ఆధ్వర్యంలో నిర్వహించబోతున్న CII (CONFEDARATION INDIAN INDUSTRY) PARTNERSHIP SUMMIT - 2026 రీజనల్ కాన్ఫరెన్స్ కోసం పకడ్బందీగా ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సిఐఐ భాగస్వామ్య సదస్సు - 2026 రీజనల్ కాన్ఫరెన్స్ నేపథ్యంలో నగరంలోని జేఎన్టీయూలోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లో, అతిథి గృహంలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్, అసిస్టెంట్ కలెక్టర్ సుయశ్ కుమార్, తదితరులు పరిశీలించారు - ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని జేఎన్టీయూలో వచ్చే అక్టోబర్ 23వ తేదీన ఆంధ్రప్రదేశ్ ఎకనమిక్ డెవలప్మెంట్ బోర్డ్ (AP EDB) ఆధ్వర్యంలో నిర్వహించబోతున్న CII (CONFEDARATION INDIAN INDUSTRY) PARTNERSHIP SUMMb - 2026 రీజనల్ కాన్ఫరెన్స్ కోసం అన్ని విధాలా సన్నద్ధం కావాలని ఆయా శాఖల జిల్లా అధికారులను ఆదేశించారు. PARTNERSHIP SUMMIT - 2026 రీజనల్ కాన్ఫరెన్స్ ను విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలన్నారు. నగరంలోని జేఎన్టీయూలోని ఎన్టీఆర్ ఆడిటోరియంలో, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ లో, జేఎన్టీయూ అతిథి గృహంలో, ఇతర అన్ని చోట్లా పక్కాగా ఏర్పాట్లు ఉండాలన్నారు. కార్యక్రమానికి వచ్చే డెలిగేట్ల కోసం ఏర్పాట్లు చేపట్టాలని, సౌండ్ సిస్టమ్, లైవ్ స్ట్రీమింగ్, బ్యాక్ డ్రాప్, వసతి, భోజన ఏర్పాట్లు, లైటింగ్, పోలీస్ సెక్యూరిటీ, షామియానాలు, ఎంఎస్ఎంఈ ఎగ్జిబిషన్ ఏర్పాటు, మెటీరియల్, తదితర అన్ని ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రతిష్టాత్మకంగా రీజనల్ కాన్ఫరెన్స్ నిర్వహించాలని, ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమల శాఖ, ఏపీఐఐసీ, సంబంధిత శాఖల అధికారులు సమన్వయం చేసుకొని ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల శాఖ జీఎం శ్రీనివాస యాదవ్, ఏపీఐఐసీ జడ్ఎం నాగకుమార్, పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రాజశేఖర్ రెడ్డి, డిఐపిఆర్ఓ బాల కొండయ్య, రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అధికారులు, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ధర్మవరం సమగ్ర అభివృద్ధికి మంత్రి సత్యకుమార్ ప్రత్యేక చొరవ

-కార్పొరేట్ సంస్థల సహకారంతో రూ.2.025 కోట్లకు పైగా విలువైన సదుపాయాలు

-పారిశుధ్యం, నీటి సరఫరా, పోలీసు సేవలు, దివ్యాంగుల సంక్షేమానికి తోడ్పాటు

-ప్రభుత్వ వైద్య సేవల బలోపేతానికి చర్యలు.. ఆరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధునికీకరణకు ప్రతిపాదనలు

ధర్మవరం, కదిలించే వార్త, అక్టోబరు 13:-

ధర్మవరం నియోజకవర్గంలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించి, ప్రభుత్వ సేవలను మరింత సమర్థంగా అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే శ్రీ సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ప్రభుత్వ నిధులకు అదనంగా కార్పొరేట్ సంస్థల సామాజిక బాధ్యత నిధులను సమీకరిస్తూ, ప్రజలకు నేరుగా ప్రయోజనం చేకూర్చే కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇందులో భాగంగా హెచ్‌పీసీఎల్, ఎస్ఈఐఎల్, ఈగిల్ కోట్స్, గ్లాండ్ ఫార్మా సంస్థల సహకారంతో రూ.2.025 కోట్లకు పైగా విలువైన సదుపాయాలను సమకూర్చారు. మరోవైపు డాక్టర్ రెడ్డీస్ సంస్థ సహకారంతో ఆరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధునికీకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. పట్టణ పారిశుధ్యం, నీటి సరఫరా, పోలీసు శాఖ అవసరాలు, దివ్యాంగుల స్వావలంబన, ప్రభుత్వ వైద్య సేవల బలోపేతం వంటి కీలక రంగాలకు ఈ సహకారం ఉపయోగపడనుంది. ఇప్పటికే సమకూర్చిన సదుపాయాలతో ప్రజలకు ప్రయోజనం చేకూరడంతో పాటు, ప్రతిపాదిత వైద్య కేంద్రాల ఆధునికీకరణ పూర్తయితే మరిన్ని మెరుగైన సేవలు అందుబాటులోకి రానున్నాయి.

-పట్టణ పారిశుధ్యం, నీటి సరఫరాకు అదనపు వనరులు...

ధర్మవరం పట్టణంలో పారిశుధ్య నిర్వహణను మెరుగుపరచడం, ప్రజలకు పరిశుభ్రమైన పరిసరాలు కల్పించడం, అవసరమైన ప్రాంతాల్లో నీటి సరఫరాకు తోడ్పడటం లక్ష్యంగా ఎస్ఈఐఎల్ సంస్థ సహకారంతో మున్సిపాలిటీకి చెత్త సేకరణ కోసం 16 విద్యుత్ వాహనాలు, రెండు నీటి ట్యాంకర్లను అందించనున్నారు. విద్యుత్ వాహనాలతో పట్టణంలోని వివిధ ప్రాంతాల్లో చెత్త సేకరణను మరింత సమర్థంగా నిర్వహించేందుకు వీలవుతుంది. చెత్త పేరుకుపోకుండా సకాలంలో సేకరించడం ద్వారా పారిశుధ్యం మెరుగుపడటంతో పాటు ప్రజారోగ్యానికి అనుకూలమైన పరిసరాలను కల్పించేందుకు అవకాశం కలుగుతుంది. నీటి ట్యాంకర్లతో అవసరమైన ప్రాంతాలకు నీటిని తరలించవచ్చు. ఈ సదుపాయాలు మున్సిపల్ సేవలను బలోపేతం చేయనున్నాయి. అలాగే ఈగిల్ కోట్స్ సంస్థ మున్సిపాలిటీ పరిధిలోని భవనాల అభివృద్ధి, మరమ్మతులకు ఉపయోగపడే రంగులను అందించింది. ఈ సహకారంతో సంబంధిత భవనాల నిర్వహణ, రూపురేఖలను మెరుగుపరిచేందుకు అవకాశం కలిగింది. పట్టణాభివృద్ధి అంటే కేవలం రహదారులు, భవనాల నిర్మాణమే కాకుండా ప్రజలకు నిత్యం అవసరమయ్యే పారిశుధ్యం, నీటి సరఫరా, ప్రభుత్వ భవనాల నిర్వహణ వంటి సేవలు కూడా మెరుగుపడాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు.

-పోలీసు శాఖకు ఐదు బొలెరో వాహనాలు.. ఒక డ్రోన్...

ప్రజల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసు శాఖ మరింత సమర్థంగా పనిచేసేందుకు అవసరమైన వనరులను సమకూర్చడంపైనా మంత్రి ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఈ క్రమంలో ఎస్ఈఐఎల్ సంస్థ సహకారంతో పోలీసు శాఖకు ఐదు బొలెరో వాహనాలు, ఒక డ్రోన్‌ను అందించనున్నారు. వాహనాలతో పోలీసులు అవసరమైన ప్రాంతాలకు వేగంగా చేరుకుని విధులు నిర్వహించేందుకు, డ్రోన్‌తో క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టేందుకు వీలవుతుంది. పోలీసు శాఖకు అవసరమైన వాహనాలు, పరికరాలను సమకూర్చడం ద్వారా విధుల నిర్వహణకు అదనపు తోడ్పాటు అందిస్తున్నారు. ఈ సదుపాయాలు ప్రజలకు భద్రతా సేవలను మరింత సమర్థంగా అందించేందుకు ఉపయోగపడనున్నాయి.

-దివ్యాంగుల స్వావలంబనకు రూ.49 లక్షల విలువైన వాహనాలు...

దివ్యాంగులు ఇతరులపై ఆధారపడకుండా తమ రోజువారీ పనులను తాము నిర్వహించుకోవడానికి, విద్య, ఉపాధి, వైద్య అవసరాల కోసం స్వతంత్రంగా ప్రయాణించడానికి తగిన రవాణా సదుపాయాలు ఎంతో అవసరం. ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని హెచ్‌పీసీఎల్ సంస్థ సహకారంతో హ్యాండ్ కంట్రోల్ సదుపాయాలతో ప్రత్యేకంగా మార్పులు చేసిన 10 ఆటోరిక్షాలు, 10 స్కూటీలను అందించనున్నారు. వీటి మొత్తం విలువ రూ.49 లక్షలు. ప్రత్యేక అవసరాలకు అనుగుణంగా రూపొందించిన ఈ వాహనాలు దివ్యాంగులు తమ ప్రయాణ అవసరాలను సులభంగా తీర్చుకునేందుకు ఉపయోగపడనున్నాయి. విద్య, ఉపాధి, వైద్య సేవలు పొందడం, ఇతర రోజువారీ పనుల కోసం ప్రయాణించడంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గనున్నాయి. ఇతరులపై ఆధారపడాల్సిన అవసరం తగ్గి, స్వతంత్రంగా పనులు నిర్వహించుకునేందుకు అవకాశం కలుగుతుంది. దివ్యాంగుల స్వావలంబనను ప్రోత్సహించడంతో పాటు సమాజంలోని అన్ని వర్గాలకు అభివృద్ధి ఫలాలు అందించాలనే లక్ష్యంతో ఈ సహకారాన్ని వినియోగించనున్నారు.

-నవజాత శిశువుల సంరక్షణకు రెండు బేబీ వార్మర్లు...

ప్రభుత్వ వైద్య కేంద్రాల్లో అవసరమైన వైద్య పరికరాలు అందుబాటులో ఉంటేనే రోగులకు మెరుగైన సేవలు అందించేందుకు వీలవుతుంది. ముఖ్యంగా నవజాత శిశువుల సంరక్షణకు అవసరమైన పరికరాల ప్రాధాన్యాన్ని గుర్తించి, గ్లాండ్ ఫార్మా సంస్థ సహకారంతో రూ.1.50 లక్షల విలువైన రెండు బేబీ వార్మర్లను అందించనున్నారు. నవజాత శిశువుల శరీర ఉష్ణోగ్రతను తగిన స్థాయిలో ఉంచేందుకు ఈ పరికరాలు ఉపయోగపడతాయి. శిశువులకు అవసరమైన సంరక్షణ అందించడంలో వైద్య సిబ్బందికి ఇవి తోడ్పడనున్నాయి. ప్రభుత్వ వైద్య కేంద్రాల్లో శిశు సంరక్షణ సదుపాయాలను పెంచడం ద్వారా నవజాత శిశువులకు అవసరమైన వైద్య సేవలను అందించేందుకు మరింత అవకాశం కలుగుతుంది.

-ఆరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధునికీకరణకు ప్రతిపాదనలు...

గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు స్థానికంగానే మెరుగైన వైద్యం అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ధర్మవరం నియోజకవర్గంలోని ప్రభుత్వ వైద్య కేంద్రాల ఆధునికీకరణకు మంత్రి చర్యలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలో డాక్టర్ రెడ్డీస్ సంస్థ సహకారంతో ఆరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆధునికీకరించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇందులో భాగంగా సంబంధిత వైద్య కేంద్రాల్లో అవసరమైన సదుపాయాలను మెరుగుపరచడంతో పాటు వైద్య, రోగ నిర్ధారణ, టీకాల కార్యక్రమాలకు అవసరమైన పరికరాలను అందించనున్నారు. ధర్మవరం డివిజన్‌లోని బత్తలపల్లి, మోళకవేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, శివానగర్, కొత్తపేట, దుర్గానగర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, దర్శినమల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఈ ఆరు కేంద్రాల జాబితాలో ఉన్నాయి. వీటిలో వైద్య సేవలకు అవసరమైన పరికరాలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు రోగ నిర్ధారణ, టీకాల కార్యక్రమాలను మరింత సమర్థంగా నిర్వహించేందుకు చర్యలు ప్రతిపాదించారు. ఈ కార్యక్రమాలు కార్యరూపం దాల్చితే గ్రామీణ ప్రాంత ప్రజలు వైద్య సేవల కోసం దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం కొంతవరకు తగ్గుతుంది. స్థానికంగానే ప్రాథమిక వైద్య సేవలు, అవసరమైన రోగ నిర్ధారణ పరీక్షలు పొందేందుకు వీలవుతుంది. ప్రభుత్వ వైద్య కేంద్రాల్లో సదుపాయాలు మెరుగుపడటం వల్ల ప్రజలకు అందించే సేవల నాణ్యత పెరగడంతో పాటు వైద్య సిబ్బందికి కూడా మెరుగైన పరిస్థితుల్లో సేవలందించేందుకు అవకాశం కలుగుతుంది.

-ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూర్చేలా కార్పొరేట్ సంస్థల సహకారం...



ధర్మవరం నియోజకవర్గంలో అభివృద్ధి కార్యక్రమాలను విస్తరించేందుకు ప్రభుత్వ వనరులతో పాటు కార్పొరేట్ సంస్థల సామాజిక బాధ్యత నిధులను కూడా సమర్థంగా వినియోగించాలనే లక్ష్యంతో మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారు. ప్రజలకు ఎక్కడ ఏ సదుపాయం అవసరమో గుర్తించి, ఆయా రంగాలకు తగిన సహకారాన్ని సమీకరిస్తున్నారు. సంస్థల సహకారం ప్రజలకు నేరుగా ఉపయోగపడే వాహనాలు, వైద్య పరికరాలు, మౌలిక సదుపాయాల రూపంలో అందుబాటులోకి వచ్చేలా కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఈ ప్రయత్నాల్లో భాగంగా పట్టణ పారిశుధ్య నిర్వహణకు విద్యుత్ వాహనాలు, నీటి సరఫరాకు ట్యాంకర్లు, పోలీసు శాఖకు వాహనాలు, డ్రోన్, దివ్యాంగులకు ప్రత్యేక వాహనాలు, ప్రభుత్వ వైద్య కేంద్రాలకు శిశు సంరక్షణ పరికరాలను అందించేందుకు ఏర్పాట్లు చేశారు. మరోవైపు ఆరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఆధునికీకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేశారు. ఇవన్నీ అమలులోకి వస్తే ప్రజలకు అవసరమైన సేవలు మరింత మెరుగుపడటంతో పాటు ప్రభుత్వ శాఖల పనితీరుకు అదనపు బలం చేకూరనుంది.

-ప్రజా అవసరాలే ప్రాధాన్యంగా ధర్మవరం సమగ్ర అభివృద్ధి...

ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి కార్యక్రమాలను గుర్తించడం, వాటికి అవసరమైన వనరులను సమీకరించడం, సంబంధిత ప్రభుత్వ శాఖలతో సమన్వయం చేసుకుంటూ సదుపాయాలు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ధర్మవరం నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ కృషి చేస్తున్నారు. ప్రభుత్వ నిధులకు అదనంగా కార్పొరేట్ సంస్థల సహకారాన్ని వినియోగించుకోవడం ద్వారా ప్రజలకు మరిన్ని సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. పారిశుధ్యం, నీటి సరఫరా, ప్రజా భద్రత, దివ్యాంగుల సంక్షేమం, ప్రభుత్వ వైద్య సేవలు వంటి ప్రజల దైనందిన జీవితానికి సంబంధించిన అంశాలకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇప్పటికే సమకూర్చిన సదుపాయాలు ప్రజలకు ప్రత్యక్షంగా ఉపయోగపడనున్నాయి. ప్రతిపాదిత వైద్య కేంద్రాల ఆధునికీకరణ పూర్తయితే గ్రామీణ, పట్టణ ప్రాంతాల ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి రానున్నాయి. ప్రజల అవసరాలను అభివృద్ధి కార్యక్రమాలకు కేంద్రంగా తీసుకుని, ప్రభుత్వ నిధులకు అదనంగా సంస్థల సహకారాన్ని సమీకరిస్తూ ధర్మవరం సమగ్ర అభివృద్ధికి మంత్రి ప్రత్యేక చొరవ చూపుతున్నారు.

నోటీసులిచ్చే అధికారం సిట్ అధికారికి ఉంది

-బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 179 కింద అవి చెల్లుతాయి

-దర్యాప్తునకు సహకరించాలి: కసిరెడ్డికి హైకోర్టు ఆదేశం

కదిలించే వార్త, అక్టోబరు 13

మద్యం రవాణా కేసులో విచారణ నిమిత్తం తమ ముందు హాజరుకావాలని నోటీసులు జారీచేసే అధికారం సిట్ దర్యాప్తు అధికారికి ఉంటుందని హైకోర్టు స్పష్టం చేసింది. విచారణకు హాజరుకావాలని కోరుతూ బీఎన్ఎస్ఎస్ సెక్షన్ 179కింద సిట్ దర్యాప్తు అధికారి జారీ చేసిన నోటీసులు చెల్లుబాటు అవుతుందని పేర్కొంది. కసిరెడ్డి హాజరు అవసరమని భావిస్తే జస్‌కరణ్ జీత్ సింగ్ డియో కేసులో సుప్రీం కోర్టు జారీచేసిన మార్గదర్శకాలు, బీఎన్ఏ?సఎస్ నిబంధనలు అనుసరించి నోటీసులు జారీచేయాలని ఐవోకు స్పష్టం చేసింది. వాట్సాప్ ద్వారా కాకుండా చట్టంలో నిర్దేశించిన విధానంలో మాత్రమే జారీ చేయాలని పేర్కొంది. దర్యాప్తునకు సహకరించాలని కసిరెడ్డిని ఆదేశించింది. ఈ మేరకు న్యాయమూర్తి జస్టిస్ గంధం సునీత మంగళవారం తీర్పు ఇచ్చారు. మద్యం రవాణా పేరుతో ప్రభుత్వ ఖజానాను దోచుకున్న వ్యవహారంలో సెప్టెంబరు 30న విచారణకు హాజరుకావాలంటూ సెప్టెంబరు 28న వాట్సప్ ద్వారా సిట్ అధికారులు జారీ చేసిన నోటీసులను సవాల్ చేస్తూ కసిరెడ్డి రాజశేఖరరెడ్డి పిటిషన్ దాఖలు చేశారు. విచారణకు హాజరైన సమయంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలు, చట్ట నిబంధనలు పాటించేలా అధికారులను ఆదేశించాలని కోరారు. ఈ వ్యాజ్యంపై ఇటీవల వాదనలు ముగియడంతో తీర్పు రిజర్వ్ చేసిన న్యాయమూర్తి మంగళవారం నిర్ణయం వెల్లడించారు.



రైతుల ఆస్తి పత్రాలపై రాజముద్ర.. ఇది చంద్రబాబు మార్క్ పాలన

-గత ప్రభుత్వ రంగులు, ఫోటోలకు స్వస్తి పలికామన్న పరిటాల సునీత

-కుంటిమద్దిలో 1,280మంది రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ

-భూసమస్యలు పరస్పర రాజీతో పరిష్కరించుకోవాలని కోరిన సునీత

-8మందికి రూ.4.70లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే సునీత







రాప్తాడు నియోజకవర్గం, కదిలించే వార్త, అక్టోబర్ 13

గత ప్రభుత్వం రైతుల భూముల పత్రాలపై తమ ఫోటోలు వేసుకుంటే.. కూటమి ప్రభుత్వంలో రాజముద్రతో రైతులకు పాసుపుస్తకాలు అందజేస్తున్నామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం కుంటిమద్ది గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆమె రైతులకు నూతన పట్టాదార్ పాస్ పుస్తకాలను పంపిణీ చేశారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే సునీతకు స్థానిక నాయకులు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం రెవెన్యూ అధికారులు, టీడీపీ నాయకులతో కలసి పాసుపుస్తకాలు పంపిణీ చేశారు. గ్రామంలో మొత్తం 1,450 పాస్ బుక్స్ ఉండగా, మొదటి విడతగా ప్రస్తుతం 1,280 పాస్ పుస్తకాలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో రీ-సర్వే పేరుతో తీవ్ర గందరగోళం సృష్టించారని, దీనివల్లనే అనేక భూ సమస్యలు వచ్చాయన్నారు. రైతుల ఆస్తి పత్రాలపై అప్పటి రాజకీయ నాయకుల ఫోటోలు వేసుకుని, వాళ్ల తాత, నాయన సొమ్ము ఇచ్చినట్లు ప్రగల్భాలు పలికారని మండిపడ్డారు. నాడు దీనిపై తాము పెద్ద ఎత్తున పోరాటం చేశామని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే చంద్రబాబు నాయుడు గారు తన ఫోటో వేసుకోవచ్చు కానీ, ఆయన అలా ఆలోచించలేదని.. రాజకీయ ప్రచారానికి తావులేకుండా ఆస్తి పత్రాలపై రాజముద్రను తీసుకొచ్చారన్నారు. కేవలం పాసు పుస్తకాలే కాకుండా, గతంలో తిండి చిక్కీలు, విద్యార్థుల బ్యాగులపై ఉన్న ఫోటోలను తొలగించి, ఇప్పుడు విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజనం, సర్వేపల్లి రాధాకృష్ణ పేర్లతో విద్యావ్యవస్థలో సంస్కరణలు తీసుకొచ్చారన్నారు. గత ప్రభుత్వం జరిపిన రీ-సర్వేలో సర్వే రాళ్లపై మాజీ సీఎం ఫోటోలు వేసి వందల కోట్ల ప్రజాధనాన్ని వృథా చేశారని, కూటమి ప్రభుత్వం రాగానే ఆ ఫోటోలను తొలగించామని సునీత తెలిపారు. ప్రస్తుత పాస్ పుస్తకాల్లో నకిలీలకు తావులేకుండా ప్రతి పుస్తకంపైనా ప్రత్యేక క్యూ.ఆర్ కోడ్‌ను ముద్రించామన్నారు. ప్రస్తుతం భూముల ధరలు పెరగడంతో చిన్న చిన్న విషయాలకే గొడవలు పడి కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని, దీనివల్ల సమస్యలు ఏళ్ల తరబడి పెండింగ్‌లోనే ఉండిపోతాయని ఎమ్మెల్యే రైతులకు సూచించారు. గ్రామాల్లోని పెద్దమనుషులు చొరవ తీసుకుని భూవివాదాలను సామరస్యంగా పరిష్కరించుకోవాలని, అధికారులు కూడా భూ రికార్డుల మార్పులపై ప్రత్యేక శ్రద్ధ పెట్టి రైతులకు న్యాయం చేయాలని ఆదేశించారు. కుంటిమద్ది పంచాయతీ అంటే పరిటాల రవికి ఎంతో ఇష్టమైన ప్రాంతమన్నారు. సార్వత్రిక ఎన్నికల్లో ఇక్కడి ప్రజలు తనకు మంచి మెజార్టీ ఇచ్చారని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అంతకుమించిన మెజార్టీతో కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. త్వరలోనే కుంటిమద్ది చెరువుకు నీరు తీసుకొస్తామని.. నీరు వృథా లేకుండా పంటలు సాగు చేసుకోవాలని సూచించారు. ఏ సమస్య ఉన్నా నేరుగా తన దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే సునీత అన్నారు.

-సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత

పేద ప్రజల ఆరోగ్య భద్రతకు, కార్పొరేట్ వైద్య ఖర్చుల భారాన్ని తగ్గించడానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రామగిరి మండలం కుంటిమద్ది గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. మొత్తం 8మందికి రూ.4.70లక్షల విలువైన చెక్కులను ఆయా గ్రామాల నాయకుల సమక్షంలో ఆమె పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ.. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి నియోజకవర్గంలో వైద్య సహాయం కోసం వచ్చే ప్రతి ఒక్కరికీ అండగా నిలుస్తున్నామన్నారు. ఇప్పటివరకు రాప్తాడు నియోజకవర్గ వ్యాప్తంగా రికార్డు స్థాయిలో మొత్తం 1,542 మందికి రూ.11.68 కోట్ల భారీ ఆర్థిక సహాయాన్ని మంజూరు చేయించినట్లు వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో పేదలకు వైద్యం అందక, సీఎంఆర్ఎఫ్ చెక్కుల కోసం ఏళ్ల తరబడి నిరీక్షించాల్సిన దుస్థితి ఉండేదని సునీత విమర్శించారు. సీఎం చంద్రబాబు ఆధ్వర్యంలోని ప్రభుత్వం పేదల ఆరోగ్యానికి మొదటి ప్రాధాన్యత ఇవ్వడమే కాకుండా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద ఆర్థిక సాయం చేస్తున్నట్టు ఎమ్మెల్యే సునీత తెలిపారు...

ఉద్యమాల్లో మహిళా ఉద్యోగులదే కీలక పాత్ర

-ఏపీ జేఏసీ అమరావతి చేపట్టిన ఉద్యమాల్లో మహిళా ఉద్యోగులదే కీలకపాత్ర అని ...

-ఉద్యమాల్లో మహిళా ఉద్యోగులదే కీలక పాత్ర

-25న మహిళా విభాగం నూతన కమిటీ: బొప్పరాజు



కదిలించే వార్త, అక్టోబర్ 13

ఏపీ జేఏసీ అమరావతి చేపట్టిన ఉద్యమాల్లో మహిళా ఉద్యోగులదే కీలకపాత్ర అని జేఏసీ చైర్మన్ బొప్పరాజు వెంకటేశ్వర్లు తెలిపారు. జేఏసీ మహిళా విభాగం రాష్ట్ర కమిటీ కాలపరిమితి మూడేళ్లు పూర్తయిన నేపథ్యంలో 25న రాష్ట్రస్థాయి సదస్సుతో పాటు నూతన కార్యవర్గాన్ని ప్రకటించనున్నామని తెలిపారు. 25న స్థానిక రెవెన్యూ భవన్‌లో జరిగే సదస్సులో 28 జిల్లాల డివిజన్, జిల్లా కమిటీలు, రాష్ట్రస్థాయి మహిళా నేతలు, ప్రతినిధులు పాల్గొనాలని జేఏసీ మహిళా విభాగం చైర్‌పర్సన్ పారేపల్లి లక్ష్మి, సెక్రటరీ జనరల్ పొన్నూరు విజయలక్ష్మి పిలుపునిచ్చారు. జేఏసీ సెక్రటరీ జనరల్ పలిశెట్టి దామోదరరావు తదితరులు పాల్గొన్నారు.

యువతకు అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన కలిగి ఉండాలి.. మై భారత్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ విపత్తుముప్పు తగ్గింపు దినోత్సవం నిర్వహణ















అనంతపురం, కదిలించే వార్త, అక్టోబర్ 13 :

యువత విపత్తు నిర్వహణపై అవగాహన కలిగి ఉండటంతో పాటు, విపత్తులు సంభవించినప్పుడు సమయస్ఫూర్తితో వ్యవహరించి ప్రాణ, ఆస్తి నష్టాలను తగ్గించేందుకు ముందుండాలని వక్తలు పిలుపునిచ్చారు. భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖకు చెందిన మేరా యువ భారత్ -- అనంతపురం ఆధ్వర్యంలో, జాతీయ సేవా పథకం జేఎన్‌టీయూఏ, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ -- అనంతపురం, జిల్లా అగ్నిమాపక శాఖ, ప్రగతి పదం యూత్ అసోసియేషన్ మరియు పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాల సమన్వయంతో పీవీకేకే ఇంజినీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ విపత్తు ముప్పు తగ్గింపు దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జేఎన్‌టీయూఏ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. జి. మమత, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి వి.ఎస్. శ్రీనివాస రెడ్డి, మై భారత్ ప్రతినిధి బిసాతి భరత్, అసిస్టెంట్ ఫైర్ ఆఫీసర్ కె.పి. లింగమయ్య, కళాశాల ప్రిన్సిపాల్ బి. రమేష్ బాబు, ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి జి. సేతురామ్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత బి. జీవన్ కుమార్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా. పి. దీప్తి హెచ్ ఓ డి. లక్ష్మీనరసప్ప, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ, భూకంపాలు, వరదలు, అగ్నిప్రమాదాలు వంటి విపత్తుల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్రథమ చికిత్స, సహాయక చర్యలు, ప్రజల రక్షణకు సంబంధించిన అంశాలపై యువతకు అవగాహన ఉండాలని పేర్కొన్నారు. విపత్తులను ఎదుర్కోవడంలో ముందస్తు సన్నద్ధత, సమన్వయం, సమయస్ఫూర్తి కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా అగ్నిమాపక శాఖ సిబ్బంది యువతకు మాక్ డ్రిల్ నిర్వహించి, అగ్నిప్రమాదాల సమయంలో అనుసరించాల్సిన రక్షణ చర్యలు, ప్రమాదాల నివారణ పద్ధతులను ప్రదర్శించారు. ఈ ప్రదర్శన యువతకు విపత్తు నిర్వహణపై ఆచరణాత్మక అవగాహన కల్పించింది. అనంతరం విద్యార్థులు, యువతలో సృజనాత్మకతతో పాటు విపత్తులపై అవగాహన పెంపొందించేందుకు పెయింటింగ్ పోటీలు నిర్వహించారు. పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి బహుమతులతో పాటు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమం ద్వారా యువతలో విపత్తు నిర్వహణ, ప్రమాదాల నివారణ, అత్యవసర పరిస్థితుల్లో బాధ్యతాయుతంగా వ్యవహరించడం వంటి అంశాలపై అవగాహన పెంపొందించడమే లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మై భారత్ వాలంటీర్లు బి. అంబరీష్, సాయి కార్తీక్ తదితరులు పాల్గొన్నారు..

జిల్లేడుబండ రిజర్వాయర్ సమస్యపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో మంత్రి సత్యకుమార్ యాదవ్ చర్చలు

-రైతులకు న్యాయం.. ప్రాజెక్టుపై స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి

-గ్రామసభ లేకుండా భూములు సేకరించి రైతులను ఇబ్బందుల్లోకి నెట్టారు.. పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలి

-నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుతోనూ చర్చ.. సమస్య పరిష్కారానికి త్వరలో చర్యలు

ధర్మవరం, కదిలించే వార్త, అక్టోబర్ 13 :

శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరం నియోజకవర్గంలోని ముదిగుబ్బ మండలం జిల్లేడుబండ రిజర్వాయర్ సమస్యను పరిష్కరించి, బాధిత రైతులకు న్యాయం చేయడమే లక్ష్యంగా రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ మరోసారి కీలక చొరవ తీసుకున్నారు. ఈ సమస్యపై రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో రాష్ట్ర సచివాలయంలో చర్చించి, గతంలో ప్రాజెక్టు పనుల కారణంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతుల పరిస్థితిని వివరించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును కూడా పిలిపించి సమస్యపై చర్చించారు. రైతులకు న్యాయం జరిగేలా, ప్రాజెక్టు భవిష్యత్తుపై స్పష్టమైన నిర్ణయం తీసుకునేలా త్వరితగతిన చర్యలు చేపట్టాలని చర్చించినట్లు తెలిసింది.

-రైతుల సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన సత్యకుమార్ యాదవ్...

ముదిగుబ్బ మండలంలోని పాడరాళ్లపల్లి, జిల్లేడుబండ రిజర్వాయర్ పరిసర ప్రాంతాల రైతులు ఎదుర్కొంటున్న సమస్యను మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామస్థుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోకుండా, గ్రామసభలు నిర్వహించకుండా ప్రాజెక్టు పనులు ప్రారంభించారని, భూముల సేకరణ, పరిహారం, పునరావాసం వంటి అంశాల్లో రైతులకు న్యాయం జరగలేదని వివరించారు. ప్రాజెక్టు పనులు మధ్యలోనే నిలిచిపోవడంతో భూములు కోల్పోయిన, భూములపై హక్కులు మరియు సాగుకు సంబంధించి ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులు అయోమయ పరిస్థితిలో ఉన్నారని తెలిపారు.

-ప్రాజెక్టు కొనసాగింపుపై స్పష్టత.. రైతులకు పరిహారం...

జిల్లేడుబండ రిజర్వాయర్ విషయంలో ప్రాజెక్టును యథాతథంగా కొనసాగించాలా, అవసరమైన మార్పులతో ముందుకు తీసుకెళ్లాలా అనే అంశంపై సమగ్రంగా అధ్యయనం చేసి తార్కికమైన నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉందని మంత్రి సత్యకుమార్ యాదవ్ పేర్కొన్నారు. ఒకవైపు రైతులకు న్యాయం చేయడంతో పాటు, మరోవైపు ప్రాజెక్టు ద్వారా అందాల్సిన సాగునీటి ప్రయోజనాలు వృథా కాకుండా చూడాలని కోరారు. ప్రాజెక్టు పూర్తిచేయడం సాధ్యమైతే దాని ద్వారా సుమారు 23 వేల ఎకరాలకు సాగునీరు అందించే లక్ష్యాన్ని దృష్టిలో ఉంచుకుని ముందుకు వెళ్లాలని, అవసరమైతే ప్రాజెక్టు రూపకల్పన, భూముల ముంపు ప్రభావం, నీటి నిల్వ సామర్థ్యం వంటి అంశాలను పునఃపరిశీలించాలని సూచించారు. ప్రాజెక్టు కారణంగా నష్టపోయిన రైతులందరినీ గుర్తించి, వారికి న్యాయబద్ధమైన పరిహారం అందించాలని మంత్రి కోరారు. గతంలో నిర్ణయించిన పరిహారం ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా లేకపోతే, వర్తించే నిబంధనలను పరిశీలించి ప్రస్తుత భూముల విలువలకు అనుగుణంగా న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. భూములు కోల్పోయిన రైతులకు పరిహారం, ఇళ్లు లేదా గ్రామం ముంపునకు గురయ్యే పరిస్థితి ఉంటే పునరావాసం వంటి అంశాలను కూడా సమగ్రంగా పరిష్కరించాల్సిన అవసరాన్ని వివరించారు.

-నిమ్మల రామానాయుడుతోనూ చర్చలు.. త్వరితగతిన పరిష్కారానికి చర్యలు...

జిల్లేడుబండ రిజర్వాయర్ సమస్యపై మంత్రి సత్యకుమార్ యాదవ్ ఇప్పటికే పలుమార్లు నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడుకు వివరించిన విషయం తెలిసిందే. గతంలో ఈ అంశంపై చర్చించినప్పుడు, సమస్యను పరిశీలించి త్వరితగతిన చర్యలు తీసుకుంటామని రామానాయుడు సానుకూలంగా స్పందించారు. ఇంజినీరింగ్ చీఫ్ (ENC), చీఫ్ ఇంజినీర్ (CE) స్థాయి అధికారులతో క్షేత్రస్థాయిలో పరిశీలన జరిపించి, ప్రాజెక్టు పరిస్థితి, రైతులకు కలిగిన నష్టం, భవిష్యత్తులో తీసుకోవాల్సిన చర్యలపై అధ్యయనం చేయాలని కూడా నిర్ణయించారు. తాజాగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతో జరిగిన చర్చలోనూ నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడును పిలిపించి ఈ సమస్యపై మాట్లాడటంతో పరిష్కార దిశగా చర్యలు వేగవంతమయ్యే అవకాశం ఏర్పడింది. ప్రాజెక్టు నిర్మాణానికి సంబంధించిన సాంకేతిక అంశాలు, భూముల ముంపు, రైతుల పరిహారం, సాగునీటి ప్రయోజనాలు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవడంపై దృష్టి సారించారు.

-23 వేల ఎకరాలకు సాగునీరు.. ప్రజలకు నీటి భద్రత...

హంద్రీ-నీవా సుజల స్రవంతి ప్రాజెక్టు పరిధిలోని జిల్లేడుబండ రిజర్వాయర్‌కు సుమారు 2.41 టీఎంసీల నీటి నిల్వ సామర్థ్యంతో రూపకల్పన చేశారు. ఈ ప్రాజెక్టు ద్వారా సుమారు 23 వేల ఎకరాలకు సాగునీరు అందించడంతో పాటు, తాగునీరు, ఇతర అవసరాలకు కూడా ప్రయోజనం చేకూర్చే అవకాశం ఉంది. గతంలో ప్రాజెక్టుకు సుమారు రూ.200 కోట్ల పరిపాలనా అనుమతులు మంజూరైనప్పటికీ, పనుల పురోగతి, రైతుల సమస్యలు, మిగిలిన నిధులు వంటి అంశాలపై స్పష్టత అవసరమైంది. ఈ నేపథ్యంలో ప్రాజెక్టును కేవలం నిర్మాణ పనుల కోణంలోనే కాకుండా, రైతుల జీవనోపాధి, ప్రజల నీటి అవసరాలు, ప్రాంతీయ అభివృద్ధి వంటి అంశాలను దృష్టిలో ఉంచుకుని సమగ్రంగా పరిశీలించాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ చొరవ తీసుకున్నారు. ప్రాజెక్టు వల్ల ప్రజలకు ప్రయోజనం కలగడంతో పాటు, దాని కారణంగా నష్టపోయిన రైతులకు కూడా న్యాయం జరగాలన్నదే తన ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు.



-రైతులకు న్యాయం జరిగే వరకు కృషి..

జిల్లేడుబండ రిజర్వాయర్ సమస్య అనేక సంవత్సరాలుగా కొనసాగుతున్న నేపథ్యంలో, బాధిత రైతుల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు మంత్రి సత్యకుమార్ యాదవ్ ముఖ్యమంత్రి స్థాయిలో చర్చలు జరపడం ప్రాధాన్యం సంతరించుకుంది. ప్రాజెక్టు కొనసాగింపు, సాగునీటి ప్రయోజనాలు, భూములు కోల్పోయిన రైతులకు పరిహారం, అవసరమైన పునరావాసం వంటి అంశాలపై సమగ్ర అధ్యయనం అనంతరం ప్రభుత్వం తగిన నిర్ణయం తీసుకునే దిశగా చర్యలు చేపట్టనుంది. రైతుల ప్రయోజనాలను కాపాడుతూ, ప్రజలకు సాగునీరు, తాగునీటి ప్రయోజనాలు అందేలా జిల్లేడుబండ రిజర్వాయర్ సమస్యకు ఆచరణాత్మక పరిష్కారం చూపించడమే మంత్రి సత్యకుమార్ యాదవ్ లక్ష్యంగా ముందుకు సాగుతున్నారు. జారీ చేసిన వారు: రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ మరియు వైద్య విద్య శాఖామాత్యుల వారి కార్యాలయం

వికసిత్ ధర్మవరం దిశగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మరో ముందడుగు







-వికసిత్ ధర్మవరం లక్ష్యంగా సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో సమీక్షా సమావేశం

-వికసిత్ ధర్మవరం లక్ష్యంగా సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో సమీక్ష.. వర్చువల్‌గా పాల్గొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్

-ధర్మవరం అభివృద్ధికి కొత్త దిశ.. ప్రజా సమస్యలపై సోషల్ మీడియాతో సమాలోచన

-పట్టణంలోని ప్రధాన సమస్యలపై చర్చ.. ప్రజా సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని మంత్రి సత్యకుమార్ యాదవ్, హరీష్ బాబు పిలుపు

-ప్రజల సమస్యలే ప్రాధాన్యం.. వికసిత్ ధర్మవరం కోసం సమష్టి కృషి

-ధర్మవరం ప్రజల గొంతుకగా సోషల్ మీడియా.. ఇన్‌ఫ్లుయెన్సర్లను సత్కరించిన హరీష్ బాబు

-ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తున్న సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు సత్కారం

ధర్మవరం, కదిలించే వార్త, అక్టోబరు 13:--



ధర్మవరం పట్టణ అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా 'వికసిత్ ధర్మవరం' కార్యక్రమంలో భాగంగా మంగళవారం ధర్మవరం ఎన్డీఏ కార్యాలయంలో సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి, ధర్మవరం ఎమ్మెల్యే సత్యకుమార్ యాదవ్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ హరీష్ బాబు ఈ సమావేశానికి అధ్యక్షత వహించగా, మంత్రి సత్యకుమార్ యాదవ్ వర్చువల్‌గా పాల్గొని సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లతో మాట్లాడారు. ఈ సమావేశంలో ధర్మవరం పట్టణానికి చెందిన 50 మందికి పైగా సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు పాల్గొని పట్టణంలో నెలకొన్న ప్రధాన సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

-ప్రజా సమస్యలపై విస్తృత చర్చ...

ధర్మవరం పట్టణంలో వర్షాలు కురిసిన సమయంలో వర్షపు నీరు, మురుగునీరు రోడ్లపైకి చేరడం వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను ఇన్‌ఫ్లుయెన్సర్లు హరీష్ బాబు దృష్టికి తీసుకొచ్చారు. వీధుల్లో నీరు నిలిచిపోవడం, రాకపోకలకు అంతరాయం కలగడం వంటి సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపాల్సిన అవసరాన్ని వివరించారు. అదేవిధంగా తాగునీటి సరఫరా అనంతరం డ్రైనేజీ కాలువల నిర్వహణ, వీధుల్లో సైడ్ కాలువల నిర్మాణం, అవసరమైన ప్రాంతాల్లో సీసీ రోడ్ల ఏర్పాటు వంటి మౌలిక సదుపాయాల అంశాలపై చర్చించారు. పట్టణంలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులు, సమస్యలపై అధికారుల స్పందన, ప్రజా సమస్యల పరిష్కారంలో ఎదురవుతున్న ఇబ్బందులను కూడా సమావేశంలో ప్రస్తావించారు. ధర్మవరం పట్టణంలో ప్రభుత్వ భూములు, స్థలాల అన్యాక్రాంతం, పేదలకు కేటాయించిన ఇళ్ల స్థలాలు ఇతరుల ఆధీనంలోకి వెళ్లడం వంటి అంశాలపై దృష్టి సారించాలని కోరారు. ప్రజలకు సంబంధించిన ఇలాంటి సమస్యలను గుర్తించి సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడం ద్వారా పరిష్కారానికి కృషి చేయవచ్చని అభిప్రాయపడ్డారు.

-పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం....మంత్రి సత్యకుమార్ యాదవ్...

వర్చువల్‌గా సమావేశంలో పాల్గొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ... ధర్మవరం నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమానికి సంబంధించిన అంశాలను సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. పట్టణంలో ఏ ప్రాంతంలో ఎలాంటి సమస్య ఉన్నా, అది ఏ వర్గానికి చెందిన ప్రజల సమస్య అయినా, పార్టీలకు అతీతంగా ప్రజా సమస్యగా గుర్తించి వరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. సోషల్ మీడియా ద్వారా ప్రజా సమస్యలను తెలియజేయడంతోపాటు, అవసరమైతే వ్యక్తిగతంగా కూడా నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని మంత్రి తెలిపారు. సమస్యలను ప్రస్తావించే సమయంలో రాజకీయ పార్టీలపై దృష్టి పెట్టకుండా, ప్రజలకు ఎదురవుతున్న ఇబ్బందులు, వాటి పరిష్కారంపైనే ప్రధానంగా దృష్టి సారించాలని సూచించారు. ధర్మవరం అభివృద్ధికి సంబంధించిన నిర్మాణాత్మక సూచనలు, ప్రజలకు ఉపయోగపడే అంశాలను తమతో పంచుకోవాలని, ప్రజల భాగస్వామ్యంతో పట్టణాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లేందుకు కృషి చేద్దామని పిలుపునిచ్చారు.

-వ్రజా సమస్యలను నిరంతరం తమ దృష్టికి తీసుకురావాలి.... హరీష్ బాబు...

ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ... ధర్మవరం పట్టణ అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరి సహకారం అవసరమని పేర్కొన్నారు. సోషల్ మీడియా ద్వారా ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ, అధికారులకు మరియు ప్రజాప్రతినిధులకు వాటిని చేరవేయడంలో ఇన్‌ఫ్లుయెన్సర్లు కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. పట్టణంలో ఎక్కడైనా సమస్యలు గుర్తించినా, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నా వాటిని తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజలకు ఉపయోగపడే సమాచారాన్ని బాధ్యతాయుతంగా ప్రజల ముందుకు తీసుకెళ్లడంతోపాటు, సమస్యల పరిష్కారానికి కూడా సహకరించాలని సూచించారు.

-సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు సత్కారం...

ధర్మవరం పట్టణంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సోషల్ మీడియా వేదికగా ప్రస్తావిస్తూ, వాటిని అధికారుల, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్తున్న ఇన్‌ఫ్లుయెన్సర్ల సేవలను హరీష్ బాబు అభినందించారు. ఈ సందర్భంగా సమావేశానికి హాజరైన సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లను శాలువాలతో సత్కరించారు. ప్రజా సమస్యలను గుర్తించడం, వాటిపై సంబంధిత వర్గాల దృష్టిని ఆకర్షించడం, పరిష్కార దిశగా చొరవ చూపడం వంటి కార్యక్రమాలను ఇదే స్ఫూర్తితో కొనసాగించాలని కోరారు. ప్రజల సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి ప్రజాప్రతినిధులు, అధికారులు, సోషల్ మీడియా ప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తే ధర్మవరం పట్టణ అభివృద్ధికి మరింత తోడ్పాటు లభిస్తుందని సమావేశంలో అభిప్రాయపడ్డారు.

శంఖవరంలో రూ.2.02 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే సత్యప్రభ శంకుస్థాపన

-సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ

-ఎమ్మెల్యేకు కూటమి శ్రేణులతో ఘన కలిసి స్వాగతం పలికిన రాష్ట్ర టీడీపీ

కార్యదర్శి పర్వత సురేష్

శంఖవరం,అక్టోబర్ 13

(కదిలించే వార్త)





కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గంలోని శంఖవరం మండలంలో రూ. 2.02 కోట్లతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా డీఎంఎఫ్ నిధులు రూ. 1.39 కోట్లతో నిర్మించనున్న సీసీ రోడ్ల పనులకు, మండల పరిషత్, పంచాయతీరాజ్ శాఖల ద్వారా రూ. 63 లక్షల నిధులతో చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణ పనులకు స్థానిక నాయకులతో కలిసి శ్రీకారం చుట్టారు. ముందుగా గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే సత్యప్రభకు టిడిపి రాష్ట్ర కార్యదర్శి, అన్నవరం దేవస్థానం పాలక మండలి సభ్యులు పర్వత సురేష్ కూటమి శ్రేణులతో కలిసి ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు సవాళ్లతో ఉన్నప్పటికీ కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సారథ్యంలో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతో రాష్ట్రం అభివృద్ధి, సంక్షేమ దిశగా అడుగులు వేస్తోందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో ప్రజలు కూటమి పార్టీలకు మద్దతు ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్డు డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ వెన్నా శివ, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు కీర్తి వెంకట సుభాష్, మండల పార్టీ అధ్యక్షులు ఈగల దేవుళ్లు, నాయకులు బద్ది రామారావు, పోలం చిన్నా, గాబు కృష్ణమూర్తి, బొమ్మిడి సత్తిబాబు, బొర్రా వాసు, పాకల ప్రసాద్, కంచిబోయిన శ్రీనుతో పాటు పలువురు కూటమి నాయకులు పాల్గొన్నారు

తిరుమల శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

-కుటుంబసభ్యులతో కలిసి స్వామి వారి దర్శనం

-ఎల్-నినో ప్రభావం తగ్గి వర్షాలు కురవాలని ఆకాంక్షించిన ఎమ్మెల్యే

-స్వామి వారి ఆశీస్సులతో స్థానిక సంస్థల్లో ఘన విజయం సాధిస్తామన్న దగ్గుపాటి

తిరుమల తిరుపతి, కదిలించే వార్త, అక్టోబర్ 13 :

కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి ఆశీస్సులతో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలు ఘన విజయం సాధిస్తాయని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. మంగళవారం ఉదయం ఎమ్మెల్యే దగ్గుపాటి తన కుటుంబ సభ్యులతో కలిసి తిరుమల వెళ్లారు. బ్రేక్ సమయంలో శ్రీవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనం అనంతరం వేద పండితులు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కు, వారి కుటుంబ సభ్యులకు ఆశీర్వచనాలు, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఇవాళ తన కుటుంబ సభ్యులతో కలిసి స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. రాష్ట్రంపై ఎల్ నినో ప్రభావం తగ్గి, వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని స్వామివారిని ప్రత్యేకంగా కోరుకున్నట్లు తెలిపారు. రైతులు, ప్రజలు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలు భారీ మెజారిటీతో ఘన విజయం సాధించాలని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నేతృత్వంలో రాష్ట్రం మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని శ్రీవారిని ప్రార్థించినట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెల్లడించారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 & Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710